UNIVERSAL LIBRARY

OU_206032

UNIVERSAL LIBRARY

శ్రీరస్తు.

బిల్హణీయము.

పండిపెద్ది. కృష్ణస్వామి ప్రణీతము.

SCHOLARS' EDITION.

(For Private Circulation Only.)

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1914.

All Rights Reserved.

Printed by

RAMASWAMY SASTRULU & SONS

at the "VAVILLA" PRESS,

Madras.——1914.

69

పీఠిక.

బిల్హణీయ మను నీప్రబంధము శృంగారరసప్రధానమైనది. ఇది సంస్కృతమునందు నూటయేఁబది శ్లోకంబులందిమిడి యున్నది. కాని, తెనుఁగున మూఁడాశ్వాసములమహాప్రబంధమై యెంతయు నొప్పారుచున్నది. ఇతివృత్త సంవిధానముం బట్టి దీని యందు దసద్భావము పొడకట్టినను, నాయికానాయకుల యనురాగప్రకర్షమత్యంతము హృదయంగమంబుగ వర్ణింపఁబడియుండుటం జేసి, రసికవతంసుల కాదరణీయంబై యున్నయది.

మఱియు నీయాంధ్రరచన సంస్కృతమునకంటెను రసభావాదిపోషణంబున మఱింత వన్నె కెక్కియున్నది.

శ్లో. "ఇత్థం చేతసి సంప్రధార్య వికలా సా రాజపుత్రీ కవిం
త్యక్త్వా కాండపటం విహాయ పతితా శయ్యాతలే నిస్పృహా,
కన్దర్ప శరసన్తతీర్విసృజతీ ప్రాజల్పదార్తా భృశం
రక్ష త్వం చతురాననేతి తదతః శ్రుత్వా కవీశోఽభ్యధాత్."

అను శ్లోకంబున 'ఇతఁడు నన్ననుగ్రహించునో అనుగ్రహింపఁడో' యని తలపోసి, వ్యాకులతఁజెంది సెజ్జమీఁదఁబడి కందర్ప శరపాతంబులకుఁ దాళఁజాలక, 'చతురాననా రక్షింపు' మనఁగా విని కవివచ్చి పలికె నని యర్థమగుచున్నది.

ఇఁక నీయాంధ్రంబుననో యెంతసారస్యము, ఎంతకల్పనా విశేష పరిపోషము సుగము బగుచున్నదో చూతుఁడు.

క. "వ్రతభంగమైనఁగాని
మతిమంతు సదార్తవేషు మానితవిద్యా
న్వితుని గాంచెదఁ గన్నుల
కతుల మహోత్సవముగాఁగ నని చెలి ప్రీతిన్.

సీ. వినుతవిద్యాజిత ద్విజరాజు ద్విజరాజు
రుచిరాజి నగుమోము రుచులవాని

* * * * * *

సకియ మది నెంచి తమిమించి సంభ్రమించి
కరము లలరించి తలవంచి కందళించి
పొంచి తిలకించి పులకించి పొలుపుఁగాంచి
కాంచె రోహిణి చంద్రునిఁ గాంచినట్లు."

ఇవ్విధంబుననె యయ్యయి సందర్భములఁ జమత్కారవిశేషంబులు సహృదయ హృదయాస్వాద్యంబులై విలసిల్లుచున్నవి.

ఈప్రబంధము రచియించిన కవి సింగరాచార్యుఁడు. ఆత్రేయగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. వైష్ణవుఁడు. ఈతనితండ్రి రంగాచార్యుఁడు. ఇతని యింటిపేరు క్రొత్తపల్లివారు. ఈసింగరాచార్యునికి 'చిత్రకవి' యనుబిరుదనామము వచ్చినది. అదిమొదలు వీరిసంతతివారి కందఱికిని, 'చిత్రకవివారు' అను నింటిపేరు ప్రసిద్ధి

కెక్కినది. ఈకవిరచించిన రాఘవపాండవీయాశ్వాసాంత్యగద్యమున—

ఇది శ్రీమదళహసింగరిస్వరూప శ్రీమన్నారాయణముని గురుచరణసేవా సంప్రాప్తకవితా సామ్రాజ్య ధౌరేయాత్రేయ గోత్రపవిత్ర కొత్తపల్లి రంగాచార్యపుత్ర చిత్రకవి సింగరాచార్య ప్రణీతంబైన 'రాఘవపాండవీయంబను' అని యున్నది.

ఈబిల్హణీయమును కృతికర్తయగునంతరము తత్పుత్త్రుఁడైన నరసింహాచార్యుఁడు పండిపెద్దికృష్ణస్వామికి గావుకాదులు శ్రీహస్తాదులకువలె నొసంగినాఁడు. చిత్రకవి సింగరాచార్యవిరచితమే యనుటకుం దీని ప్రథమాశ్వాసాంతపద్యము చక్రబంధమున 'సింగరార్యకృతి' యని తెలియుటయు, రాఘవపాండవీయమున—

వ. "అట్టిదేశికోత్తములలో రంగాచార్యులకు కోనమాంబకు సింగరార్య సమాఖ్యుండ నగునే నాదిగ నలుగుర ముద్భవించితిమి.

* * * * * *

తే. అనెదు నన్ను బుధుల్ గొనియాడి బిలహ,
ణంబు మొదలైనకృతులు విన్నాము తెలుఁగు
నిపుడు భగవత్కథాప్తి నూహించునట్టి
కావ్యము రచించుశ్లేషోక్తి కవులు మెచ్చ."

అను స్పష్టమైనవాక్యములును ప్రమాణములు.

ఈకవికాలము నిర్ణయించుటకు నితని సంతతిలోని నాలుగైదవ తరమువా రిప్పుడు కందుకూరు సీమలోని చిత్రకవివారి యగ్రహారమను గ్రామమందును, మఱియు నాప్రాంతములందును నివసించుచున్నారు గావున,నీకవి సుమారు నూటయిఱువది సంవత్సరములకు లోపువాఁ డని యూహగలుగుచున్నది.

శ్రీకూర్మము,
గంజాం జిల్లా
1-10-1914

నిష్ఠల. రామనుజోగి దీక్షితులు.

విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

షష్ఠ్యంతములు	...	...	...	3
పురవర్ణన	...	...	...	5
పుష్పలావికావర్ణన	...	...	...	11
విద్యాభ్యాసము	...	...	...	17
పండితులు బిల్హణకవిని వర్ణించుట		...	...	21
రాజు బిల్హణకవినిఁ బిలిపించుట		...	...	22
బిల్హణుండు రాజసభకు వెడలివచ్చుట		...	...	28
రాజు తనకొమార్తెతో బిల్హణుం డంధుం డని చెప్పుట			...	29
రాజు బిల్హణునితోఁ దనకొమార్తె కుష్ఠరోగి యని చెప్పుట			...	32
విద్యారంభము	...	...	...	33

ద్వితీయాశ్వాసము.

వసంతకాలవర్ణనము	...	...	...	36
సూర్యాస్తమయవర్ణనము	...	...	...	43
చంద్రోదయవర్ణనము	...	...	...	44
యామినీపూర్ణతిలక యుద్యానంబున విహరించుట			...	45
బిల్హణుఁడు చంద్రుని వర్ణించుట		...	...	51
రాజసుత బిల్హణునిచంద్రవర్ణనము విని వితర్కించుట			...	56
యామినీపూర్ణతిలక కవినిఁ జూచి మూర్ఛిల్లుట			...	57
బిల్హణుండు రాజకుమారినిజూచి వర్ణించుట	...		...	58
కామిని మూర్ఛఁదేఱి కవిం గవయఁగోరుట	...		...	69

విషయము.		పుట.
కామినీవర్ణగర్భవాక్యములు విని కవి పలుకుట...	...	71
రాజకుమారి కవిశయ్యాపైఁ జేరి క్రీడించుట	...	72

తృతీయాశ్వాసము.

చెలులు కవిని రాజకుమారి కలయుట యెఱింగి రాజున కెఱిఁగించుట		80
రాజు తనకూఁతుసమీపంబునకు వచ్చి నీతులు పలుకుట	...	82
రాజపుత్రి రాజుతోఁ దాను దోషరహితురాలని చెప్పుట	...	82
కాంత తనమనంబున కవియందాసక్తయై యున్నదనుట	...	83
రాజు కుపితుండై సభాసదులతో నాలోచించుట	...	83
రాజు బిల్హణునికి శిరచ్ఛేదం బాజ్ఞాపించుట	...	85
రాజపుత్రి కవియవస్థను సఖులవలన నెఱింగి తండ్రిం జేరి యడిగికొనుట		87
కాంతామణి కవినిఁగూర్చి విలపించుట	... ...	89
పౌరజనపరస్పరవాక్యములు	... ...	94
బిల్హణుండు కామినింగూర్చి పలుకుట	... ...	96
తలవరి కవిని ఖండింపకయుంచుట	... ...	98
కవి కామినిని హృదయంబునఁ బలుదెఱంగుల స్మరించుట	...	98
వీరసేనుండు కవి రచించుపద్యంబుల రాజునకుఁ బంపుట	...	107
కవి రాజుకోపశాంతికరం బైనయొకపద్యము వ్రాసి పంపుట	...	109
రాజు కవిరాజుం బిలువఁబంపి పుత్రి నూఱడించుట	...	110
రాజు కవివరు నెదురుగాఁ జని తోడ్కొనివచ్చుట	...	111
రాజు కవివరు నూఱడించి తనకూతుఁ బెండ్లి గమ్మనుట	...	112
ప్రాతఃకాలాభివర్ణనము	... ...	113
రాజు దనకూఁతును గవికిచ్చి పెండ్లిసేయ సమకట్టుట	...	116

శ్రీరస్తు

బిల్హణీయము.

ప. శా.

శ్రీ రామావనిజానిజాయతభుజా
శృంగారశాఖాగ్రమిళ
త్సారాకారలతా స్తన స్తబకభా
స్వద్దంతవాసరకిసా
లారాళాలకభృంగరంగదళిలాం
గాంచత్ప్రసూనోత్కర
శ్రీరామాకృతికల్పకంబు మమ్ము ర
క్షించుఁ బుధానందమై. 1

క. భవసరసిజసంభవముఖ
భువనస్థసమస్తదేవముఖ్యుల కెలమిం
బ్రవిమలమతి మ్రొక్కెద మ
త్కవితకు సంతతము సత్ప్రకాశత గలుగన్. 2.

క. ధర దోషోదకముల నిడి
గరిమఁ సుగుణామృతంబు గాంచుసుకీర్త్యా

కరవరమానసపదసం
చరసత్కవిహంసములను సంస్తుతి సేతున్. 3

తే. నిర్మలావయవమ్ముల నెమ్మి విడిచి
వ్రణములకుఁ బొఱమక్షికాప్రతతిభంగి
నొప్పులు గ్రహింప కెప్పుడుఁ దప్పు లరయు
కాకవులలోకముల నే నిరాకరింతు. 4

వ. అని యివ్విధంబున నిష్టదేవతానమస్కారంబును సత్కవిపురస్కారంబును గుకవితిరస్కారంబునుం గావించి యే నొక్కనాఁ డెక్కువ యగునుక్కువం జొక్కి హృద్యవిద్యానవద్యు లగువిద్వద్వాద్యులు గొలువం గొలువుకూటంబున నధివసించి సమంచితగతుల నతులనైపుణి దీపించునవసరంబున. 5

తే. చిత్రకవివంశదుగ్ధాబ్ధిశీతభానుఁ
డనుపమానోక్తి శ్రీసింగరార్యసూనుఁ
డమితకవితావిశేషజ్ఞుఁ డనఁగ వెలయు
నారసింహార్యకవి వచ్చి నన్ను మెచ్చి. 6

క. శ్రీపండిపెద్దిసత్కుల, దీపక కాశ్యపసగోత్ర దీవ్యన్నానా
భూపాలక మకుటమణీ, శ్రీపదపాదాగ్రభూమికృష్ణస్వామీ. 7

సీ. కుత్సితకాణాదకుతర్కకవిభేద
సంసక్తయుక్తివజ్రప్రహార
యణకాంకపాణినీయాటవీపాటన
చటులసూక్తివిహార పటుకుఠార
నిర్ణీతికృతజైమినీయతూలోద్ధూత
సంస్ఫారవాక్యఝంఝూసమీర

దుర్మతవేదాంతమర్మతమశ్ఛేద
భాసురవచనప్రభావసార
తే. కావ్యనాటకలసదలంకారసాహి
తీసుసంపన్నరసలసద్ధీరహృదయ
పండిపెద్దికులీన సంపన్నిధాన
పాలితకవీంద్ర శ్రీకృష్ణపండితేంద్ర. 8

వ. అని వినుతించి వినుము భవదీయుంబు లగుచతుర్దశవిద్యాప్రభావంబులు సకలభాషావిశేషంబులు సమస్తచమత్కృతియా వినోదంబులు నెన్న నిన్నగులకుఁ దరంబుగాదు నిఖిలలోకంబులఁ గృతిముఖంబుగాఁ గీర్తి నిత్యం బగు నట్టికృతులయందు నాంధ్రం బతిరమణీయంబు గావున నొక్కపురాతనకథ నాంధ్రప్రబంధంబుగా రచియించి రామాంకితంబు సేసి యాచంద్రతారకం బగుసత్కీర్తిం గాంచు మనిన నేనును సంతోషితాంతరంగుండ నగుచు. 9

క. మున్నింద్రతనూభవునకు
వెన్నుండు సహాయుఁడై నవిధమున నే నా
సన్నుతసద్గుణగణసం
పన్నుం డగుకవివరాధిపసహాయమున్. 10

—— షష్ఠ్యంతములు. ——

క. శ్రీజనకసుతాహృదయస
రోజాతద్యుమణి కజవిరూపాక్షమరు
ద్రాజప్రముఖామర్త్యస
మాజాగ్రణి కరిజనానుమరుదసిఫణికిన్. 11

క. తుండీంద్రతుండనిభదో
ర్దండస్ఫుటకాండనిర్జితమహోద్దండా
ఖండలరిపుకాండునకుఁ
ఖండపరశుచండకార్ముకవిఖండునకున్. 12

క. సుందరపదారవింద మ
రంద ముదితబుధపురందరమిళిందునకుం
కుంద శరత్కంద వృష
స్యందనచందనకన ద్యుశరకందునకున్. 13

క. హారితనయాహృదయసారస
హారికి మహాసూనృతజితహారి కలితేజగ
పరిహాసితహారికి భవగజ
హారికి సదాపాదపంకజానతహారికిన్. 14

క. వరధీనిరస్కృతచక్రాం
గరథికి సౌందర్యహసితకరథికి వినమ
చ్ఛరధీకృతశరధికి దా
శరథికి ధృతశరధి కుగగశాస్త్రవరథికిన్. 15

క. శాంతునకు దాసహృదయని
శాంతునకు నితాంతనయనచాకోరయుగా
క్రాంతమహీజాస్యకళా
కాంతున కానందభరితకపికాంతునకున్. 16

క. రావణహరణునకు జితై
రావణ చంక్రమణునకు ధరారమణునకుఁ
బావనజనభరణునకుఁ
భావనయాభరణునకు నభంగరణునకున్. 17

క. రామునకు నీలమేఘ
శ్యామునకు దివాకరాన్వయాంభోధిసుధా
ధామునకు పరశురామవి
రామునకు సమస్తభూవరలలామునకున్. 18

వ. అంకితంబుగా నాయొనర్పంబూనినబిల్హణోపాఖ్యానం బను
మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 19

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

పురవర్ణన.

తే. వసుమతికి నాభిభూత మై వఱలునట్టి
భర్మశిఖరికి నుత్తరభాగమందు
ద్రుపదలలితంబు సుజనసందోహచరిత
దివ్యదేశంబు పాంచాలదేశ మమరు. 20

వ. అందు. 21

శా. శ్రీరామామణి కాటపట్టు హరికిన్ శృంగారవాసంబుఁ జె
ల్వారత్నంబుల కెల్ల నాకరము సమ్యగ్వాహినీపాళి కా
ధారం బన్యదురాసదంబు విబుధత్రాణంబు రాజాప్తిచే
శ్రీరమ్యం బయి సింధురీతిఁ బురి లక్ష్మీమందిరాఖ్యం దగున్.

క. ఆపురము జయశ్రీలకుఁ
గాఁపురము సమంబు ద్వారకాపురమునకున్
భూపురములలోఁ జెల్వగు
గోపురముఖచుంబితైకగోపుర మగుచున్. 23

క. సతతశిరస్థలవిసరద
దితిసుతతటినీతుషారదీప్తాబ్జము లై
నుతి కెక్కు సౌధరాజము
లతులితశివమూర్తు లనఁగ నప్పురిలోనన్. 24

ఆ. కనకగోపురాగ్రఘటితగారుత్మత
రత్నరుచులు కుముదరాజులేడి
తొడరి మెసవఁ జూచు దూర్వాంకురము లని
చను మృగేంద్రముఖము లునికి నులికి. 25

సీ. ఒకచోటునను బోటు లొకనీటు గొని మీటు
వీణెలనాదంబు వేడ్క సేయ
నొకచెంగట నభంగసకలాంగయుతముంగ
శమృదంగరవము ధింధిమి యనంగ
నొకవంక గతశంక నకలంకముగఁ బంక
జాస్యలు చెలఁగి లాస్యములు సలుప
నొకచెంత వగఁ గాంత లొగివింతఁ గొని సంత
సము మీఱ సరసగీతములఁ బాడ

తే. వెలయు బహువిధవాద్యసంవేద్యహృద్య
ఘుమఘుమార్భటి దిక్కులఁ గొమరు మిగుల
జనుల కానందరసము నిచ్చలు ఘటించు
రంజితావనిజాని యారాజధాని. 26

సీ. సురసాలసంతతి సురసాలసంతతి
గతి ఖగాళికి ఫలోన్నతి యొసంగు
మహితకాంచనములు మహితకాంచనముల
పోలిక నామోదములు ఘటించుఁ

గలితపున్నాగముల్ గలితపున్నాగము
లట్ల కొమ్మలతోడ నమరియుండు
రంభాదినటనము రంభాదినటనము
కరణి మరుత్ప్రసంగములఁ బొదలుఁ
తే. బనస లెంతయుఁ బనసలభాతి ద్విజుల
కును బదక్రమసంయుక్తిఁ గొమరు మీఱు
నగము లున్నతి నగములపగిది వనుల
నలరు చుండు విపత్త్రంబు లగుచుఁ బురిని. 27

క. ఆవనములు ద్విజసందో
హావనములు తులితవృత్రహావనములు స
త్సేవనములు మార్గికసం
జీవనములు చరితభువనజీవనము లగున్. 28

మ. కులసంరక్షణులుఁ సువాక్సమహితుల్ గోత్రాహితుల్ జా
తవేదులు ధర్మాత్ములు భాసురాఖ్యభువనాప్తుల్ సజ్జగజ్జీవను
లఖిలితార్థప్రదు లార్జితార్యులుకసత్కాంతుల్ తమోదూరుల
య్యలధాత్రీసురులెంతయుఁ విబుధులై యింపొందుటల్ చిత్రమే.

సీ. చక్రములకుఁ గీడు సలుపనిరాజులు
దివిరి సత్త్వముల భేదింపనియినులు
లిలఁ గుభృత్తులకు వెన్నిచ్చినికూర్మిపతులు
గోత్రవర్గము బల్మిఁ గూల్ప నింద్రు
లరికి మార్గోగము గానట్టిపూరుషసింహు
లనయంబు మూల నుండనిమహేశు
లాకనిదాపునఁ జేర నోపనిశ్రీదులు
పుణ్యంబు దప్పనిపుణ్యజనులు

తే. నార వీరన వీరనద్యైకపరులు
పరఁగుదురు పురి శుచిభానువంశ్యు లగుటఁ
గువలయానందసంధాయిగుణకలాప
సరణానై పుణ్యవిభులు రాజన్యవిభులు. 30

మ. ఒకశంఖంబునఁబొంగు నర్థపతియుద్యోగంబుదామున్ భజిం
పక రత్నాకరుతోడిసఖ్యమునకుం బాటించి సంఖ్యాదిక
ప్రకటార్థాఢ్యతచేఁ జెలంగి బహుమిత్రప్రాభవా సిద్ధరూ
పకసంపద్విభవంబుఁ గాంతుకుపురిన్ వైశ్యోత్తముల్ వేడుకన్.

క. [1]హాలపాణి యొక్కయేరుం
గలవాఁడని తెల్లఁజేసి కడువేడ్కఁ బురిం
గలవిష్ణుపాదజావళి
యలరారె సువర్ణయుక్తి వ్యవసాయమునన్. 32

చ. సరసిజబాంధవుండు ముకుచాయమనూరుఁడు తేరుదోలను
స్థిరతరతన్నిబద్ధహరజిహ్మగపాశము లోలి వ్రేలన
వ్వారికరు లబ్జనాళములె పోకుని తుండములెత్త దక్షిణో
త్తరములనేఁగుభీతి మొయిఁ దప్పి హిమతేజుఁడై రయంబునన్.

చ. వరుస నిజేశు మూలఁ బడవైచినయట్టి మరుత్తురంగమున్
సరిగొనకన్ జవంబు గొని సాఁగిన నాశుగమై సమీరుఁ డా
ర్చి రహించి రాఁ దదాకృతి హరించెఁ బదోద్ధతధూళిఁ గప్పి త
త్పురితురగోత్తమంబులు విభూషితసాదిబలోత్కరంబులై.

---

1. క. తనయులవిభవము తండ్రికిఁ
గొనరాదే యనుచుఁ బురిని గోరినధాన్యం
బును హరిపదజులు రాసుల
నొనరించిరి హరిపదంబు నొందఁగ నెందున్.

చ. [1]సమములుగావు వాజు లని సారథి కుం టని గాలికూడు ప
గ్గము లని చక్ర మొంటి దని క్రాలుననంతమణివ్రజప్రభా
వమహితమై ఘనావరణవైఖరితో నంబరారురాజితో
త్తమరథరాజి భానునిరథంబు హసించు సదా సముద్గతిన్.

క. [2]కట్టింతురు రుద్రునయిన
దట్టింతురు హరులనైనఁ దలఁగనికడిమిం
గొట్టింతురు యమునైనను
బట్టింతురు రిపులనెల్లభటు లప్పురిలోన్. 36

సీ. తమ్ముల దోషాప్తిఁ గ్రమ్మి మూసినజెట్టు
నయశాలులను బొట్టొనర్చుకొంటఁత
వసుధ మహాహీనువశత నిల్పినపడి
కలసదావర్తులఁ గ్రాఁచునగడు
భోగి నధోగతిఁ బొందించుపాతకం
బాదిత్యకవులు మే లడఁచుకోదవ
కడుఁ గళానిధిఁ దమోగ్రస్తుఁ జేసినదూరు
ఘనుల నివస్త్రతఁ గలుఁపుకొలఁక

---

1 చ. నగరశతాంగబృందము లనంతగతోన్నతులై చరింప దే
వగణము తద్రిథాగ్రిగతివైభవ మొందిన వ్యోమయానముల్
వగచుచు మానముల్ దొరఁగి వర్తిలుచున్నవి నాఁటనుండియుఁ
జగతిని దానఁజేసి కొనసాఁగెను వానివిమాననామముల్.

2 చ. కులిశకఠోరహస్తముల ఘోరమదావళదంతకాండముల్
బలిమిఁ బెకల్చిఁ గొండలు చలంబున దండిగఁ బిండిసేయ ను
జ్వలలయకాలు రైన గెలువం దగులావరు లప్పురంబునన్
వెలయుదురద్భుతార్భటులు వీరభటుల్ చటులాహవోద్భటుల్.

తే. నలువ తప్పించుకొనియెఁ దన్నగరిసతుల
యలరుపదములు మృదుజంఘ లరిదిపిఱుఁదు
లలఁతినాభులు మెఱుఁగారు లలఘుకుచము
లసురుమోములు వరకుంతలము లమర్చి. 37

సీ. విబుధేంద్రచారముల్ వెలయుట నొకవంక
గీర్వాణపురతరంగిణి యనంగఁ
గమలోదయస్ఫూర్తిఁ గాంచుట నొకవంక
నిరవొందుకలశసాగర మనంగ
రాజహంసవిహారరమణీయతర మౌట
నొకక్రేవ మానసంబో యనంగ
ననిమిషాంచితజీవనాభిరూపం బౌట
నొకచో సుధాపూరమో యనంగ

తే. వెలయు నెంతయుఁ దత్పురవిధవీథి
కాంతరాళప్రదేశనితాంతఖచిత
నవ్యనవరత్నసోపానభవ్యపార్శ్వ
రాజితం బైనకమలాకరవ్రజంబు. 38

తే. రమణ మీఱులక్ష్మిమందిరమ్ము నేలు
నినుఁడు పాంచాలుఁ డాపురి యెన్నఁ బద్మ
నీమణి కరగతయు నై వినిద్రవృత్తి
నతులితామోద యయ్యె సదాళు లలర. 39

ఉ. కాంచనపద్మరాగశశికాంతమణీగణకల్పితోజ్జ్వలో
దంచితసౌధరాజములు తత్పురి నొప్పుధ్వజాన్వితంబు లై
మించినభీతి పత్త్రయుతమేరుముఖాచలపంక్తు లెంత నే
తెంచె ననంగ భూతిసమదేవపుఁ డైనధరేంద్రుపాలికిన్. 40

పుష్పలావికావర్ణన.

సీ. నెత్తమ్ము(జూచెద నీ వింత వదలించు
నీ వింత వదలక నేవిధంబు
నీకుల్కు(జెం డ్లేవి పైకమ్ము దప్పించు
పై కమ్ము దప్పనే చేకొనంగ
నెంత నీకై దండ నిచ్చెదవటె మేలు
కై దండ యిత్తురే కర మెడలక
భావింప రుచియేమొ బంధుజీవం బేది
యీబంధుజీవనం బెందు(గలుగు
తే. ననుచు వీఁటుల సరసనర్మానుకూల
వచనరచనల మెల(గుచు వఱలువిటుల
కనుగుణంబుగ(బలుకుచు ననుదినంబు
వెలయుదురు వీట(బుష్పలావికలు ప్రీతి. 41

వ. మఱియు నప్పట్టణంబు మణిఘటితకాంచనఘనావరణంబులును, ఘనావరణనివారణపటుపటాంచలానిలకేతనాంచిత సౌధరాజంబులును, సౌధోపరినిబద్ధముక్తామయశిరోగృహంబులును, గృహరాజత్మణికవాటంబులును, కవాటవిరచితమరకతమణిశోభావిరాజమానతోరణప్రకాశితద్వారంబులును, ద్వారోభయపార్శ్వరమ్యరత్న వేదికలును, వేదికాంతరరచితవిద్రుమంబులును, విద్రుమవైదూర్య స్తంభసముదయంబులును, స్తంభసంభృతశాతకుంభకుంభవిలసితమంటపంబులును, మంటపాభ్యంతరసంచరత్సుందరీజనంబులును, జనసందోహసంపూరితవీథికారాజంబులును, రాజకుమారారూఢసంచరద్గంధసింధురసైంధవరథనికరంబులును, గరవిన్యస్త వీణావాదన

ప్రవీణగాయకులును, గాయకయుక్తమృదంగతాళాది లాస్య సంరంభవిజృంభమాణరంభాసమానవారకాంతలును, గాంతని రంతరసురభికుసుమఫలభరితపాదపోద్యానంబులును,నుద్యానాన్తరకనత్కమలకల్హారమరందపానతుందిలమిళింద బృందఝుంకారప్రమోదమేదురసారసహంసచక్రాదిజలవిహంగసంకలితస రసులును,సరసమనోహరపరిమళమిళితశీతలపవమానంబులును గలిగి, యమరావతీవిధంబున విబుధగణవిభ్రాజమానంబై, తేజోవతీనగరంబుచందంబున లోహితాశ్వవిలసితంబై, సంయమనీనగరంబుపోలువున సమవర్తిరాజితంబై, నైరృతినిలయంబుకైవడిఁ బుణ్యజనోద్దీపితంబై, వరుణమందిరంబురీతి ఘనపుష్పమాలికాభిశోభితంబై, పవనునిగేహంబుభాతి నానాసుగంధబంధురంబై, యలకాపురంబుభాగున ధనదమహితంబై, కైలాసంబులాగున రాజశేఖరరమ్యంబై, కమలగర్భసదనంబుపోలిక మహితభాషాసమన్వితంబై, హరినివాసంబుచాడ్పున నిత్యముక్తానుగమ్యంబై, భోగవతీపురభేదనంబుతీరున మహాభోగిభాసురంబై, వాహినీపతిచందంబున శరణాగతభూభృజ్జాతంబై, సాకేతరాజధానివడువున రామలక్ష్మణోపశోభితంబై, ద్వారకయుందంబునఁ గృష్ణబలభద్రప్రకాశితంబై, హస్తిపురివైఖరి గాంగేయాదిభూషితంబై, యింద్రప్రస్థపురంబు మాడ్కి యనుగతధర్మజాతం బై, వారణాసిచాడ్కిఁ బ్రచండకాలభైరవశూలహస్తరక్షితంబై సిరుల నిరవొందుచుండు. 42

క. ఆజగతి కధీశ్వరుఁడై
రాజిలు మదనాభిరామరాజేంద్రుఁడు జ
న్యాజితబాహాపవిధా
రాజిత సమదోన్నతారిరాడ్గాత్రుం డై. 43

సీ. రమణ లక్ష్మీమందిరమ్ము మేలమ్ముగాఁ
గని సదాశ్రిగుణమ్ముగా గ్రహించి
మధురధర్మముఁ బూని మాధవు నోఁగొని
సులఘుద్విజావళి నాదరించి
దాక్షిణ్యశాలి నొద్దనె నిల్పికొని కళా
నిధిపర్వమున రుచుల్ నింపఁజేసి
శోభితం బగుమహాసుకృతిభావముఁ గాంచి
వరసత్యరతి మనోహరత మించి
తే. కలనభయదోగ్రమూర్తిసంకల్ప మడఁచి
ఘనసుదృక్పాళికామానకర్త యగుచు
నతనువిఖ్యాతిచే మదనాభిరాముఁ
డలరు నిజనామగరిమ యథార్థముగను. 44

సీ. విసములోపలఁ జిక్కి వెళ్లరానిస్వయంభు
లాలితవాణీవిలాసుఁ జేసె
నొంటికాఁడై దాన మొగుని వేఁడినచిరం
తనమౌని మేటిభూధవునిఁ జేసె
నచలాధివాసుని నాదిభిక్షుని సర్వ
మంగళానుభవసంప్రాప్తుఁ జేసె
బహులార్తిభేదవిభ్రాంతిఁ గుందుకళంకిఁ
దనతోడఁగూడ సత్పతినిఁ జేసె

తే. నెన్న నీగుణ మీధర్మ మెందుఁ గలదె
తగ నయుక్తుల సంయుక్తులుగ నొనర్చు
నితని మదనాభిరామాఖ్య మిడిననలువ
కౌశలంబు గణింప శక్యంబె చూడ. 45

తే. రమ్యగుణశాలి యాభూపురందరుండు
దారగాఁ గొని లీల మందారమాల
ననుదినముఁ గూడి క్రీడల నతిశయిల్లు
చవనిఁ బాలించె బుధనికాయంబు పొగడ. 46

క. ఆయనఘున కుదయించె మ
హాయతగుణజాల బాల యంచితలీలం
దోయజసాయకునాజ్ఞవ
సాయక మని భూజనాళి సన్నుతిసేయన్. 47

సీ. సకలంకసంగవాంఛాసక్తి దగ దంచుఁ
గమలారిఁ దొరఁగినకళ యనంగ
మే నెఱుంగనివానిమిత్రత్త్వ మస దని
మకరాంకు వీడ్కొన్నమాయ యనఁగ
నిరవలంబావాసనిరతి కాని దటంచు
సురపథం బెడలినచుక్క యనఁగ
మలినాంతరంగసంబంధ మాఱడి యంచు
మేఘంబు వీడినమెఱుఁ గనంగ
తే. జాయలను జెల్వ మైనలేఁబ్రాయమునను
జనుల కల్లారుముద్దుగా ననువుపడుచు
నాటపాటలు సలుపుచు నవని బాల
యామినీపూర్ణతిలకాసమాఖ్య నలరు. 48

వ. ఆకుమారీరత్నంబు దినదినప్రవర్ధమాన యై యున్నెడ. 49

క. [1]మృగమదమున రుచిపుట్టిన
పగిదిని జెఱకునను బండు పండినరీతిం
దగసురభి పసిఁడినొదవిన
పగటున యౌవనము దనరె బాలామణికిన్. 50

సీ. మహితయౌవనరూప మధుమధురాలాప
బింబోష్ఠి శ్రీవర్ణబింబకర్ణ
కంజాతదళనేత్ర కాంచననిభగాత్ర
చతురచంపకనాస చారుహాస
పటుసైకతశ్రోణి పల్లవాంచితపాణి
ప్రౌఢసౌభాగ్య సంపన్నయోగ్య
కరికుంభకుచపాళి ఘననీలరోమాళి
కుముదాప్తవదన సత్కుందరదన
తే. యలరుమరువంపుమొలక కాముజునిచిలుక
కలితకర్పూరతిలక సుగంధఫలక
యామినీపూర్ణతిలక నీలాంచదలక
రాజసముగుల్క శృంగారరసముఁ జిల్క. 51

సీ. నలినాక్షికొప్పు కృష్ణత్వంబుఁ బ్రాపించు
నెమ్మోము విధురీతి నివ్వటిల్లు

---

1 క. కుందనములందుఁ బరిమళ
ముందినక్రియ మృగమదంబు నం దమర రుచుల్
పొందినగతిఁ గుసుమంబున
నందపుఁదావివలెఁ దరుణియౌవన మలరెన్.

నబ్జాస్యకన్నులజ్జాలోలత వహించు
నధరంబు మాధవఖ్యాతి నమరు
నలివేణిచనుదోయి యచ్యుతత్త్వముఁ గాంచుఁ
జేయి పద్మాహితస్థితి భజించు
నగకుచనూఁగా రనంతభూతిఁ జెలంగు
లేఁగౌను శ్రీహరిలీలఁ దాల్చు
తే. నాభికమలాకరత్వం బనంగ నెసఁగుఁ
దనువు హేమాంశుకస్ఫూర్తిఁ దనరు నిట్లు
విష్ణుభావంబు చెలియందు వెలయు చుండఁ
క్షితిజనంబులు మెచ్చి సంస్తుతులు సేయు. 52

సీ. ఎంతటివానినే నీనాతివదనాబ్జ
మమరఁగా లోఁగొనునద్ది మేమొ?
యేధీరు నెదనైన నీ లేమచూపులు
నాటుమనోజబాణంబు లేమొ?
యెవ్వనిహృదయాళి కీతన్విచన్నులు
సరి నిగ్గుకుసుమగుచ్ఛంబు లేమొ?
యేమహాత్ముని నైన నీతలోదరినూట
యనువంద నిలుపు రాజాజ్ఞ యేమొ?
తే. ఏఘనునినైన వేఁడించునీశుభాంగి
తనువు బంగారమేమొ? యేధన్యునైన
మరులుఁ జెందించు నీది మరుమాయ యేమొ?
యనుచుఁ జూచినజనములు వినుతిసేయు. 53

వ. ఇట్లు తల్లిదండ్రుల కల్లారుముద్దుగా ముద్దియ యేప్రొద్దుఁ
బ్రొద్దులుపుచ్చునవసరంబున. 54

విద్యాభ్యాసము.

తే. అక్షరాభ్యాస మొనరింప ననువుపడుచు
స్వరయుతంబుగ వీణాదివాదనములఁ
జెలఁగుగీతప్రబంధవిశేషకలన
గాననైపుణి నేర్చె సంస్కారయుక్తి. 55

సీ. రమణీయతర మైనరాయంచ మృదుచర
ణాబ్జసంగతిని నాట్యములు సలుపఁ
జెలువమై ముద్దులు గులుకుపల్కులతోడఁ
బెంపుడురాచిల్క పేరు కొనఁగ
రామాయణాదిసద్గ్రంథముల్ వెలయఁగాఁ
బజ్జఁ బుస్తకరాజి పరిఢవిల్లఁ
దాళకాలక్రియోద్గారితంత్రీస్వర
భేదంబులను బాణి వీణ మెఱయఁ

తే. జెలఁగు చిఱునవ్వు వెన్నెలల్ చిలుకుచుండఁ
గలికి తెలిడాలుచూపులుఁ గలయఁ బర్వఁ
బాండిమము దోఁచి భారతిభాతి నింతి
పసిఁడిగద్దియపైఁ బాట పాడుచుండె. 56

క. ఆపాట నవసుధాలహ
రీపటలమనోజ్ఞమాధురీలలితంబై
కోపై వీనులకాపై
యాపైకరవంబుమాడ్కి నాపైఁ దోఁచెన్. 57

వ. అట్టిసమయంబున. 58

క. మదనాభిరామభూపతి
యొదవినసంతోషమున మహోల్లాసముతోఁ
బాదలుచు గానముసేయఁగ
మదవతి నిజపుత్త్రిఁ జూచి మదిఁ జింతించెన్. 59

తే. ఈకులపవిత్ర సురుచిరహేమగాత్ర
చంద్రకళ గద సంగీతజలధి కిపుడు
దీనికిని సర్వవిద్యలఁ దేటపడఁగఁ
బేర్చి సాహిత్య మొదవఁ జెప్పింతు ననుచు. 60

వ. నిశ్చయించి. 61

తే. కొలువుఁగూటంబునకు వచ్చి కువలయేశుఁ
డమరసింహాసనాసీనుఁ డై ప్రధానుఁ
డగువసంతాఖ్యు రావించి యధికసంభ్ర
మమున మన్నించి పలికె సమ్మతి దలిర్ప. 62

క. ఓమంత్రిశిఖామణి యిదె
నాముద్దులకూర్మితనయ నయ మరలంగాఁ
గోమలగతి లయపద్ధతు
లేమాఱక సరసగాన మింపుగ నేర్చెన్. 63

తే. గానవిద్యకుఁ దగినట్లు కన్య కిపుడు
కావ్యనాటకలసదలంకారభావ
సరససాహిత్య మేర్పడుసరణిఁ గఱపి
ప్రౌఢఁ గావింప వలయు నిరూఢమతిని. 64

వ. అను చున్నసమయంబున సభాసదులు తమలో నిట్లనిరి.

తే. కలికిపాలిండ్లు మేలిబంగారుగిండ్లు
చానవాల్చూపు లాసుమచాపుతూపు

లబలవదనంబు సదనంబు నబ్జరమకు
కాంతముంగురు లమ్మధుకరులసరులు. [యుః

ఉ. మో మఖిలంబుఁ గన్నుఁగవ ముచ్చటమీఱఁగ వక్షమంత
గామిడిచన్నుదోయి కనుఁగొను సమస్తమునిన్ను చూడఁగా
హేమము తత్తనూవిభవ మీరుచిరాంగికి విద్యచెప్పఁగా
నీమహినెవ్వఁడోపు స్మరియించినమాత్రనె భ్రాంతి పుట్టఁగన్.

వ. అనిన విని వసంతుండు భూకాంతున కిట్లనియె. 68

క. ఓరాజ సకలశాస్త్రవి
శారదు లీపురమునందుఁ జాలం గల ర
వ్వారి నిటకు రావించి వి
చారింపఁగ వలయు విద్యఁ జదివింపంగన్. 69

చ. అన విని సర్వశాస్త్రములయందుప్రశస్తకు లైనయార్యులన్
ఘనమతిఁ బిల్వఁ బంచి నయగౌరవముల్ పచరించి వారల
న్ననుఁగొని పల్కె భూవిభుఁ డనంతగుణోన్నతులార మీర లుం
డిన ఫలమేమి యొక్కటిఘటింపఁడు మాకన వారలత్తఱిన్.

సీ. తర్కశాస్త్రములందుఁ దత్కల్పనలయందు
భాషింపఁగను మహాభాష్యమందు
శబ్దశాస్త్రములందు సకలతత్త్వములందు
శ్రుత్యంతములయందు శ్రుతులయందుఁ
దత్పదక్రమజటాంతముల నారోహావ
రోహములఁ బురాణరాశియందు
స్మృతివిషయమ్ములఁ జెలఁగుమంత్రగ్రంథ
ములయం దితరశాస్త్రములను మఱియు

తే. ఘనులమై వాదములఁ బ్రసంగములు చేసి
గెలిచి యున్నట్టిమమ్ముఁ బ్రసంగించి యొకఁడు
గెలుచు మావంటివార లేకలనఁ గలరు
రాజ్యరఘుపతి మదనాభిరామనృపతి. 71

చ. అన విని వారి కిట్లనియె నాత్మ ముదంబున భూమిపాలుఁడో
ఘనమతులార మీర లిటఁ గౌశల మేర్పడఁ గావ్యనాటకా
భినయకవిత్వచాతురిమ పెం పఖిలంబుఁ గనంగఁ జేయుఁ డీ
మనసిజరాజపుత్రికిని మద్వరపుత్రికి మంజుగాత్రికిన్. 72

వ. అనిన విని యార్యవర్యు లాభూవరున కిట్లనిరి. 73

క. మేము రసజ్ఞుల మధిపా
కా మయ్య రసజ్ఞ లనఁగఁ గవివరు లే కా
దా మాకుఁ గవిత్వము లే
దీమహిఁ ఛాందసులఁ బొంచమనే యది తలఁపన్. 74

వ. అది యెట్లంటేని. 75

సీ. శబ్దాపశబ్దవిచారి యైనట్టివ్యా
కరణజ్ఞు జనకునిఁ గాఁ దలంచు
యుక్తివాదములచే నొప్పారుతార్కికు
భ్రాతఁగాఁ బుద్ధి నేర్పడఁ దలంచు
నెఱి నిరాదరవృత్తి నెఱపుమీమాంసకుఁ
గదియంగ షండుని గాఁ దలంచు
నొదిఁగి వైదికనిష్ఠ నుండునధ్యాపకుఁ
గనలి దూరస్థునిఁ గాఁ దలంచు

తే. వివిధముగ నిట్టు లధిప కవిత్వకన్య
కావ్యనాటకలసదలంకారభావ

నవరసాభిజ్ఞు మది నిజనాయకునిఁ గఁ
దలఁచి వరియించుఁ దనుఁ దానె వలపు మించి. 76

వ. అని పలికినవిబుధేంద్రులకు రాజమహేంద్రుం డిట్లనియె. 77

క. వరనాటకకావ్యజ్ఞుఁడు
సరసుఁ డలంకారవేది ఛందోనిపుణుం
డురుసాహిత్యకళానిధి
యరయఁగ నెవ్వఁడు వచింపుఁ డతనిం దెలియన్. 78

తే. అనిన మల్హణబిల్హణు లనఁగఁ గవులు
సరసు లిరువు రలంకారసహితు లందు
బిల్హణుం డనువాఁడు గంభీరుఁ డధిక
తముఁడు కవిరాజనంగ స్తోత్రములు వడసె. 79

పండితులు బిల్హణకవిని వర్ణించుట.

శా. ఆవాచాలత యాకవిత్వసరసం బాప్రౌఢి యారూఢి యా
భావం బాపదశబ్దగౌరవము నాపాండిత్య మాశాస్త్రబో
ధావిర్భావక మాసుధారసవచోవ్యాపార మాప్రజ్ఞ యిం
దేవిద్వద్బ్బలభేదికైనఁ గలదే యెంతేనిఁ జింతించినన్. 80

సీ. ధరణి వస్త్రములలో ధవళాంబరము మేలు
ఋతువులలో సుమాన్వితము మేలు
సుమములలో శరచ్ఛోభిమల్లిక మేలు
విలుకాండ్రలో రతివిభుఁడు మేలు
ఘనసౌరభములలోఁ గస్తూరియును మేలు
కలయ స్త్రీములఁ గార్ముకంబు మేలు
తనరువాక్కులలోనఁ దర్కవాక్యము మేలు
సారసముఖులలో శ్యామ మేలు

తే. ప్రాయములలోన మహిత[illegible]నము మేలు
పరఁగుపదవులలో విష్ణుపదవి మేలు
మహితగీతులలోఁ బంచమలయ మేలు
కవులలో నెల్ల బిల్హాణకవియ మేలు. 81

చ. మృగములలోనసింహ మవనీంద్రులలోరఘురామమూ ర్తిప
న్నగములలోన శేషుఁడు వనములలోపల నందనమ్ము దే
వగణములోన శంకరుఁడు వార్ధులలోనఁ బయోబ్ధి యెట్టులో
మిగులఁగవీంద్రసంతతిని మేటియబిల్హాణుఁ డట్లుచూడఁగన్.
వ. అనినవిని వారల బహూకరించి యథాస్థానంబుల కనిచిమంత్రి
వరునితో ని ట్లనియె. 83

—— రాజు బిల్హాణకవినిఁ బిలిపించుట. ——

ఉ. ఆకవిరాజరాజమణి నాదర మొప్పఁగఁ బిల్వఁ బంపుమా
యాకవితాచమత్కృతివిహారముఁ జూతము మత్కుమారిక
శ్లోకముగాఁ గవిత్వవిధఁజొప్పడ జేయుదమంచుఁబల్కఁగా
నాకడ మంత్రిసజ్జనుల నంచిన వారును బోయి యచ్చటన్.

సీ. ఒకచెంత వేదాంత మూహించి ప్రకటించు
నొకయోర మణిసార మొగి వచించు
నొకచోట వరనాటకకలాపము రచించు
నొకచక్కి ఘనపక్కిశో క్తిఁ దెలుపు
నొకయోర శృంగారయుతకావ్యములఁ జూపు
నొకసీమ నురుసామ మూని పలుకు
నొకదండ స్వరమండలకలగానముఁ బేర్చు
నొకక్రేవ బహుభావయు క్తి నెఱపు

తే. నొక్కతలమున మీమాంస యొక్కదారి
వ్యాకరణపాఠ మొకదెస నలఘులకు
గాద్యలంకారములఁ గోర్కు లమర నొసఁగు
నట్టిబిల్హణుఁ గాంచిరి హర్ష మొదవ. 85

వ. కాంచి దండప్రణామంబు లాచరించి దీవనలు గైకొని సము
చితాసనంబులం గూర్చుండి కవిశేఖరు నుద్దేశించి. 86

శా. దేవా బిల్హణపండితేంద్ర విను మర్థివ్రాతకల్పద్రుమో
ద్భావుం డామదనాభిరామనృపుఁ డత్యంతానుర క్తిం బ్రతీ
క్షావాంఛ న్మిముఁ దోడితెమ్మనుచు నాజ్ఞాపించె విచ్చేయుఁడీ
యీవేళం బనియంచుఁ బల్కఁ బలికె న్హేలాగతి న్వారితోన్.

ఉ. ఏమిప్రయోజనంబు మము నేమిటికిం బిలువంగఁ బంచె నా
భూమివిభుం డుదాత్తమతి భూరిగుణోన్నతులార తెల్పుఁడీ
మే మట కేఁగుదెంచెదము మీ రన నేమిప్రయోజనంబొ
మా, కేమియెఱుంగవచ్చు మహనీయులు పూజ్యులు గారె
[పండితుల్.

బిల్హణుండు రాజసభకు వెడలి వచ్చుట.

వ. అని పల్కినఁ బ్రమోదాయమానాంతరంగుం డై కవిపుంగ
వుం డమితశిష్యసంఘంబు గొలువ రాజమార్గంబున వచ్చు
నెడ. 89

ఉ. ఆముఖసత్కళావిభవ మాకనుబొమ్మలయంద మావయో
ధామవిలాస మానయనతామరసాతివిశాలపత్త్ర రే
ఖామహితశ్రుతిద్వయవికస్వరకుండలదీప్తగండపా
లీమధురస్మితప్రభలు లేములు సూచి రుదంచితోన్నతిన్. 90

తే. చూచి తలయూఁచి తత్తనూరోచిరాచి
తీమహిమ కాత్మ మెచ్చి యెంతే ప్రసూన
బాణబాణవిభిన్నసంభ్రాంతచిత్త
లగుచు నేకాంతసులఁ గాంత లతిశయమున. 91

ఉ. ఎవ్వఁడు వీఁడు చక్కఁదనమేమన నెన్నఁడుఁజూడ మెవ్వఁడో
పువ్విలుకాఁడో యాధనదుపుత్త్రుఁడో చంద్రుఁడో యాజ
యంతుఁడో, యివ్వనితాశిరోమణులహృద్వనముల్ చిగిరిం
పఁ జేయఁగా, జవ్వని యేఁగుదెంచినవసంతుఁడో చూడఁగ
నాకు నావుడున్. 92

మ. అతివా పువ్విలుకాఁడటం చనియెదీ వబ్జాశుగం బెద్దియం
చితమౌ నిక్షుశరాస మెద్ది మఱియుం జింతించు నవ్వారిల
క్షితతత్త్వచ్ఛుభలాంఛనంబు లుపలక్షీభూతముల్ గావె నా
మతినూహింపఁగవచ్చెనో హారితగ న్నానువ్యరూపంబున్.

సీ. రాకాకళాశోభిరాజబింబ మటంచు
వినుతిసేయఁగఁ బోలు వీనిమోము
ప్రత్యూషవికసితాబ్జాతపత్త్రము లంచు
వీక్షింపఁ దగు వీనివీక్షణములు
శ్రీకుమారునిహేమసింహాసనం బంచు
వెస నెన్నఁగా నగు వీనియురము
ప్రోన్నమితస్ఫుటోద్యత్కాహిపతి యంచుఁ
బలుకవచ్చును వీనిబాహుయుగము
తే. తుంటవిల్కాఁడు ముక్కంటికంటిమంట
నంటునను మున్ను చెడి తమ్మికంటికృపను

మగుడఁ బుడమికి దిగియెనో? తగ నతండు
సకియ గాకున్నఁ గలదె యీచక్కఁదనము? 94

సీ. ఈపురుషోత్తమునెద వసించినపద్మ
కరభాగ్య మే మందుఁ గమలనయన?
యీచతురాస్యుక్తి నెలవుఁ గాంచినశుభ
వాణిప్రౌఢమఁ జెప్ప వశమె తరుణి?
యీమేటిసర్వజ్ఞు నెనసి యుండినసతి
భూతి యిం తిం తనఁ బొసఁగ దబల?
యీధామనిధిఁ గూడి యింపొందుసచ్ఛాయ
పదవి యెంతని చూతుఁ బద్మగంధి?

తే. వినవె యీవనితానవమనసిజాతుఁ
గూడి క్రీడించుతరుణులకోర్కు లెల్ల
సఫల మగు వీనిసంగతి సలుపనట్టి
వెలఁదిజన్మంబు ధారుణి వృథయ కాదె. 95

వ. అని యిట్లు వర్ణింపుచుండ బిల్హణుండు నిజాననసుధాకరప్రభాజాలమ్ములఁ దత్రత్యజననిలోకనసందోహమ్ములు చకోరికాబృందమ్ములు గాఁగ మత్తేభంబుచాడ్పున మందగమనంబున వచ్చి విద్వజ్జనమంత్రిపురోహితామాత్యభృత్యవర్గంబుతోఁ దగురాజేంద్రునివలనఁ బ్రత్యుత్థానాభివందనంబులు గైకొని సముచితాసనంబున నధివసించి యాశీర్వాదపూర్వకంబుగా వేదవేదాంతాదిశాస్త్రంబు లుపన్యసించి ఫలసహితంబుగా మంత్రాక్షత లొసంగి మఱియును. 96

క. కవితాప్రసంగ మెంతయు
నవిరళగతిఁ గొంతసేసి యచ్చట విద్వ

త్కవివరులచేత మెచ్చులు
నవనీపతి హర్ష మొంద నందెద వేడ్కన్. 97

క. గురుకవిభాషితయుక్తమై
సురరాజసభాస్థలంబుచూడ్కిని దద్భూ
వరునిసభాస్థలి విబుధా
కరమై పరమై ప్రమోదకరమై దనరెన్. 98

వ. అప్పుడు. 99

తే. రాజరాజైనసుదనాభిరాముఁ డలరి
తనదుకంఠస్థహారాళిఁ దగ నొసంగి
మఱియు మణిరుచిరాంబరమహితభూష
ణావళు లొసంగి విడిదికి నసిపెఁ గవిని. 100

వ. అపుడు మితజనపరివృతుండై భూవరుండు మంత్రివరుతో ని
ట్లనియె. 101

చ. మరుఁడు తనూవిలాసమున మంజులవాక్యవిశేషయుక్తిచా
తురిమ గురుండు సత్కళలఁ దోయజవైరి తలంప వీనిఁ దా
మరసదళేక్షణల్ గనిన మారశరాహతిఁ గ్రాఁగుచుంద్రు రీ
వరకవియొద్ద మత్సుతకు వాంఛితవిద్య లభించు టెట్లొకో?

తే. వినుము జగతికి వరకల్పవృక్ష మితఁడు
వీనిలావణ్య మనియెడువిరులగుత్తి
దనరుతారుణ్యవతులచిత్తంబు లనెడు
మధుపముల రేఁచి తిగుచు సమ్మతి దలిర్ప. 103

సీ. వీనిమనోహరానూనభావముఁ గాంచి
మే నెఱుంగకపోవు సూనశరుఁడు

వీనిభాసురకళావిద్యాభితిఁ గనుఁగొని
మి న్నందు నెపుడు తమిూవిభుండు
వీనిసౌందర్యాతివిభవంబుఁ బరికించి
ఱెప్ప వేయక చూచు వృషునిసుతుఁడు
వీనిసౌభాగ్యశోభితవృత్తిఁ గని యుత్త
రాశఁ జెలంగు వి త్తేశసూనుఁ
తే. డవుర వీనికి దీఁటైనయతఁడు గలఁడె
వసుధఁ బరికింప సౌపర్వవనిత లైనఁ
దొడరి మూర్ఛానుగతిఁ జెందుదురు మనుష్య
కాంత లన నెంత యూతనిఁ గాంచినంత. 104

వ. అని. 105

క. ఈవిధమునఁ బల్కినపతి
కానిబుధేంద్రుఁడు సుమంత్రి యనియెన్ నృపవ
ర్యా విద్యాభ్యాసము చెలి
కేవిధమునఁ బట్టువడుఁ గవీంద్రుఁడు లేమిన్. 106

క. ఇతఁడు వినాగా నెవఁ డీ
క్షితితలమునఁ గనివరుండు నెపుమా యనినన్
మతిమంతుఁడ వీవిధమున
కతి చతురోపాయ మొకటి యాత్మఁ దలఁపుమా. 107

వ. అని నృపాలుండు పల్కిన మంత్రి యి ట్లనియె. 108

క. దేవర వారికిఁ దెలియని
దీవిశ్వమునందు గలదె యిప్పుడు నైనన్
నే వచియించెద వినుమిా
దేవ భవత్కరుణ నాకుఁ దెలిసినయంతన్. 109

మ. ఒకచిత్రవ్రతయుక్తి పీరలకుఁ గల్గో రాజచూడామణీ
సకలంకాత్మభవత్కుమారియును జాత్యంధుఁ డిలోకింపదా
సుకవీంద్రుండునుగుష్ఠగాత్రి యెపుడుం జూడఁడు మదింగోరఁ డిం
దుకు నేమోవచియించు టే యెఱిఁగియుండుఁ డమున్న దత్కా

వ. అని మఱియు నిట్లనియె. [ర్యమున్.

మ. కవిరాజాగ్రణి ఘుట్టుగుడ్డియని యీకంజాక్షికిం జెప్పి యా
కవికిన్ మీసుత కుష్ఠగాత్రియనివేడ్కం దెల్పియు వార్వికిన్
భువి నన్యోన్యవిలోకనక్రియలు నేర్పుల్ మీఱఁ గాకుండున
ట్లు విచారించెద నొక్కయుక్తి వినుఁడిట్లుఁ రాజదేవర్షభా.

క. ఇరువురనడుమను నొకతెరఁ
దిరముగఁ గట్టించి చదువు దృఢతరమతిఁ జొ
ప్పరయఁగ మనకన్యక నే
మఱకయఁ జదివింత మయ్య మనుజాధీశా. 113

వ. అనిన విని సంతోషితస్వాంతుం డై భూకాంతుండు. 114

క. ఓమంత్రి యెంతవాఁడవు!
నీమహిమ నుతింపఁ దరమె!నిర్మలగుణ నీ
వే మంటి వేమి చెప్పితి
వామాటలయట్ల చేఁత యది మేలు గదా. 115

వ. అని యంతఃపురంబుఁ బ్రవేశించి. 116

చ. జలరుహపాణి వారిధరచారుమనోహరవేణిఁ గాంచనో
జ్జ్వలరుచిగాత్రి నీలజలజాతదళాయతనేత్రి నంతిక
స్థలముననున్న దాని సుమసాయకుమానినిఁ బోలునాత్మజన్
నెలకొనికాంచిముద్దుఁగొనినెమ్మిదలిర్పఁగఁదండ్రియిట్లనున్.

రాజు తనకొమార్తతో బిల్హణుం డంధుం డని చెప్పుట.

క. నాగర్భజలధిరత్నమ
నీగో మీాక్షించువాఁడ నీ కెప్పుడు నే
రాగంబున సాహిత్యము
బాగుగఁ జెప్పింతు ననుచుఁ బలికితి ననుమీా. 118

క. సంగీతవారిధికి సా
రంగధ్వజరేఖ వగుచు రాజసుకవితా
సంగతి లేక చెలంగుట
భంగంబుగదా తలఁప భావములోనన్. 119

క. సంగీతవిద్య కెలమిన్
సంగడి సాహిత్యవిద్య సరిగా రెండున్
మంగళవతి కలిగిన యా
రంగు వచింపంగఁ దరమె లావణ్యనిధీ. 120

క. మనపట్టణమున విద్యా
భినయజ్ఞుఁడు గలఁ డొకండు బిల్హణసంజ్ఞుం
డనుకవి జాత్యంధుం డా
తనిచెంగటఁ జదువవలయుఁ దత్పరమతి వై. 121

వ. అనిన విని. 122

ఆ. అయ్య నేను జూడ నాకవియొద్దను
జదువు లెల్ల నెటులు చదువుకొందు
నంధకాననంబు నాలోకనము సేయ
నని వ్రతంబు నాకు జనక గలదు. 123

క. అంధకునిఁ బాండురోగిని
బాంధవదూషకుని షండుఁ బాపాత్ముని దు

ర్గంధయుతుఁ గుష్టువాని వ
సుంధర దర్శింపరాదు శుభగుణచరితా. 124

వ. అనినం గుమారికారత్నంబునకు జనకుం డి ట్లనియె. 125

క. పట్టీ యీాలా గందురె?
మెట్టైనను విద్య నేర్పు టెంతో బా గౌఁ
గట్టిగ మీాయిరువురకును
గట్టించెదఁ గాండపటముఁ గనరాకుండన్. 126

వ. అని యొడంబఱిచి మఱునాఁడు సమయోచిత కృత్యంబులు దీర్చి సకలమణిభూషణాంబరభూషితుండై కక్ష్యాంతరంబులు గడచి యెడనెడఁ బుడమిజేజేలదీవనలుఁ గైకొనుచు బహుది ననివసితదేశాధీశులమనవులు సముచితజనులవలన వినుచుఁ గొందఱుసుందరులు ముందర బారులై కైవారంబులు సేయఁ గొందఱు కంజాతపాణులు మంజులగతి వింజామరలు వీవఁ గొందఱుకీరవాణులు చేరి పరాకులు గావింప నొక్కకస్తూర గంధి కప్పురంపుబాగా లొప్ప మిగుల నందియ్యా నందియలు మ్రోయ నొక్కమందయాన యందంబుగా చందనాదు లొసంగ సంగతి నూడిగంపుఁజెలు లిట్లు సముచితప్రకారంబునఁ గొలిచి రా మందగమనంబున వచ్చి వచ్చి రాజిత కమలాకరంబుచందంబున నందం బగుచు రాజ్యలక్ష్మీలక్షితం బైన యాస్థానమంటపంబుఁ జొచ్చి సముచితకాంచనాంబుజమధ్యంబున నధివసించు రాజహంసంబు సొంపునఁ గాంచనసింహాసనంబున రాజహంసుండు విబుధగణపరివృతుండై మహేంద్రుం

డగుచు సదాభవనక్షత్రసమన్వితుం డై కువలయాధీశుం డగు
చు మహాభోగిపరివేష్టితుం డై భూభృద్వ్రతంసుం డగుచు రా
జరాజకుమారసేవితుం డై రాజశేఖరుం డగుచు సముచిత భా
షాసమన్వితుం డై చతురాననుం డగుచు సుమనఃప్రసన్నుం
డై పురుషోత్తముం డగుచు నభంగు లైనవాహినీశులును
నపుణ్యజనబాధకు లైనసుమనోవల్లభులును నప్రమత్తులైన
శ్రీకరులును నచంచలు లైనమహాబలులును నవనశాలు
లైన ప్రచేతసులును ననంతకు లైనసమవర్తులును ననుగ్రహ
సహితులైన ధనాధిపతులును గొలువఁ గొలువుండి మంత్రి
వరునితో ని ట్లనియె. 127

తే. ఓవసంతకరూప మహావసంతుఁ
డగుకళానిధిఁ బిలిపింపు మార్గవార్ధి
వాసిముఖ్ కొప్పఁ బలికిరి వాసి మీఱ
ననఁగఁ బిలిపించె గవివరు నాతఁ డపుడు. 128

క. వచ్చినకవివరుఁ గనుఁగొని
విచ్చేయు మటంచు నుచితవిధుల నరేంద్రుం
డచ్చుపడఁ బలిపి కొన్నియు
ముచ్చటలుం గడపి కుతుకమున ని ట్లనియెన్. 129

ఉ. ఓకవిరాజచంద్ర విను మొక్కటి నెప్పెద మత్కుమారి కస్తో
కకళావిశేషములు చొప్పడఁ జెప్పుచు లక్ష్యలక్షణ, శ్లోకకవి
త్వమాది కవిలోకము సన్నుతిసేయఁ దెల్పుమా, మాకు గు
రూత్తరుండ వయి మత్కృతసత్కృతిఁ గాంచి వేడుకన్.

రాజు బిల్హణునితోఁ దనకూఁతురు కుష్ఠరోగియని చెప్పుట.

తే. అయిన నొక్కటి గలదు మదాత్మజాత
కుష్ఠరోగంబునను గొంత కొదవ యయ్యె
వినయమందు మనీషావివేకమందు
గానమందుఁ బ్రవీణ విజ్ఞానహృదయ. 131

వ. అనినఁ గవిశేఖరుం డిట్లనియె. 132

క. ఓహో భాగాయెఁ గదా
యూహింపఁగ నెట్లు సెప్ప నోపుదు విద్యా
వ్యూహంబు కుష్ఠగాత్రిని
నాహా వీక్షింప రాదు హరివంశమణీ. 133

వ. అది యెట్లంటేని. 134

క. వ్రత మొకటికలదు మా కిల
శ్రుతిహీనునిఁ గుష్ఠరోగిఁ జూడ నటంచున్
మతి సంశయింప నేటికి
ద్రుతముగ నమ్ముఁ బంపు మయ్య రూఢవిచారా. 135

వ. అనిన విని రాజేంద్రుం డిట్లనియె. 136

క. దానికి నొక్కటి చెప్పెదఁ
గానియెడన్ నడుమఁ బటముఁ గట్టించెద స
న్మానముఁ గైకొని విద్యా
దానము సేయంగవలయు దాక్షిణ్యనిధీ. 137

ఉ. అందుకుబిల్హణుండు వినయంబు నయంబు మనంబునొందరా
జేంద్రునిఁ జూచి పల్కె వసుధేశ్వర మీమన సట్లయుండఁగా
నిందుల కేమియందు భవదీయవచోగతి మీఱ రాదు మే
లొందఁగఁదోఁచినట్ల సతి కొప్పుగఁ జెప్పెద విద్యనేర్పునన్.

వ. అనినవిని స్రగ్గంధకుసుమతాంబూలాదిప్రదానంబులసంతుష్టుఁ
గావించి పుచ్చి దరహసితవదనుఁడై యిష్టసఖునితో. 139

తే. నీయుపాయము బాగాయె నీతివేది
యనుచు భూషించి తత్క్షణంబున నిమిత్త
కోవిదులఁ బిల్వఁ బంచి యక్కువలయేశుఁ
డనియె శుభలగ్న మీక్షింపుఁ డనుచుఁ బ్రీతి. 140

వ. ఇట్లు ముహూర్తనిర్ణయంబు సేయించి గృహకారుల రావించి
వివిధవిచిత్రంబుగా విద్యాశాలిక రచియింపఁజేసి. 141

విద్యారంభము.

తే. అపుడు మదనాభిరామనృపాగ్రగణ్యుఁ
డతుల మైనట్టిశుభదినమందు హితుల
బాంధవుల మంత్రిహితులనుఁ బండితులను
గవుల రావించి బిల్హణకవినిఁ బిలిచి. 142

క. తనకూర్మితనయ నధిపతి
తనరఁగ రావింప వెంటఁ దవిలి సఖాళుల్
గని యామోదమునను రా
సనయుంబున వచ్చి పటముచాటున నిలిచెన్. 143

వ. అప్పుడు పురోహితులు పుణ్యాహవాచనంబు లాచరించిన దద
నంతరంబ. 144

తే. మొదలవిఘ్నేశ్వరుని వాణిఁ బూజచేసి
బాలరామాయణమునను బద్య మొకటి
నర్థయుక్తత నారంభమర్థిఁ గఱపి
ప్రేమఁ జెప్పంగఁ దొడఁగె నాబిల్హణుండు. 145

వ. అప్పు డప్పాడమిత్రేఁడు సమస్తవిద్వజ్జనభూసురాదిబాంధవులకు భోజనంబులు గావించి మణిమయ భూషణవస్త్ర మాల్యాను లేపనతాంబూలాదికృత్యంబులం బరితృప్తులం జేసి మఱియును.

మ. జననాథాగ్రణిపుత్త్రికిం గవికి నిష్టం బొప్పఁగా నిత్యభో
జనతాంబూలము లంచితాంబరములున్ శయ్యాసనస్రక్సులే
పనముల్ తక్కువగాకయుండ నమరింపన్ బిల్హణాఖ్యుండు జ
వ్వనికిం గావ్యము లాదిసేసి కఱపింపన్ సాఁగె నానాఁటికిన్.

క. సరసాలంకారమనో
హారకావ్యము లర్థయుక్తిఁ జెలువొప్పం
బరఁగ సుశబ్దవిచారము
వరసాహిత్యంబుఁ దేటపడఁగాఁ దెల్పెన్. 148

తే. జగతిజనములు మెచ్చి యాశ్చర్య మొంద
లలితముగ బిల్హణాఖ్యునివలన సకల
విద్యలు గ్రహించి జలధరవేణి యొప్పె
నంబు ప్రింగినత స్తంభోహాంబుకరణి. 149

సీ. వివిధభావవిశేషనవరసంబులయందుఁ
బ్రీతి నలంకారభేదములను
ఛందోవిభేదలక్షణముల సరనాట
కప్రక్రియల మహాకావ్యములను
గామప్రదము లగుకామశాస్త్రములందు
జ్యోతిషశాస్త్ర సంగీతశాస్త్ర
ముల నభినయకళాకలితమార్గములందు
గణితతత్త్వమరకాండములను

తే. ప్రౌఢ యై మించి శ్లోకార్థభావ మెఱిఁగి
సంస్కృతాఖ్యైకభాషాదిచతుర యగుచు
హితము మీఱఁ గవిత్వ మూహింపఁ దొడఁగె
యామినీపూర్ణతిలక వాగతిశయమున. 150

చక్రబంధము.

శా. ధన్యాసింహాభచంద్రకీర్తివరవిద్యాపణ్డితార్యక్రమా
గణ్యాగర్వధనంజయాశివదముక్తాకృత్స్నిగంకప్రభా
జన్యారాజితభూరిశాత్రవకుభృజ్జాతిప్రభావిక్రమా
మాన్యారాధనత్యాగభోగజయధామా నవ్యభాగోత్తమా.

మాలిని. కాండ భూభవాసితాంశుకాండ భూభవాదిహా
ట్కాండ భూభవాబ్జసుప్రకాండ కాండ భూనురు
త్కాండ భూభవాపగోర్క్రికాంట తుండిరాట్సుధా
కాండ పాండుభావిభాస్వఖండకీర్తిరుంటలా. 152

గద్యము. ఇది సీతారామచరణసేవాప్రభావసంపాదితకవితావిచి
త్ర కాశ్యపసగోత్ర పవిత్ర శ్రీమ త్పిండిపెద్ది కృష్ణస్వామి
ప్రణీతం బయినబిల్హణోపాఖ్యానం బనుమహాప్రబంధంబు
నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

బిల్హణీయము.

ద్వితీయాశ్వాసము.

మానిత వరరఘుకుల
సోమా సోమాంతరంగ సురుచిరభవనో
ద్దామ విలాసయశోవర
సీమా మహనీయనామ! సీతారామా. 1

వ. అవధరింపుము తదనంతరంబ. 2

వసంతకాలవర్ణనము.

చ. అలరె వసంతకాలము పురాంతికసీమ వనాంతపుష్పస
మ్మిళితమరందపానభరమేదురమత్తమధువ్రతాంగనా
కలమృదుగానలోల మతికాంతరసాలవిశాలపల్లవో
జ్జ్వలపికనాదసంచలితచారువియుక్తజనానుఖేల మై. 3

చ. అల మధుమాసవేళ జలజాయతనేత్రలు క్రీడ సల్పుచోఁ
గొలఁకులపజ్జఁ జేరి నవకోమలకాంచనపుష్పజాలముల్
హాలహాలికర గ్రహింపఁగ సదాళులుసీయనికోసి యేఁగెభూ
తలమునఁగాంచనాపహృతిఁదల్పరుగాసుమనఃప్రవర్తనుల్.

చ. చెలఁగు వసంతభూరమణశేఖరుఁ డోలి మహావనీస్థలిం
గలయఁగ నేలి పైకమెసఁగందగఁ గైకొని ముద్రఁ బెట్టుచో
వలనుగ హేమరాశి మధుపాయికిఁ జూపక వైరిజోతులన్
మలయుహారించుమిత్త్రవసుమంతునిఁగానొనరించెనాఢ్యుఁడై.

మ. కమలామోదముసంఘటించిశుకవాక్యంబర్థినాలించి యా
సుమనఃకాండము లెల్లబోధముఁ గనన్ శోభిల్లఁగాఁ జేసి ని
త్యమహాభూతిఁ బలాశభేదనకళావ్యాపారియై మాధవుం
డుమహింగౌరవజాతినేపడఁచియుండున్ సద్ద్విజుల్మెచ్చఁగన్. 6

చ. మనసిజచోరకుండు తఱిమాటున ప్రాఁజిగురాకుబాకు చే
కొనిమొయిడాఁచివేగఁ దమిగొల్పి శశింబయిఁ గాఫువెట్టి తా
నెనయఁగ ధైర్యభిత్తిఁ బెకలిం చెలగాడ్పునుమచ్చుఁజల్లి చ
య్యన హరియించి మించెఁ బ్రమదాంచితమానధనంబులెంత
[యున్. 7

చ. మరుఁ డనుసోమయాజి వనమధ్యమునందు ద్విజాళిమంత్ర
ముల్, కరముఁ బఠింపఁగా శిఖి ప్రకాశిలఁగాంచి మరుద్గణం
బు ల, న్వరుస భజించి రాజునకవార్యశుభోన్నతిఁ జెందఁ జే
సె నో, పరమమతిన్ వియుక్తపశుబంధము మాధవుఁ బ్రీతి
[సేయుచున్. 8

సీ. మాకందములనీడ మాకందములు చూడఁ
జేకొమ్మ యోకొమ్మ చిగురుఁగొమ్మ
గోరంట డాయవే గోరంట రాయవే
యీచాయ నేచాయ నింపుఁజేయఁ
దిలకంబు మానినీతిలకంబ పూని నీ
చేయూన నీయూన చెలఁగుఁ గాన

పున్నాగముల క్రిందఁ బున్నాగములఁ జెంద
నాసొంపు రతిపెంపు నందగింపు
తే. నిట్లు ప్రమదలు సఖులతో నెనసి మససి
జాతదీపితహృదయ లై సంతసమున
సరసవనకేళికామహోత్సవము లలర
వెలయుచుందురు మధుమాసవేళలందు. 9

సీ. ఘనరసాలంబుఁ గైకొనియెఁ గోకిలవాణి
పదరి పోఁ బోకువే పల్లవోష్ఠి
యనుపమసరసిఁ దా నాఁగెఁ జక్రస్తని
మే లని కదియకే మీననేత్రి
చిగురించుబలుకొమ్మఁ జెందెఁ గుంజరయాన
చేరఁ జూడకువె రంభోరుయుగళి
కదళికాతరు వందెఁ గర్పూరవరగంధి
కూడకే లికుచవక్షోజకుంభ
తే. యనుచు నొకబోటి యదలింప నతివ గొనద
రామలార చంద్రాస్యలార హరిమధ్య
లార సురభిళనిశ్వాసలార పలుకు
మానుఁ దపియించు దిగులొందు మాయుననియు. 10

సీ. బింబోష్ఠి చిలుకలఁ బిలిచి ముద్దాడంగ
సాంకవగంధి మెచ్చకయుఁ గసరె
జలరుహాచరణ హంసల గారవింపంగ
ఘనవేణి రొప్పుచుఁ గడకు నొత్తెఁ
గుసుమాంగి యళులఁ జేకొని తేనె లియ్యంగఁ
గాంచననాసితప్పించి తఱిమెఁ

గిసలయపాణి కోకిలములఁ బలికింప
రామాభిరామ యాూరకయ యనిపెఁ
తే. బలుకులను యానముల ముంగురులను గీత
ములను లేఁదోఁట నరయుచు వెలఁదు లిట్లు
మగనిబలములఁ గొంకఱు నగులు గొలుపఁ
గొంద అవి చూచి నిరసింతు రంద మలర. 11

వ. మఱియును. 12

సీ. కలికి చిల్కలకొల్కి ఫలములఁ గోయవే
కోకిలవాణి చిగుళ్లు దేవె
దీటుగా నలివేణి తేనియల్ గూర్పవే
పావనచరిత పుష్పములు దేవె
కలహంసగమన మేల్ జల్లము లానించవే
చంద్రానన సుధారసంబుఁ దేవె
పాటలాధర వేగ వీటి ఘటింపవే
భర్గోపమాంగి దీపంబు దేవె
తే. యనుచుఁ దమలోనఁ జెలులు సయ్యాటములను
సరసవనకేళికామహోత్సవము మెఱసి
యసమశరదేవుఁ బూజింతు రంద మలర
సారమధువేళఁ గాసారతీరములను. 13

తే. ప్రకటితాగమవాసనాప్రథితము లయి
విమలకాసారగౌరవవిభవ మంది
లలిత మైనవసంతకాలమునఁ గాన
నములు చెలువొందు నాకాననములకరణి. 14

మ. సకియా కొమ్మలు పల్లవావళులతో సయ్యాటముల్ సల్పహా
లికుచంబుల్ ఫలసంగతిన్ వెలయునాలీలాగతుల్ గంటె వే
సకియా కొమ్మలు పల్లవావళులతో సయ్యాటముల్ సల్పహా
లికుచంబుల్ఫలసంగతిన్వెలయుట ల్చిత్రంబె యూహింపఁగన్.

ఉ. రాగముతో సదాళి తనరం బొదిసేయఁగ నీలతాంగి పు
న్నాగముఁ గౌఁగిలించి సుమనస్స్థితినున్నది చూడుమన్న హా
రాగముతో సదాళి తనరం బొదిసేయఁగ నీలతాంగి పు
న్నాగముఁ గౌఁగిలించి సుమనస్స్థితి నుండుట చిత్రమే చెలీ.

సీ. చిగురాకు లవి యేల చీల్చెదరే వన
        ప్రియచయాశాప్తి హరింప రాదు
బిసకాండముల నేల విఱిచెదరే హంస
        జీవనచ్ఛేదంబుఁ జేయ రాదు
మకరందముల నేల మాపెదరే సదా
        ళినిరాకరణవృత్తిఁ బెనుప రాదు
కువలయంబుల నేలఁ గూల్చెదరే ద్విజ
        రాజసంప్రీతి నార్పంగ రాదు
తే. అనుచుఁ గొందఱు సుందరు లంద మలర
వనుల సరసులఁ గ్రీడించు చనుదినంబు
సరసవాక్ప్రౌఢిఁ జూపుచుఁ జతుర లగుచు
వెలయు చుందురు మధుమాసవేళలందు. 17

వ. మఱియు నవ్వసంతసమయంబునం గాంత లింతిం తనరాని వంతసంబుల సంతతతంతన్యమానతరుసంతానవనితాంతకాంతంబు లగులతాంతంబుల నిరంతరపరిమళవంతంబు లగుట బంతులు గొను తేఁటులరంతులకు నలంతిఁ గొనుచింతల

నత్యంత సుమరసదంతురాంతరంబు లగుకనకవనాంతరంబుల కరిగి తదంతరంబుల వంతులు మీఱి సేవంతులు గోయుచుఁ బూబంతులు గట్టుచు నెంతయు వింత లగు కంతునిచికిలికుంతంబు లన నంతు కెక్కు శశికాంతరుచుల వింతఁగొనిదొంతర లగుకలికాసంతతుల కాంతిమంతంబులై ప్రాంతంబుల నలరువాసంతికాదంతనిశాంతంబుల మంతనంబులు మెఱయ రతికాంత విజయోదంతంబు లగుపంతంబు లాడుచుఁ గొంతదడవు తోడి యింతులఁ గికురింపుచు, నిగనిగనిపగడములవగఁ దెగడునొగరు తొగరు పొగరుచిగురులఁ గేరక నధరముల కెగిరి పగ గొను మగకోయిలల తెగతెగలు నెగు లెగయ నగపడక బుగులు బుగులుకొని మొగముల సొగసుఁజిఱునగవులఁ దగ వగునే యనుచుఁ దగుల మిగుల నొగిలి సగ మగుచుఁ బులుఁగులకు సరిఁ గనుపడ మగిడి సరిగపనిజిలుఁగుసగరపుఱయికలు బిగివగుల నిగిడి పొంకంబు లగుబింకపుఁజన్నుల నెలవంకల నింకక వెడలి యకలంకలోహితాంకురంబు లగు సంకుచిత సంకుమదకుంకుమపంకంబులు జాఱఁ బంకజరసంబులు దోలంకుకొలంకులఁ దేనియవంకల నిరువంకల నలంకరించులంక లగుకంకేళివనాంగణవిటంకంబుల మీనాంకధనుష్టంకారశంకాకరంబులై నుంకెడలినగోరువంక పల్కులకుఁ గొంకుచు జంకెనచూపు లకలంకరత్నాంకితతాటంకరుచులతో లంకెలు గొనఁ గింకరీజన సంఘాతంబులవంకలఁ దలంక నిలుపుచు, నందంద యరవింద గంధ తుందిల మందానిలసందోహంబులఁ గందళితకుందచందనమందారబృందాన్వితంబులై కురువిందమణిసందీపితంబు

లగు కెందలిరుచెందురకావిచందువల నొందిమకరందబిందు
బృందంబులఁబొందునఁ జెందునందంపుగురివెందపందిరులయం
దు నానందంపుఁజిందులుగొనునిందిందిరసందోహంబులసందడు
లేచి క్రందుకొన డెందంబులు కొందలపడ నిందిరకు మంది
రంబు లగు కెందమ్ములకందువలకుఁ బందెమ్ములు సలుచుచు
నందఱు బిఱుఁదుల డిందఁ గొందఱు ముందఱ నరిగి యిం
దిందిరముఖరితాళిందమ్ములగుకందర్పవిజయమాకందమ్ముల క్రిం
దఁ బిఱుందులు చలింప నందియలు మొరయఁ కుందనంపుసం
దిబొందియలు చందోయి నొరయఁ జిందులుద్రొక్కుచుఁ గం
దుక కేళిం దేలుచు నిట్లు విహరింపుచుండ ఫలపరిపాకసౌభా
గ్యసంపన్న శుకసంభాషణంబై భాగవతంబుకరణి, వసుమతీ
జాతాభిరామంబై రామాయణంబుపగిది, నారూఢహారికు
మారబాణాసనంబై భారతంబువైఖరి, నామోదితసుమనోవిస
రంబై యింద్రనగరంబుబాగున, స్నేహీంభూతగంధవాహాంబై
ధనంజయ నివాసంబుపోలికఁ, జక్రాంగపాళికాసరస్ఫురితంబై
దండధరునిలయంబుభాతి, భాసితపలాశంబై నైరృతినిశాం
తంబుచందంబున, ననుగతరసవిలసితంబై వరుణమందిరంబు
రీతి, సముదితగంధబంధురంబై పవనునిభవనంబుకైవడి, విలసి
తకుందంబై రాజరాజనికేతనంబుచాడ్పునఁ, గందళితమహాప
ద్మాభిశోభితంబై కైలాసంబుతీరున, జాతిరహితంబై యభేద
బ్రహ్మంబుచెలువున, నఖిలద్విజసూక్తిగ్రాహ్యంబై మాధవుని
యందంబున, శుకముఖవనప్రియచయంబులకు నిష్టఫలంబు

లాసంగుచు సకలవిధకుసుమాకరంబై, కుసుమాకరం బొప్పు
చున్న సమయంబున. 18

సూర్యాస్తమయవర్ణనము.

సీ. కరినాథుఁ బట్టున క్రంబుపై విడిచిన
సరసిజాక్షునిచేతిచక్ర మనఁగ
వరుణదిక్సుదతికి వాసవుఁ డనురక్తిఁ
బంపిన కెంబువ్వుబంతి యనఁగ
నపరశైలాంతహర్మ్యాగ్రజాలాంతరా
ర్పితమహాదర్పణబింబ మనఁగ
భువనాధిపతినిజపురమందు బిరుదుగా
వల నొప్పు నెత్తినధ్వజ మనంగ
నభ్రసుందరి సుగుణరత్నాకరునకు
మేలు గలుగంగ బలురతనాలు గూర్చి
పట్టి త్రిప్పెడియారతిపళ్లె మనఁగఁ
గమలమిత్త్రుఁడు చరమభాగమున నొప్పె. 19

మ. ఎనయఁ సత్ప్రతియంతరీపమునను౦ డేతెంచి యే మెంచునో
యనుశంకం గడుభీతిచే ఖరకరుం డబ్ధిం బ్రవేశించెనో
యన నస్తాలయవాటికిం జనియె నుష్ణాంశుండు తత్పీడ నా
య్యానఁ దప్పెం గద యంచు నక్కువలయం బానందమున్ [జెందఁగన్.

ఉ. వారణదిగ్వధూటి నిజవాటికిఁ బ్రేమ నినుండు రాఁగఁ దా
భూరిముదంబునం బొదలి భూరిమణీగణభూషణాలికిం

పారెడుపట్టుచీర మెయి నంట ఘటించి కుచద్వయంబునన్
గూరిమికుంకుమంబులఁ దెవోయనఁ సాంధ్యముదోఁచె నయ్యె[డన్.

క. ఇనుఁ డరిగె ననుచు సమయాం
గన నీలపటంబుఁ దాల్చి గలయాశల మే
కొనియెడుఁ జారిణికై వడి
ననఁ జీకటి పుడమిఁ జెలగె నతిబహుళం బై. 22

చ. అపరఘటికామణికి నై యతిమోహముఁ జెంది రాజు చో
క్కపుసిరి గల్గుమంత్రఘుటికాతతి విచ్చినపూలుఁ గొన్ని
యం, దఘఁ గపురంపుఁబూసలు ముదంబున పశ్యత్రఁ గూర్పఁ
బంచెనా, నపుడు సరోజజాండమున నంతటఁ బారులు దీరెఁ
[దారకల్.

చ. మరుఁ డనుభూమిపాలునకు మాపటివేళల దిక్పురంధ్రులున్
విరులును లాజలుం గలిపి వేడుక సేసలు సల్లిరో యనన్
సరవినభగ్రప్రదేశ మనుసౌధమునం బొనరించుదివ్యసుం
దరతరవజ్రపాళిక లనం దగెఁ జుక్కలు బిక్కటిల్లఁగన్. 24

చంద్రోదయవర్ణనము.

మ. కుముదంబుల్ వికసింపఁ గోకములు సంకోచింపఁ గామిప్రజా
లిమనంబుల్ దిలకింప నద్దెసలుఁ దెల్వొంజెంది రాణింప న
క్కమలంబుల్ ముకుళింప వెన్నెలలు వేడ్కన్మింటసూచింపసం
తమసంబున్నశియింపఁ జిత్తినులచిత్తంబుల్ విజృంభింపఁగన్.

చ. తొలిదెస కెంపునొంద నయుతుల్బయమందఁ బయోధిపొంగఁ
ద, మ్ములుమొగుడంగఁ గల్వలు ప్రమోదమునింప నరు
ల్మలింప మి, న్వేలయఁ దమిస్రముం బొలియ వెన్నెలపుల్గు

లుఁ జేర మారుఁ డ, గ్గలయి మీఱఁ జందురుఁడు గాం
తుల జల్లుచుఁ దోఁచె నెంతయున్. 26

తే. మదనుఁ డిగురాకుతూపులు పదనువెట్టు
కళలు దేఱెడుశాణచక్రం బనంగఁ
దామసీసతికర్ణావతంస మనఁగ
నుదయగిరిఁ జంద్రమండలం బుదిత మయ్యె. 27

యామినీపూర్ణతిలక యుద్యానంబున విహరించుట.

వ. ఆసమయంబున యామినీపూర్ణతిలక యనుగతసఖీతిలకయై ప్రొద్దు వోక నిదురరాక లేచి కేల్సాచి నద్దాసలం జూచి దండ నుండునొక్కవేదండయానపైఁ గైదండ యిడి మందగమనంబున బృందారకసుందరీసందోహమునడుమఁ గడు నెడవై నందనవనంబునకుం దరలుపూర్ణచంద్రవదనచందంబున నందంబై యుద్యానవనసమీక్షణోద్యోగయై చని చని యచ్చట నచ్చపుఁబచ్చరాలమెచ్చగుతిన్నెల వెన్నెలపొడలు గడలుకొనఁ జివురుజొంపంబులసొంపొందినమాకందంబులచెంతఁ గొంతసేపు విశ్రమించి తదాశ్రితవనితాజనతాకల్పిత ఫలకుసుమాద్యుపధానంబుల మార్గంబు నొంది యువ్వలఁ జని జవ్వనులం బిలుచుచు నవ్వలిఁ గలయం దిరుగుచు మంజుతరకుంజంబు లరయుచు నంబుయంత్రంబులఁ జూచుచు పాదులు గట్టి బోదులు చేసిన మల్లికావల్లికాదుల నవలోకింపుచు నింపులు మెఱయ సంపెగలు గోయుచు సొంపు సంపాదింప సాలంబుల లోలంబు లగుశిఫాజాలంబుల సయ్యాటంబులనొయ్యనొయ్యన

నుయ్యాల లూగుచు, బాగుమీఱినవికటతటినీతటనివసిత సికతాతలంబులఁ గప్పురగంధులతోడ నొప్పుగఁ గప్పురంపుఁ దిప్పలమొగిప్పులు గప్పి వెన్నెలకుప్ప లాడుచు దప్పినఁ జప్పటు లప్పళింపుచు నొకకొకరిం గికురింపుచు నాటలఁ బాటలఁ బూఁదోటల నిట్లు విహరింపుచు. 28

రగడ. అలివేణిరో ఘన కామోదంబులు
గలయుగఁ జేరుదుఁ గలనాదంబులు
పెంపు దలిర్పఁగఁ బికవాదంబులు
గుంపులుగొని పల్కుచుఁ గీరంబులు
జాలగు తేఁటులఝుంకారంబులు
నొలిగ శారీహుంకారంబులు
పరగఁగ నొప్పుసుపాటీరంబులు
మెఱయుచు నుండెడు మేటీరంబులు
వడరు నెపుడుఁ గుసుమాసారంబులు
గడువడిఁ బోకురె కాసారంబులు
గలిగినచోటికిఁ గదలుఁడి తావులు
గలిగినఁ జాలును గపురపుదీవులు
చూడరె యెంతో సొంపై యున్నది
పోడిమిఁ జెప్పఁగ మునుపే కన్నది
కంటే సొక్కున్న నాదా వాటికి
నంటివె పోదఁగ యూనవనవాటికి
పద వే పోదము పదుగుర మిప్పుడు
పదరక పోవలె బలుకాల్ చప్పుడు

వినిన బెగడి పోవే రాయంచలు
పనివడి నే ర్పేర్పడగాఁ జంచులు
చాటుఁ జేసికొని చనరే యింతులు
మాటలాడకురె మఱి మీరంతులు
ఎక్కడ వచ్చిన నేమన మీరలు
అక్కరొ వింటివె యారి మీవారలు
సేయఁగ నన్ననఁ జెలువే నీకును
బోయెద నుండవె పొలఁతిరొ నాకును
బని యేమున్నది పలుకే మంచిది
మనలేనా నీమాటలసం చిది
తేటగ మన మీ తేనియవంకలు
దాఁటఁగఁ దరమే తెల పున శంకలు
మానరె చూచిన మంచిది వెన్నెల
కానికాని మఱి కపురపుఁదిన్నెలఁ
దరువులనీడల దాఁగిలిమూఁతలు
పరఁగ నాడుదము పదుగురునాతులు
రాశీ నే సీరమణిని ముట్టితిఁ
గోరికి మీఱఁగఁ గొమ్మనుఁ బట్టితి
బంతు లాడుదము వంతులు గట్టుక
చెంతకు రమ్మా చెలిఁ జేపట్టుక
పువ్వులుఁ గోయుద మివ్వనితావుల
దవ్వా పోదము తనరెడుతావుల
కిమ్మై యున్నవి యివిగో పువ్వులు

నీమహీ రాలిన వేఱరె పువ్వులు
గాఢిగ వెన్నెల గాయఁగ దరువుల
నీడలఁ బాడ వెన్నెల లీయిరువుల
కేతెంతము మఱి యిందఱు వేడుక
నాతత కేళుల నందఱుఁ గూడుక
నాడుచుఁ బాడుచు నతివలు ఘనముగ
వేడుక చేసిరి వెలఁదిని ధనముగ. 29

క. అం దలసి సొలసి రాజపు
రందరకన్యాలలామ రమణులు వేఁ్కం
జెంది యుపచారములు సే
యం దగ శయనించె సమాస్కృతాంచితశయ్యన్. 30

తే. అట్లు శయనించి కూరుకు నంది యంద
నంతలో లేచి వివశాత్మ యై కలంగి
తెలిసి కనుమూసి క్రమ్మరఁ దెలివిఁ గాంచి
కాంచి దిక్కులఁ జెలులను గాంచి కాంచి. 31

తే. మగిడి శయనించి మఱి లేచి మై విదర్చి
మదినిఁ దలపోసి తలపోసి మరునిగాసి
కిని భరింపఁగ లేక మాగ్నైనయఁ జిక్కి
పల్క నేరక యున్న నప్పడఁతు లెల్ల. 32

క. ఇది యేమివింత యిచ్చట
నిదురించెను లేచి లేచి నెఱి మనములఁ జూ
డదు మాటలాడ దెంతయు
నిది యేమో తెలియనేరమే మంద మహో. 33

వ. అని యిట్లు తమలోఁ దాము వితర్కించి చుట్టుముట్టి రాపట్టి
నట్టట్టుఁ బట్టి యట్టె దాని మొగంబుఁ గనుఁగొని యొక్కసఖి
యి ట్లనియె. 34

క. ఓయమ్మ యేమి యిది నీ
కీయెడ మముఁ జూచి పల్కవేమీ యిపుడున్
డాయవు కారణ మేమీ
పాయనిదయతోడఁ జూచి పల్కుము తన్వీ. 35

చ. అన విని చాలఁ దెప్పిరిలి యాసఖిఁ గన్గొని పల్కె నో సఖీ
విను మొకవింత యేను భువిన్ వచియించెద నైనఁ జెప్పెదన్
వనిఁ జరియించి యిచ్చటికి వచ్చి ముదంబునఁ బువ్వుసెజ్జ నిం
పునశయనించియుండుతఱిఁ బొందుగఁ గూర్కెడినంతలోపలన్.

చ. ఒకకలఁ గంటిఁ గంటి ఘనునొక్కని చక్కరవింటివానిపో
లికిఁ దనరారువాని నసులీమసకాంతుల నొప్పువాని సం
వికసితసారసాక్షు మఱి విన్నది గన్నది గాన మెప్పుడో
సకి యిట వచ్చి నా సరస జాణతనమ్మున నుండె నుండినన్. 37

ఉ. నేనును వానిపై రడుగ నేరక మారకఠోరకార్ముక
జ్యానినదంబు సోఁకి తమినంది చెవుడ్పడి చూచుచుండ వాఁ
డూనినప్రేమ దివ్యఫల మొక్కటియిచ్చి యదృశ్యుఁడయ్యెఁ జం
ద్రాననచంద్రుఁ డజ్జలధరాంతర మొందినరీతి నంతటన్. 38

ఉ. తత్తరపాటుఁ జెంది నుది తల్లడిలంగను మేలుకొంటి నా
చిత్తజసన్నిభాంగుఁ డెటఁ జెందెనో నన్నిటఁ గ్రూరుఁడై న యూ
చిత్తజుబారినిం బడఁగఁ జేసె నిఁకం దమిఁ దాళఁ జాల నే
నిత్తఱిఁ బల్కవమ్మ దయ నిందుల కేమియొనర్తు భామినీ. 39

వ. అనిన శుకవాణి యి ట్లనియె. 40

ఉ. ఈకల మంచిదమ్మ మది నిందుకు సంశయ మొందకమ్మ యా
శ్రీకరగాత్రుదర్శనము చేకురునమ్మ శుభావహంబు సు
శ్రీకర మైనపంటు సుతసిద్ధియు నౌఁ గదవమ్మ మేలు మే
లీకల మాకు సమ్మదము హెచ్చెఁ గదమ్మ సుధాకరాననా. 41

వ. అని యిట్లు పలుకుచున్నసమయంబున. 42

సీ. మలయాగముల జాతి వలయాగములఁ దూఱి
కలయాపగలఁ జేరి పొలుపు మీఱి
ఘనసారసము లొంది ఘనసారములఁ జెంది
ఘనసారఁ జెలువంది తనువుఁ బొంది
మల్లికానవహేమవల్లికాసుమనోమ
తల్లికాయుతసీమ నల్లికఁ గని
కేళికారతిలోల బాలికాసుకపోల
పాలికాసవలీల మేలుఁ గాంచి

తే. శారికాకీరపరభృతచంచరీక
కలితకలకలనినదసంకలితచలిత
విరహిజనమానసాంభోజవిధి యగుచుఁ
గలయ నేతెంచె శీతలగంధవహుఁడు. 43

వ. అట్టిసమయంబున. 44

శా. రాకాశీతమయూఖజాలములు మేరల్ మీఱి మై నిండ ను
ద్రేకాంభోజశరాశుగావళులు లోఁ ద్రిప్పారఁ బాటీరశై
లైకాంచత్పవనంబు పై పయిఁ గదుర్ హెచ్చవిజృంభణము
కాఁకం జెంది సహింపఁజాలక తమింగాసిల్లి మూర్ఛిల్లినన్. 45

వ. అచ్చటనున్న సఖ్యాళీసందోహంబు హాహాకారంబు లొందె. 46

ఉ. ఇవ్వని కేలవచ్చితిమి యిందఱమున్ గుమిగూడి వచ్చి యీ
పువ్వులతోఁట నేలసారఁ బూనితి మిప్పుడు పూని యిచ్చటం

గ్రొవ్వున నేల నిల్చితిమి గొబ్బునఁ బోక యటంచు మిం
చుబోం, డ్లవ్వనజాక్షిఁ జూచుచును హా యనుచుఁ మది
[సంభ్రమించుచున్. 47

చ. కలగనువారలుం గలరు కల్గిన నీకలవంటి దెక్కడం
గలుగును గల్గె నివ్విధము గాసిలుచుండెడికాంత యెక్కడం
గలరు వధూటులారయఁ గార్యము మీఁద వచింపరమ్మయీ
చెలి నిట నుంచఁగాఁ దగదు చేయుఁడు నింటికి వేగ బోవఁగన్.

వ. అని యిట్లుచింతించుచుండఁగా శైత్యోపచారంబులు సలిపి సేద దేర్చి
యారాజపుత్రిని దోడ్కొని పోయిరయ్యాలోన. 49

బిల్హణుఁడు చంద్రుని వర్ణించుట.

సీ. సాంధ్యకృత్యములెల్లఁ జలిపి యిష్టంబైన
యీశ్వరునకు నమస్కృతు లొనర్చి
భుజియించి తావులఁ బోలు పైనచందన
మలఁది పువ్వులు దాల్చి హారరాజి
ధరియించి వలువలు ధరియించి తాంబూల
మును జేయుచును వచ్చి మోఁక మంది
శయ్యాతలంబున శయనించి చంద్రునిఁ
బరికించి వీక్షించి భావ మలర

తే. నింపుమొయి బిల్హణుండు వర్ణింపఁ దొడఁగె
నిదియు విరహిణులకుఁ జూడ మదనతాప
మొదఁ బొడగుఁ జేయుచి తనం బెన్న మఱియు
మరునకు బలంబు వరచంద్రమండలంబు. 50

వ. అని మఱియు నిట్లనియె. 51

చ. కలువల నిద్ర లేపి రతికాంతునిమాంద్యము వాపి పుష్కర
స్థలిఁ దిమిరంబుఁ జోపి రతిఁ జాలనిబాలల నూఁపి దేవతా
వలి కమృతంబుఁ జేఁపి యలవాసవదిక్సతికుండలంబు నై
కలువలతేనిమండలము కాంతిలుచున్న దితూర్పుకొండపై. 52

చ. ఇది గగనంబుగాదు నుతియింప సుధానవరాశిగాని మేల్
వదలనితారకానిచయపంక్తులుగా వివి ఫేనఖండముల్
గుదురుగఁ జుట్టుకొన్న వరకుండలి గా కిది చంద్రబింబమా
యిదియునుజిహ్నగాదు పవళించినవిష్ణుఁడుగానిచూడఁగన్.53

చ. అరయ నభస్తలం బనెడియందపుగందపుసానపై రుచిం
బరఁగినచంద్రబింబ మను బాగగుచందనరాశి పైపయిన్
నెఱయఁగ వాసనార్థముయి నించినకస్తురిఁ బోలి యొప్పె శ్రీ
కరముగ నీకళంక మనఁగా నను వై విలసిల్లు నెంతయున్. 54

చ. అరయఁగ జంద్ర నీయుదరసుందలినప్పు నటంబటంచుఁ జా
మరమృగమంచుఁబల్కుదురుమానుగఁ గొన్దఱు నేవచించెదం
గరిగమనాధరస్థలులఁ గమ్మఁదనంబు ఘటింప ధాత నిన్నొ
రసి సుధారసంబుఁ గొనెనో యదిజాలమునాఁటనుండియున్. 55

చ. జలనిధిపంకమంచు మహిఛాయయుఁ జిహ్నము లేడిపిల్లకం
దళితసురేంద్రనీలమణిధాము మటంచు వచింతు రంద ఱీ
కలువలతేనియందుఁ గళకందును నే ననుకొందు రాత్రియం
దలవడ మ్రింగినట్టితమ మంతరసంస్థ మటంచు నెంతయున్.56

ఉ. చందురుఁ డన్మృగాధిపతి శౌర్యవిజృంభణవృత్తిఁ బూని పౌ
రందరదిగ్ధరేంద్రకుహారంబుననుండి రుచుల్ సెలంగఁగా
మందల కేఁగుదెంచుచుఁ దమఃకరికుంభము స్వాంశురేఖికా
బృందనఖంబులం జిదుమువీడినముత్యము లయ్యెఁ దారకల్.57

సీ. ఈకళానిధివల్లనే కదా దిక్కుది
క్కులవారెల్లనుఁ దెలివిఁ గనుట
యీనసుఖునివల్లనే కదా విబుధులు
కోరికల్ దీఱంగఁ గుడుపుఁ గనుట
యీమహావిష్ణువల్లనే కదా సభ్యు లె
న్నఁగ నిశావరులెల్లఁ దిగులు గనుట
యీసత్ప్రభునివల్లనే కదా మోదించి
కువలయం బెచ్చుగాఁ గూర్మి గనుట
తే. యవుర! యీరాజుమహిమ యేమనఁగ వచ్చుఁ
దమము వారించి యమలసంతతి నడంచి
యన్యరతి డించి హరిపద మాశ్రయించి
యుదయగిరిదుర్గముననుండి యొప్పుచుండె. 58

ఉ. ఈయుదయాద్రి రాజశిగిరీశ్వర మీసితభానుఁ డెన్న దా
తాయణి నేలుశంకరుఁడు కప్పుగళచ్ఛవి దాపుచుక్కవై
నాయకమూర్తి యీప్రమథనాకులుదక్కినచుక్కలుఁ మహా
శ్రేయమొసంగు స్వప్రరుచిఁ జెందిభజించుని యోగిపాళికిన్.

సీ. ద్విజరా జటంచు భావించుటయేకాని
రూఢిగా దోషాకరుండు వీఁడు
సన్మార్గగతుఁ డంచు జనులు పల్కుటెకాని
దండి మీఱినని శాటుండు వీఁడు
నమృతకరుం డంచు నాఖ్యామాత్రమెకాని
చర్చింపఁగా విషజనుఁడు వీఁడు
కువలయప్రియుఁ డంచుఁ గోరి సెప్పుటెకాని
పాడి దప్పినచక్రవైరి వీఁడు

తే. తమము వారించురా జను క్రమమె కాని
యేపు మీఱంగ నారుల నేఁచు వీఁడు
ననుచుఁ గలటలు దూషింతు రనుచు జనుల
త్రోవ రా వెఱచితొ నీవు తోయజారి. 60

క. సురల తెరవు నో సాగితి
వరయఁగ సత్పతివదే నిశాటుఁడవా నీ
కిర వొందఁగ విధునామము
హరి హరి తలపంగఁ జెల్లునా కమలారీ. 61

క. కమలంబున జననం బయి
కమలాసనుఁ డనఁగఁ బరఁగి ఖరకరమతిచే
దమియింతురే వియోగుల
క్రమమున నావిడిచి మలినగర్భుం డందున్. 62

చ. హరి కబళించుటల్ హరునకంబకమౌటఁ దమిస్రయందుఁ దే
జరిలుట నీటఁబుట్టుటను ఛాయలుగాంచుట మేను బెంచుటల్
ధరణిధరంబు లెక్కుటను దగ్గుట మిన్నులుముట్టి వచ్చుటల్
గరకరిఁ జాంధకోటులను గాల్చుట నగ్నివి సిద్ధమే శశీ. 63

సీ. ఓరి మాయను రేలపోసికొనెదవురా
తోరంపునీమేను దొంగిపోను
జెలఁగి రావేల చేసెదవురా ఖేచర
పాళి నీకండలు పంచుక తిన
నీలీల మము గాసి యేల వెట్టెదవురా
పర్వంబులను నిన్నుఁ బాము గఱవఁ
గ్రోధించి మ మ్మింత వేధించ నేలరా
కాలారి విసరి ని న్నేలఁ గొట్ట

తే. ననుచుఁ బాంథులు నిందింతు రందువలన
లలిఁ బ్రవేశించెనో యీకళంక మొకటి
గాకయుండిన శుచిమూర్తిఁ గాంచు నీకు
మలినతావృత్తి గలుగునే జలజవైరి. 64

సీ. పొంచి యెంతయుఁ దోడఁబుట్టినదానిల్లు
కంపవెట్టిన మహాఖలుఁడు వీఁడు
చలపట్టి వెస నిశాచరవృత్తిని సదాళి
తేజంబు లడఁచు నిందితుఁడు వీఁడు
కలఁగి ఘోషింపఁగాఁ గన్నతండ్రినిఁ బట్టి
భంగపెట్టిన ఘోరపాపి వీఁడు
మెఱసి యాపయి నున్నమిత్త్రునివిభవంబుఁ
జూడఁ జాలని నికృష్టుండు వీఁడ
తే. టంచు భువిలోన విరహిణు లాడుకొనఁగ
సిగ్గు దోఁపక మిన్నంది చెలువుమీఱఁ
దిరుగుచున్నావు మీఁ దింత తెలియలేక
తాళు వెన్నెలచీఁకట్లు ధవళకిరణ. 65

సీ. మేర దప్పనివాఁడు మేదిని నీతండ్రి
నిత్యజీవనవృత్తి నీదుతల్లి
యిష్టసంపద లెల్ల నిచ్చు నీతోఁ బుట్టు
నెమ్మి శ్రీగలవాఁడు నీదుబావ
వరసుమనోధర్మపరుఁడు నీయల్లుండు
నిర్మలచిత్త నీధర్మపత్ని
చక్రపాలనకళాశాలి నీమిత్త్రుండు
విబుధులపాలు నీవితరణంబు

తే. తనుమువారించు నీదుసందర్శనంబు
నిఖిలజనులకు మోదంబు నీదుమూర్తి
యిట్టిసంపద గలుగు నీయట్టిరాజు
కోరి చూచినఁ గలఁడె మోకువలయేశ. 66

వ. అని యిట్లు బిల్హణుండు చంద్రునిం బేర్కొని బహుప్రకారంబుల వర్ణించుచున్నయెడ. 67

తే. భోజనము సేసి కొప్పునఁ బూలు ముడిచి
చందన మలంది తాంబూల మంది వేడ్కఁ
బోలుపుగా వచ్చి యామినీపూర్ణతిలక
యువనికాభ్యంతరమున శయ్యను వసించి. 68

ఉ. అక్కడ నాకవిక్షితివరాధిపుఁ డిందునిఁ గూర్చి నేర్పునన్
వాక్కొని తద్విశేషములు వర్ణన సేయుఁగ నాలకించుచోఁ
దేఁకువ విస్మయాంబునిధిఁ దేలి మనం బలరంగ శంకచేఁ
గోకిలవాణి యిట్లనియెఁ గూరిమితోఁ దనలోన నేపునన్. 69

రాజసుత బిల్హణుని చంద్రవర్ణనము విని వితర్కించుట.

క. తమజనకుం డీసత్కవి
నమరఁగ జాత్యంధుఁ డనుచు నాడి వచించెం
గ్రమ మొప్పఁ జంద్రవర్ణన
సుమహితముగఁ జేయుఁదొడఁగెఁ జూచినకరణిన్. 70

శా. అంధుం డెక్కడ! చంద్రుఁ డెక్కడ! తదీయంబైనయవ్వర్ణనా
బంధం బెక్కడ! నిట్టివింత గలదే! భావింప నెచ్చోటనై
నంధాత్రీంద్రుఁడు మాకునిర్వురకు నందంబొప్పనన్యోన్యహా
త్సంధానం బగునంచుఁ జేసె నిటులం జర్చింప వేఱున్నదే? 71

వ. అని మఱియును. 72

క. వ్రతభంగ మయినఁ గానీ
మతిమంతు నుదాత్తవేషు మానితవిద్యా
న్వితునిం గాంచెదఁ గన్నుల
కతుల మహోత్సవముగాఁగ యని చెలి ప్రీతిన్. 73

యామినీపూర్ణతిలక కవినిఁ జూచి మూర్ఛిల్లుట.

సీ. వినుతవిద్యాజితద్విజరాజు ద్విజరాజు
రుచిరాజి నగుమోమురుచులవాని
రమణీయవాణి భారతికాంతు గతికాంతు
నతికాంతిఁ దెగడుసోయగమువాని
నతులితశుచివిభాహారిమిత్త్రు హారిమిత్త్రు
వరమైత్త్రిఁ గల్గువైభవమువానిఁ
గలిత తేజోల్లసత్కమలాప్తుఁ గమలాప్తు
గమలాప్తి మెఱయుచందములవాని
తే. సకియ మది నెంచి తమి మించి సంభ్రమించి
కరము లలరించి తెఱ వంచి కందళించి
పొంచి తిలకించి పులకించి పొలుపుఁ గాంచి
కాంచె రోహిణిఁ జంద్రునిఁ గాంచినట్లు. 74

క. కాంచినయంతనె సతి పుల
కాంచిత దంతురితదేహ యై నిశితోద్య
త్పంచశరశరవిపాటన
సంచలితస్వాంత యై వెసఁ ధృతి దూలన్. 75

తే. పరవశత నొంది మూర్ఛానుభావ యగుచుఁ
బవనచాలననిపతితవల్లిమాడ్కిఁ

పంకజాయతలోచనఁ బడియె మఱియుఁ
బట్టు దప్పినకనకపుఁ బ్రతిమఁ బోలి. 76

ఉ. ఆకడ బిల్హణాఖ్యకవి యత్తఱిఁ దామరసారిఁ గూర్చి యెం
తో కరముప్పతిల్ల వినుతుల్ పచరింపుచునుండి యంతలోఁ
బ్రాకటబద్ధకాండపటిపై రమణీమణిమోముఁ జూచి య
స్తోకమహోదయాద్రిపయిఁ దోఁచినచంద్రునిఁ బోల్చి యి
[ట్లనున్.

బిల్హణుండు రాజకుమారిని జూచి వర్ణించుట.

సీ. రాకేందుబింబమో రాజీవమో మించు
టద్దమో లేక నెమ్ముద్దుమొగమొ?
చెలువొందుకల్వలో చేపలో మరునినా
రాచంబులో లేక లోచనములో?
కోకంబులో విరిగుత్తులో బంగారు
కుండలో లేకవక్షోజయుగమొ?
క్రొక్కారుమెఱుఁగో మేల్పుక్కయో నునుఁబైఁడి
తీఁగయో వే ఱొక్క తెఱవయొక్కొ?

తే. ~~యవుర!~~-యీకళ యీతావి యీరమణత
యీవిధంబులు నీబెళ్కు లీకుశలత
యీసువృత్తత యీసొంపు నీమెఱుంగు
నీతళుకునిగ్గు లీచాయ లెందుఁ గలవు. 78

సీ. హరిణవిముక్త శీతాంశుబింబము గాని
పురుడింపగా నిది ముఖము గాదు
ఘనసుధాపూర్ణ కాంచనకుంభములు గాని
చర్చింప నివి యురోజములు గావు

పంచశిలీముఖబాణపంక్తులు గాని
గుఱిమీఱ నివియు ముంగురులు గావు
నిరుపమయువజననిగళంబు లగుఁ గాని
యమరంగ నివి వీక్షణములు గావు

తే. డాలు మించినమించుటద్దాలు గాని
గణుతిగాన నివి గండభాగములు గావు
సోయగంబయినబంధూకసుమము గాని
భావమున నెన్నఁగా నిది మోవి గాదు. 79

మ. క్షితి నిర్లజ్జ శశిరేఖ విల్లుఁ గలువ ల్చెందమ్మి రేకబ్జము
న్లతికల్ గుంభములాకసం బిసుకదిన్నల్ రంభలుం గాహళుల్
శతపత్రంబులు భావలీలఁ గొని యీచంద్రాస్య ఫాలాక్షుని
ర్జితదేహుఁ శుకరాజవాహు మొలపించెన్నేనఁ జిత్రంబుగన్. 80

మ. ఉరువక్షోజయుగాంతరస్థ మయి నాయుల్లంబు రాదేమి త
ద్భరసంఘృష్టి నశించెనో విరహసంతాపాగ్నిచేఁ గ్రాఁగెనో
స్థిరలావణ్యసుధాంబుజాకరవరాప్తిఁ మున్గెనో కామత
స్కరవీరుండు హరించెనో నవవయఃకాంతారసంచారుఁడై. 81

వ. అని మఱియు నిట్లనియె. 82

సీ. ఈభామతనుకాంతి నేపారఁ జూచిన
హేమాభిధానంబు నెంచ నేల
నీచారుయూరుప్రభాచాకచక్యంబు
రంభాభిరూప్యంబు రహి నడంచు
నీరామనవ్యనాసారమ్యలీల తి
లోత్తమాఖ్యను దల నెత్త నీయ
దీకొమ్మ కన్నుల నిర వొందుబెళ్కులు
హరిణీవిలాసంబు నపహసించు

తే. నిటుల గాత్రైకదేశము లటనుటెంచు
సౌరవారవధూటికాసామ్యకలన
మనుజలోకంబునం దుండు మానవతు ల
నంగ నెంత గా దీని మానంగ వశమె. 83

సీ. చెలియ పిన్నెరిగుంపుఁ జేపట్టఁ గలిగెనా
ఘనసంపదలు వేడ్కఁ గాంచినట్లు
కాంత మోమున మోముఁ గదియింపఁ గలిగెనా
యతులితరాజత్వ మందినట్లు
ముద్దియకన్దోయి ముద్దాడఁ గల్గెనా
యింపున్మోఁగువలయం బేలినట్లు
వనితకంఠాశ్లేష మొనరింపఁ గల్గెనా
యరుదారఁ బెన్నిధి యబ్బినట్లు
తే. కలికి కెమ్మోవిచవిఁ జూడఁ గలిగెనేని
యురుసుధాహారవైభవం బొందినటుల
నెలఁతతోఁ గూడి క్రీడింపఁ గలిగెనేని
యతనుసామ్రాజ్యమంతయు నమరినట్లు. 84

ఉ. అందపుఁగౌను శ్రీహరి నహర్నిశమున్ భజియించి తత్పదం
బందెనటంచుఁ జన్గవ తదాకృతిఁ గాంచె గిరీశుఁ గోరి యా
రుందగఁ జూచి వెంటఁబడి రూఢికినెక్కుట యెట్లటంచుఁ దాఁ
జెందె నహీనవృత్తిసువిశేషత నిర్వ్వరకుం బ్రియంబుగన్. 85

చ. వనజమహావిభూతి హరివైఖరిఁ గాంచుఁ బద స్తనోత్కులున్
వనజమహావిభూతి హరివైఖరి మించుఁ గళోరువేణికల్
వనజమహావిభూతి హరివైఖరి నెంచుఁ గరాక్షిమధ్యముల్
వనజమహావిభూతి హరివైఖరినొంచు దృగాస్యయానముల్. 86

సీ. ఈభామవదనాబ్జ మేలిమిఁ గాంచినయంత
విధుని సంభావించి వెలసినట్టు
లీచాననెరికురు లెనసి పట్టినయంత
నీలకంధరసేవ నెగడినట్టు
లీయంబుజాక్షికన్దోయి ముద్దిడునంతఁ
గమలజసద్ఖ్యాతి గలిగినట్టు
లీరామ కెమ్మోవి యింపార నంటిన
నరుణబింబాలోక మమరినట్టు
తే. లవుర తన కింతకంటె భాగ్యంబుగలదె
యతనుమంత్రాధిదేవత యనఁగ వచ్చు
నీచెలినిఁ బొందఁ గోర్కు లీడేరుఁ గాక
వేఱ మదిఁ బూని తపముఁ గావింపనేల. 87

సీ. సారంగముల మీఱు సారంగములఁ గేరుఁ
దొయ్యలికొప్పు కన్దోయియొప్పుఁ
బున్నాగముల నెంచుఁ బున్నాగముల నొంచు
నలినాస్యగతిసొంపు నాభిపెంపుఁ
జంద్రఖండము నేలుఁ జంద్రఖండముఁ బోలు
సుదతిచెక్కులలాగు నుదుటిబాగుఁ
గాంచనంబు హరించుఁ గాంచనంబు హసించుఁ
దరళలోచననాస తనువిలాస
తే. మవుర యీముద్దుచెలిఁ బొందినట్టివాని
భాగ్య మెన్నంగ వశమె యాపద్మభవుఁడు
దీని సృజియించువేళ వాగ్దేవి నెదుట
నుంచుకొని చేసెఁ గాఁబోలు నొండు గలదె. 88

ఉ. దీనిముఖాంబుజంబు గణుతింపఁ గళానిధియొక్కకోణమం
దూని నసించుఁగాక నయనోద్గతి వాకొనఁ గల్వలొక్కచో
మానుగనిల్చుఁగాక మృదుమంజులవాగ్గతిఁ జెప్ప వల్లకీ, స్వా
నమటుండుఁగాక మినుచాయకు మ్రొక్కెద మధ్య మెన్నఁగన్.

సీ. ఊహించి పున్నమ యొక్కప్రొద్దుండునో
ముద్దియనెమ్మోము ముద్దులాడఁ
దనగార సత్ఫలదానముల్ సేతునో
నెలఁత కెమ్మోవి తేనియలు గ్రోల
బంగరుకలశముల్ పరఁగఁ బూజింతునో
పడఁతిచన్గుబ్బలు పట్టి చూడఁ
జెలువొంద భూప్రదక్షిణము గావింతునో
యతివకటిస్థలి నధివసింప

తే. నిటులు గాకున్నఁ గల్గునే యింతితోడి
సంగతు లటంచుఁ దమిమీఱ నంగజాత
జాతతాపాతిశయమున సతిని మతిని
మమతఁ బెనఁగొని వర్ణించు మఱియు మఱియు. 90

సీ. పొలఁతిపాదములతోఁ బొందు సేయఁ దలంచి
తామరల్ పరికించి తమ్ము లయ్యెఁ
గలికిపాలిండ్లతోఁ జెలిమి సల్పఁగఁ గోరి
భావించి చక్రముల్ పక్షు లయ్యె
సుదతికెమ్మోవితో జోడు గూడఁగఁ బూని
చెలఁగి మంకెన బంధుజీవ మయ్యె
హరిణాక్షి నెమ్మోము నాశ్రయింపఁగఁ జూచి
మిహిరాంశుఁ డెలమి సన్మిత్రుఁ డయ్యెఁ

తే. చంద్రముఖియంగములు పంకజాతము లని
యరులని విహీనగుణి యని భరితదోషుఁ
డని కదియ దూరముగఁ జేసె నాత్మ నిత్య
మృదులసుస్నిగ్ధతాగంధ విదితకళల. 91

ఉ. పట్టుగ నీవధూటికచపాళిభజింపఁగ నీలమేఘ మే
గుట్టలఁ జెందునో ముఖముఁ గోరి నుతింపఁగఁ బూర్ణచంద్రుఁడే
తిట్టునఁ జేరునో మఱియుఁ దార్కొని మూఁగుదలంపఁ బాములే
పుట్టలఁ దూఱునో సమతఁ బూనఁగ లేక విచిత్రవైఖరిన్. 92

మ. సతిహృత్పుష్కరసీమఁ జన్గవ గిరీశప్రార్థనల్ సేసి త
ద్గతిఁ బ్రాపించిన యూర్ధ్వమిఁ విషధరాకారంబుఁ దాఁబూనెనా
రతిపంచాననలీలఁ దాల్చె నను మాహా యంచు ధమ్మిల్ల మా
శితికంఠత్వమునొందనెమ్మొగముగాంచెనో సమభావంబొగిన్. 93

సీ. కాఁబోలు నిదియుఁ జొక్కపుసుధాకరరేఖ
కాదుపో నిష్కళంకతఁ జెలంగెఁ
గాఁబోలు నిది యశోకపుఁదూపుదొరమాయ
కాదుపో సశరీరగరిమ దనరెఁ
గాఁబోలు నిదియుఁ జక్కనివేల్పుపూఁబోఁడి
కాదుపో విభ్రమేక్షణము లొదవెఁ
గాఁబోలు నిదియుఁ దొల్కరితీవియ మెఱుంగు
గాదుపో నిశ్చలగతిఁ దనర్చె

తే. ననుచు రతిపతి మోహామృతాంబురాశి
మగ్నుఁడై విస్మయాక్రాంతమానసాబ్జుఁ
డై సరోజేక్షణారూప మరసి యరసి
నేర్పు మీఱంగ మఱియు వర్ణింపఁ దొడఁగె. 94

చ. కడువడి రాహువేర్చి నవకంజవిలోచనయాస్యచంద్రు నే
ర్పడర హరింపఁగాఁ దొడరి యస్మదరాతికరాతియంచు నే
ర్పడ మదిలోఁ దలంచి మఱిగ్రమ్మఱి వెన్నున నిల్చెనో యనన్
జడ యలరున్ ఫణాగ్రరుచిచొప్పున రేగడిబిల్లపైఁ దగన్. 95

చ. కళలకు ధామమై జలజగర్వ మడంచి సుధాప్తిఁ దారకా
కలనఁ జెలంగి తెల్విఁ గని కాముకపాళికి గుండెగాల మై
యలరెడుభామినీవదన మైందవబింబ మనంగఁ జెల్లదే
కలయఁగఁ గానిచో నచటఁ గల్వలపేరిటికన్ను లొప్పునే. 96

చ. కలువలుమీలుఁదుమ్మెదలుగాంతగనుంగవకోడి యందుఁగా
వలసినకోర్కి దీనిగెలువం దగువీరుఁడు మారుఁడంచుఁ దూ
పులుగ ధ్వజంబుగా గుణముపొందికగా నయి వచ్చి దానిభ్రూ
చలనముతోన తద్ధనువుసంగతిఁ దప్పినఁ బోయె నన్నియున్. 97

క. వనితముఖాంబురుహస్థితిఁ
బనిగొని కాముకుల గెలువ భావజుఁ డెలమిం
దనయుభయపార్శ్వముల నుం
చినచక్రములో యనంగఁ జెవు లలరారున్. 98

శా. భ్రూకోదండముఁ బూని దృష్టివిశిఖంబుల్ తోనె సంధించి బ
ల్రాకాచంద్రునిఁ బట్టి రెండుతునియల్ గావించి తత్సారముం
బోకుండ న్సవరించి పార్శ్వములనింపుల్ నింపఁగానుంచె నా
నాకంజేక్షణచెక్కుటద్దములు చెన్నారుం దళుక్కంచొగిన్.

చ. వరసుమనోవిలాసములవైఖరి మాని తిలోత్తమాఖ్య యీ
ధర సుమనోవిలాసములఁ దద్దయుఁ గాంచెదనంచు వచ్చి యు
ద్ధురగతినుర్విమ్రాఁకుల నధోముఖియై తపమాచరించి యీ
కరివరయానవాస యయి గాంచె సమస్తవిశేషవాసనల్. 100

సీ. క్షణవిలాసమె కాని సరి రానె చిగురాకు
సుమనోనురాగవిస్ఫూర్తి గనినఁ
బయిచాయయే కాని పగడంబుసాటియే
యమృతాకరద్వీపమందు మసినఁ
దీర్పువన్నెలకాక దీటౌనె బలుకెంపు
వరసువర్ణావాప్తి వఱలకున్న
నెఱుపుమాత్రమె కాని యీడె బంధూకంబు
కమ్మతేనియతోడఁ గంసికొనిన
తే. సతతశోభాన్వితంబైన సారమగుచు
సరసమై రుచి గన్పడి చక్కనగుచుఁ
జక్కెరల మించి ద్రాక్షసం దుక్కడంచి
యమరు నీవనితామణియధరమునకు. 101

క. కుందంబుల ననమౌక్తిక
బృందంబుల దాడిమైకబీజంబులయా
నందంబుల జిగికెంపుల
చందంబుల నపహసించు సతిదంతంబుల్. 102

చ. అతులితమైనశంఖము సమంచితగానము నేర్పు మంచు నీ
యతివగళంబుఁ జెంది తనయందలివైభవమెల్ల నిచ్చి త
ద్గతిని భజించి యంతబలుకన్రహిఁ బొల్పడదయ్యెఁగా జడ
స్థితులకు నబ్బునే స్థలవిశేషములం దప మెంత సేసినన్. 103

తే. మున్ను దము నేఁచుపగఁ బూని మోమురూపుఁ
జెందునిందునిఁ గరము లన్శ్లిష్టకుసుమ
బిసలతలఁ గట్టి యెగిరి తన్నసము మీఱు
జక్కవ లనంగఁ జెలిబిగిచన్ను లమరు. 104

తే. వసితగంభీరసరసలావణ్యవార్ధి
యురుసుధాపూర్ణకుచకుంభయుగముఁ గాంచి
సకలలోకుల మిగుల నిర్జరులఁ జేయు
నేకకలశంబు గాంచుకంఠీశుఁ డెగడి. 105

మ. స్మరుఁడన్విప్రుఁడురోమావనంబనుతనూజాతోద్గతిన్ బాల్యము
న్పురుడుందీర్పశుభావహోద్యరసమున్పుణ్యాహముంజేయుచో
వరుస న్నిల్పినపూర్ణహేమకలశ ద్వంద్వంబు నాఁ బొల్చునీ
సరసీజాస్యపయోధరద్వయము భాస్వత్పత్రరేఖాంక మై. 106

తే. ముగుద బాల్యపయోనిధి మునిఁగి డాఁగి
రోమావనం బనుహరిహయునలరుకృపను
జెలఁగి వెలువడి వచ్చినశిఖరు లనఁగఁ
గాంతయురమునఁ గుచములుఁ గానఁబడియె. 107

తే. పడఁతిజఘనంపుపెద్దడాబాలు ప్రాని
కాయజుఁడు పొక్కిలనుసురంగమునఁ దూఱి
తెగువఁ గుచదుర్గయుగము సాధించుకొఱకుఁ
దార్చునిశ్రేణి యన వళిత్రయము సెలఁగు. 108

చ. చెలిబలితంపుగబ్బివలిసిబ్బెపునిబ్బరపుబ్బుగుబ్బచ
న్నులనెఱిగొప్పుభారమున నున్ననితన్నెల మించుబల్పిఱుం
దుల నసియాడుకౌను పడునో యనుశంక సరోజసంభవుం
డెలమి రచించి గీల్కొలుపునిన్పసలాకన నారు తీరగున్. 109

చ. అరయఁగ నాభిపుష్కరమునందు విహారముకొంతసల్పి సుం
దరతరరోమావనం బనువనంబున బాహులతల్ చలింపఁగా
సరసపయోధరస్తబకసంగతిఁ గమ్మనితావి కెక్కి వి
స్తరగతి నేఁగుతుమ్మెదలచా లన నారు చెలంగు బోటికిన్. 110

చ. జడ యనుతోఁక వెన్కడరసారపుఁగుంకుముచాఁతిరేఖయే
ర్పడఁగమిటారిగుబ్బలనుభారపుఁగుంభములంద మొప్పఁగాఁ
దొడరెడునారుసొ రనెడుతుండము సాఁచి మనోజదంతిరా
జడఁగకనీరు ద్రావుకొలనో యన నాభి చెలంగు నింతికిన్. 111

మ. చెలిసింగారపుఁబువ్వుదోఁటరసముల్ సెల్వొప్పఁగా నింపఁబూ
విలుకాఁడన్బలుకాఁపుగుబ్బ లనుమేల్బీరంబుటొద్దుల్ ఘటిం
చిలలిఁ నీలపుటారుమో కెలమి పుష్టిన్బట్టి నోరెత్తుమె
చ్చులచెంగల్వపుబావిమో యనఁగ మించు న్నాభిగంభీరతన్.

క. చనుఁగవ బరువో లేకం
బెనఁకువ గలశోభనాంగిపిఱుఁదులు బరువో
యని గన విధి పిడికిటఁ బ
ట్టినపట్టో యనఁగఁ గౌను తేవఁ వెలయున్. 113

మ. జననాథాత్మజకాంచనోరుయుగళీ స్తంభాగ్రభాగంబుపైఁ
బెనుపై ము త్తెఱు లంతరాళులుగ నాభీద్వారమం దొప్పఁగా
స్తనజాంబూనదకుంభగుంభితతనూసౌధాంతరస్థాయి మా
రునిసింహాసనమో యనంగఁ జెలువారుంగాంచి దేశంబొగిన్.

తే. మరుఁడు శృంగారపీఠ మేర్పఱచి తనకు
పేర నొకపేటఁ గట్టి సంప్రీతిఁ దోర
ణాల నుంచినకాలుకంబా లనంగఁ
గలికియూరులు చెలఁగుఁ బైఁ గాంచి మెఱయ. 115

క. మకరములను లోఁబెట్టుక
రకముగ వరశాలులను ధరం బడవై చేఁ
సకిజంఘిక లని యెంతయుఁ
బ్రకటించెం గాహళులు రవంబుల దిశలన్. 116

తే. నెఱయ సారసములు దమ్ము నేలఁ బెట్టి
కాల రాచుచు నున్నాఁడు కలువలచెలి
నెతలఁ బడఁ జాల మిది రాహువేణి యనుచు
నతివపదములఁ బడె నన నడుగు లమరు. 117

తే. నిరవలంబంబు తమయుండునిలయు మెల్ల
నందు నిలు వాదరిక లే దటంచు వగచి
వచ్చి తారక లొకకొన్ని వనితపదము
లందెనో యనవేళ్ల నఖాళి యమరు. 118

వ. అని మఱియు ని ట్లనియె. 119

సీ. చెలియపెన్నెఱిగుంపు చీఁకటిసేలఁ దన్ని
వదనము కళఁ బట్టి చదిపె విధునిఁ
జెలువకన్నుల లేళ్ల చెవి పట్టియూడించెఁ
గరమొప్పు గళము శంఖంబు నూఁదెఁ
బొలఁతిచన్నులు చక్రములరొమ్ము వెనఁ ద్రొక్క-
నారు సర్పముఁ గడు నంటి పొడిచెఁ
జెలికటి సైకతముల వెన్కఁ బడ నొత్తె
నెత్తమ్మి నడుగులు నేలఁ బెట్టె

తే. మిసిమిబంగారుపై నెక్క మేనిచాయ
యేమనఁగ వచ్చు నికాంతయింపుసొంపు
మించునవయువసౌష్ఠవం బెంచి చూడ
వశమె వేనోళ్లు గలఫణివరున కైన. 120

తే. కురులు కుటిలత గావించెఁ గుచములందుఁ
గఠినత విధించె సారసగర్భుఁ డెలమిఁ
జెలఁగి యీకాంతమన సట్లు చేయఁడేని
యతనిఁ బుడమినిఁ జతురాస్యుఁ డనఁగ వచ్చు. 121

—— కామిని మూర్ఛదేఱి కవింగవయఁ గోరుట. ——

వ. అని. 122

క. ఈరీతి బిల్హణుండు మ
హారూఢి నిజానుభావ మభినుతి సేయం
గా రామ తద్వచోమృత
సారంబున మూర్ఛఁ దేఱి సంస్మృతి గలదై. 123

తే. యామినీపూర్ణతిలక యత్యంతపులక
దేహ యై లేచి మదిని సందేహ మెడలి
యబ్జుని హసించుకవివదనాబ్జ మమరఁ
గాంచి యూహించె నిజవిలోకాంచితముగ. 124

సీ. ఈకమలేక్షణునెద వసించినఁ గాని
యలనిశాచరుగర్వ మడఁపఁ జాల
నీసర్వమంగళాహితుఁ గూడఁగాఁ గాని
యంగజాతవికార మార్పఁ జాల
నీవిబుధేంద్రుని హితము సేసినఁ గాని
మొసఁగి మరుత్పతి నేలఁ జాల
నీబ్రహ్మతేజుని నెనసి పల్కినఁ గాని
యిల ఖగాళి నధఃకరింపఁ జాల

తే. నితనిభాస్వత్కరాబ్జసంగతుల మెలఁగి
యేర్పడక గాని మదితమిఁ దీర్పఁ జాల
నితనియధరామృతంబు నాయిచ్ఛ దీరఁ
గ్రోలఁగాఁ గాని తాపంబుఁ గూల్పఁ జాల. 125

వ. అని మఱియుఁ దనలో నిట్లనియె. 126

తే. చదువుఁ జెప్పంగ గురుఁ డయ్యె సాహసమునఁ
జూడఁ జూడంగ మరుఁ డయ్యె సోయగమునఁ
దలఁపఁ దలఁపంగ రా జయ్యెఁ గలితకళల
నిందు కేమి వచింతునే యిందువదన. 127

ఉ. ఏ లఘుచిత్తనై కదిసి యీనవమోహనరూపుసన్నిధిఁ
బాళిని జేరితే నితనిభావ మ దెట్టిదొ కాన రాదుగా
లీలఁ బరిగ్రహించునొకొ లేక గ్రహింపక పోవునొక్కొ నేఁ
దాళఁగఁ జాల నింతి తనుఁదానతోడంగినఁ జుల్కనౌఁ గదా.

వ. అని మఱియును. 129

ఉ. ఏగతిఁ బోవుదాన మఱి యీతని నేగతిఁ బల్కుదాన నా
లాగు మదిం దలంపక కళానిధి కాదని పల్కునా పయిం
గాఁ గలకార్యమెట్టిదొకొ కానియెడం దనగౌరవాప్తియెం
తాగడమౌనొయిందులకు నన్యవిచారము లేమిసేయుదున్. 130

వ. అని యివ్విధంబున వితర్కించి. 131

ఉ. రాజకుమారికామణి విరాళిని దాళఁగ లేక దూలి సం
యోజితకాండవ(స్త్ర)ముపయోగ లేమికిమానియప్పుడుఁ
రాజితశయ్యపైఁ బడి సరాగము గా విలపించె నాత్మభూ
రాజశరాళికిఁ నిలుపరానితమిఁ భ్రమ ముప్పతిల్లఁగన్. 132

తే. హా కళాకాంత చతురాస్య హా కఠోర
మారనిశితశరాళి వేమాఱు నాటి
కలఁచె సంతాప మొదవ న న్గరుణఁ జూచి
ప్రేమఁ గొనవయ్య బాధఁ దప్పింపుమయ్య. 133

వ. అని నర్మగర్భంబుగాఁ బలికిన నప్పలుకులు కఠోరమారవీరదోర
టచ్చాపగుణటంకారనినదంబులుగా విని భావంబు గ్రహించి
సంచలితహృదయుండయి కవిపుంగవుం డి ట్లనియె. 134

కామినీనర్మగర్భవాక్యములు విని కవి పలుకుట.

ఉ. తామరసాక్షి నీనిశితదారుణవీక్షణతీక్ష్ణబాణముల్
వేమఱు నాటి నాహృదయవీథి వ్రణం బొనరించెఁజూడుమా
నీమెయినౌషధద్వితయమియ్య వెత్రావెదఁబూఁతపూనెదఁ
నీమధురాధరామృతము నీకుచకుంకుమపంక మేర్పడన్. 135

వ. అని మఱియు ని ట్లనియె. 136

సీ. కరుణతో ననుఁ జూచి కాయజుశరహతిఁ
దప్పించు మిప్పుడు తరళనయన
చిఱునవ్వు వెలయించి చెలు వయిన వెన్నెలల్
మాయించు మిప్పుడు మచ్చకంటి
పలుకులు వగ గుల్కఁ బల్కి పైకర్ణముల్
మాన్పవే యిప్పుడు మధురవాణి
మోవిపానక మిచ్చి మోహదంభకతృష్ణఁ
దీర్పు మిప్పుడు మోవితీపులాఁడి
తే. కరము లలరించి బిగియారఁ గౌఁగిలించి
యొడలిచలిఁ బాపవే భాస్వదురసిజాత
యతనుసామ్రాజ్య మేలించి యాదరించి
వలపు లీడేర్పవే హేమలలితగాత్రి. 137

రాజకుమారి కవిశయ్యపైఁజేరి క్రీడించుట.

మ. అనినం దామరసాక్షి కాండపటమత్యంతంబుఁబోఁద్రోచి గ్ర
క్కునఁ దచ్ఛయ్యకుఁ జేరి ప్రౌఢగతిసంకోచింపకన్ లెమ్మహా
యనిచేఁ దమ్ములు చాఁపి చన్గవయొదన్ హత్తించెగాఢంబుగా
ఘనమోహమ్మునఁ గౌఁగిలించెఁ గవియుం గౌతూహలం
[బొప్పఁగన్. 138

మ. కరముం జేర్పకమున్నె పోఁకముడివీఁకన్వీడెఁ జన్దోయిఁ జె
న్నారయం బట్టకమున్నె జల్లుజవి కెంతో వ్రీలి వేపట్టున
న్విరిసె న్ముద్దుమొగంబుఁజూచుటకు మున్నే స్వేచ్ఛనాలోకనం
బరయన్విస్మృతమయ్యెనాసతికి వ్రీడావ్యాప్తిగోల్పోవఁగాన్.

చ. వలయువిశేషనాదముల వైభవసంగతభాస్వదంగకం
బులపులకాంకురప్రకరపూరములం బ్రవిబోధితాత్మభూ
సలలితతత్త్వమార్గముల జన్ను లురస్థలి మున్గునట్లుగాఁ
జెలువ సుఖింపఁ జేసెఁ గవిశేఖరుఁ బైకొని కౌఁగిలింపుచున్. 140

వ. ఆసమయంబున బిల్హణుం డిట్లనియె. 141

శా. భూరిగ్రాహగభీరభీషణమహాంభోరాసులన్ దాఁటి యా
స్పారంబింతయు లేనియూకసమునన్ సంచారమున్ జేయుచుం
గ్రూరోద్యన్మృగపర్వతాగ్రముల నారోహించుచున్నీయశం
బోరాజాత్మజ యొంటిమైభుజగలోకోద్వృత్తిరాజిల్లునే. 142

వ. అని మఱియు ని ట్లనియె. 143

తే. రమణి మీతండ్రి మదనాభిరామనృపతి
చేసినట్టివినోదంబు చిత్రమయ్యె

చిత్తమున వేఱు తలఁపక చెలఁగు మతుల
రతుల భయ మింత వల దిట రాజు వలన. 144

వ. అని నిజాంకంబునఁ బంకజగంధి నునిచికొని శంక లేక నిరంకుశమీనాంకమత్తమాతంగంబు హృదయపంకజంబు భేదింపం దదవ్వదనశశాంకమండలంబు నాలోకించి యి ట్లనియె. 145

తే. నెమ్మితపము గావించితి నిన్నుఁ గూర్చి
జపము సల్పితి నీపేరు చాలఁ దలఁచి
ధ్యానమొనరించి నీరూప మాత్మ నునిచి
మంత్రదేవతగా నిన్ను మంజువాణి. 146

వ. అది యెట్లంటేని. 147

సీ. సరవి నెన్నఁడును భోజనము సేయఁగ లేదు
నీమీఁది ప్రీతిచే నీరజాక్షి
యెలమిగా నెన్నఁ డింతులను గూడఁగ లేదు
నీమీఁది ప్రీతిచే నీరజాక్షి
యరయ నెన్నఁడుఁ జందనాదిచర్చయు లేదు
నీమీఁది ప్రీతిచే నీరజాక్షి
చెలఁగి యెన్నఁడు మాల్యములు ధరింపఁగ లేదు
నీమీఁది ప్రీతిచే నీరజాక్షి

తే. గాన భవదీయవిరహరోగమున నాకుఁ
గలహరిత్తులు మసకట్లు గాదనర్పుఁ
గాంచి నమ్ముఁడ నైనసత్కవిని నన్ను
రాగ మిట నూని ప్రోవవే రాజపుత్రి. 148

ఉ. ముందట నున్నమద్విపసమూహసమంచితకుంభకాంతరా
మందసరక్తమేదమున మత్తిలి చూచుమృగేంద్ర మున్నస

స్పందనపల్లవోల్లసితసల్లకి మూనునె సామజంబు నా
చంద మెఱింగి పొందు మిటు జాగొనరించెద వేల బాలికా.

వ. అనిన దరహాసితవదన యయి కుందరదన యిట్లనియె. 150

క. కవిరాజశిరోభూషణ
దివిషద్రాజాస్యలై నదీష్వద్భవదీ
యవరాకృతిఁ గని యేఁకా
రి వలతు రే ననఁగ నెంత శ్రీతనయనిభా. 151

సీ. శృంగారమూర్తి వై చెలువొందునినుఁ జూడ
వలెఁ గాక కన్నులు గలఫలంబు
చక్క నైనట్టినీచెక్కులు ముద్దాడ
వలెఁ గాక కెమ్మోవి గలఫలంబు
మదికింపు సేయు నీయెద ఱొమ్ము వెసఁ గ్రుమ్మ
వలెఁ గాక చన్నులు గలఫలంబు
నేర్పు మీఱినయట్టినీసొంపు మాటాడ
వలెఁ గాక నాలుక గలఫలంబు

తే. సేవ సేయంగ వలెఁ గాక చెలువరాయ
యలరులను గేరుచేదోయి గలఫలంబు
కలసి రతులను మెలఁగి పెన్గవలెఁ గాక
కవిశిఖామణి చెలి మేను గలఫలంబు. 152

శా. నీలావణ్యము నీకళాతిశయమున్ నీసౌకుమార్యాప్తియున్
నీలాలిత్యము నీవిలాసగతులున్ నీమంజువాగ్వైఖరుల్
నీలీలాతనుభాతి నీసరసమున్ నీయందముం జూడఁగా
నేలీలావతి యయినఁ బొందఁ గవిధాత్రీంద్రా యపేక్షింపదే.

వ. అనియిట్లుఁబలుకసంశోషితస్వాంతుం డై కవిభూకాంతుండు
గాంతాలలామకుచకాంతత్వం బపేక్షించి యిట్లనియె. 154

సీ. పరభూమిభృత్తులభరము ద్రుంచినవేల్పు
మాంద్యంబు లడఁగించుసుహితకీర్తి
మైత్రిచే వెలసి ధర్మము గాంచుగుణశాలి
కర్బురచ్ఛాయలు గలుగుమేటి
ఘనపుష్పమాలిక లెనసినవెఱజాణ
వాసనల్ ప్రాపించుభవ్యమూర్తి
వరయుక్తి నఖిలవైభవము లందినరాజు
చంద్రరేఖల నేలుసరసమూర్తి
తే. యగుచు నఖిలదిశావళి నాక్రమించి
ప్రేమజనులను బాలించుపేరుఁ గాంచి
దొరలకు దొరై చెలంగును దోయజాక్షి
మెలఁగు నీగబ్బిగుబ్బపాలిండ్లజోడు. 155

వ. అని మఱియు నిట్లనియె. 156

సీ. మీనాకృతులఁ గాంచు మెఱయునీకన్నులు
కచ్ఛపరేఖ మీఁగాళ్లఁ జెలఁగు
భూధరభావంబుఁ బొందు నీజఘనంబు
హరిలీలఁ దాల్చు నూఁగారుతీరు
వామనాకృతిఁ బూను వల నొప్పు నీకౌను
భూమిభృద్వైరు లై మొనయుఁ జన్ను
లమరు రామాభిఖ్య నైయె నీముఖాబ్జంబు
నీలాంశుకస్ఫూర్తి నెగడుఁ గురులు

తే. రతులఁ దేలింపను ప్రబుద్ధురాల వగుదు
వరయఁ గలికివి యన్నిట నరసిచూడఁ
దనర నీయందున దశావతారమహిమ
రుచిరలావణ్యసీమ తారుణ్యధామ. 157

సీ. ఘనులఁ బోషించు నీకచపాళి రాజస
న్మానంబుఁ గాంచు నీనగుమొగంబు
కువలయం బలరించుఁ గూర్మి నీకనుదోయి
శ్రీలఁ బెంపొందు నీచెలఁగుశ్రుతులు
యిష్టఫలావాప్తి నెసఁగు నీకెమ్మోవి
కలల మెప్పించు నీకలికిచన్ను
లహితాప్తి నడఁచు నీయలరారునూఁగారు
సరసుల మెచ్చు నీసరసనాభి
తే. లసదనంతవిభూతి నీయసదుకౌను
చక్రములను భరించు నీజఘనసీమ
యతులభద్రకరములు నీయురిదితొడలు
పడఁతి పద్మంబు సేయు నీపదయుగంబు. 158

వ. అని వినుతింపుచున్నకవివరునిం గదిసి మాటిమాటికి సూటి గొన సాటివచ్చుజక్కవల నుక్కడంచి నిక్కి క్రిక్కిఱియు మిక్కుటంపుసొంపు గలసిబ్బెంపునిబ్బరపుగబ్బిచనుగుబ్బల నురంబుతిరంబుగానొత్తి తత్తరిలఁ గేలమ్ముల నిమ్ముగాఁ గ్రమ్ము కొన వెనుకకుఁ జనక మొనసి వనితామణి నెనసి మనసిజసంగరంబుతిరంబునకుఁ గరంబుదుఱంగలించి దొఱంగి మెలంగుచు నితరేతరసమాకర్షణంబు లాచరించుచు నన్యోన్యమధురాధర సుధా

ధారానుపానక్రియాంతరదశ నఖక్షతవిజృంభణంబుల సీత్కా
రంబులు నెఱపుచుఁ బరస్పరవిశేషవిషమశరసమరసముత్సా
హంబుల నిట్టూర్పులు నిగిడించుచు, స్మరశిఖిశిఖరసఖంబు
లగునఖరముఖంబులనీటులు మెఱయఁ గాటులు పచరించుచు
ముఖముఖావలోకననిరోధకచికురనికరంబులు కరంబులను
గరంబు చిక్కుఁదక్కఁ జక్కసవరించుచు స్థలాస్థలవిశేషంబు
లవలంబించి బింబిరిగొనక హింగంబు మెఱయఁ జుంబించుచు,
ఘూత్కృత ఫూత్కృత భూత్కృత హుంకృత సీత్కృత
గృహాణ గృహాణ ముంచ ముంచేత్యాది నినదంబుల కనుగు
ణంబు లగుకాంచీసమంచిత ఘంటికామంజుమంజీర వలయస
లయు నినదంబులు వినుచు, నాగ సింహ కుక్కుట హంసాది
బంధవిశేషంబులం బరిభ్రమించుచు నలయుచు, వలపులు
వెలయఁ గలయుచు, నిలుకడల నిలుచుచుఁ, దోలంగినఁదో
లంగక మలసి పైకొని చేకొలందులఁ బట్టుదప్పక విట్టట్టు తెట్ట
గిలక దిట్టతై గుట్టుమట్టులేక వీఁకఁదాఁకుచు నిట్టు షష్టిహా
యనద్విరదంబుల విధంబున నందంబుగాఁ గందర్పునిదర్పం
బడంచి మించి సౌఖ్యవారాశిఁ దేలుచున్నంత. 159

చ. పులకలజగ్గు నెమ్మినెఱపుఁ జిగినెమ్మొయినిగ్గుఁ జెయ్యులన్
వలగొనుసిగ్గు వింతయరవాలుపుఁజూపులకగ్గు నొదలన్
నెలకొనుతగ్గు మారుఁడువునేర్పుల నెగ్గు ఘటిల్ల నొవ్వున
చ్చెలి నలరించెఁ దా రతులఁ జెందుచు మాటికి మోహ
[మందుచున్. 160

సీ. అసకృదాలింగనాభ్యాసనఖక్షతకుచం
బర్ధనిమీలనోద్యద్వియోగ
మాశానుకూలక్రియారోధిమందాక్ష
మావిశ్రమాంబుకణావృతాస్య
మతిగాఢపరిపీడితాధరాధరబింబ
మనుదితమణితక్రమానుకలన
మస్ఫుటీకృతశతధేత్యాలాపకౌశలం
బతిసాంద్రజనితరోమాంచవార

తే. మక్రమారబ్ధముగ్ధచేష్టాభిరామ
మతిశయానందపరవశాంగాంగ మవిది
తాన్యచింతన మాచకోరాక్షి కపుడు
ప్రథమసురతంబు కవిలోకపతి యొనర్చె. 161

ఉ. వెచ్చనిపచ్చిగోరు లరవిప్పకనుంగవతీరు లారజం
బెచ్చినతక్కులాత్మకపుడింపుఘటింపునుచుక్కలూర్పులన్
విచ్చినమోవికెంపు లెదనిండిన నెయ్యపుసొంపులుం దగన్
రచ్చకునెక్కె జోరహిత రాజముఖీసురతప్రసంగముల్. 162

తే. పరఁగ నీరీతి రతిమనోభవులపగిది
యామినీపూర్ణతిలక బిల్హణుఁడు నతుల
రతులఁ గ్రీడలు సలుపుచు రమణ మీఱ
ననుదినంబును నల్లండి రంత వేడ్క. 163

క. తారాయనతటినీశర
తారాయన శిఖిశిఖాంక ధాతృజహారిరా
ట్తారాచలనాయక గీ
స్తారాచల రాజరాజ సఖసత్కీర్తీ. 164

భుజంగప్రయాతము. కథావిప్రధానా ప్రకాశాభిధానా
బుధారాధితార్థా ప్రభూతాఖిలార్థా
విధుస్ఫారకీర్తి సువిద్యానువర్తి
సుధామాధురీవాగ్విశుద్ధానుభావా. 165

గద్యము. ఇది శ్రీసీతారామచరణసేవాప్రభావసంపాదితకవితావిచిత్ర కాశ్యపసగోత్ర పవిత్ర శ్రీమత్పండిపెద్దికృష్ణస్వామిప్రణీతం బయినబిల్హణోపాఖ్యానం బనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

బిల్హణీయము.

తృతీయాశ్వాసము.

మహితరూపజితశత
కామా కామాంధకార గర్వోద్ధతను
త్రామారిమదనిషూదన
క్షేమాకరదివ్యనామ సీతారామా. 1

తే. అవధరింపుము తదనంతరావధాన
మహిమ బిల్హణకవితోడ మంజువాణి
యామినీపూర్ణతిలక విహారగరిమఁ
దనరు చున్నంతఁ జెలులు తత్కార్య మెఱిఁగి. 2

చెలులు కవిని రాజకుమారి కలయుటయెఱింగి రాజున కెఱిఁగించుట.

వ. ఇట్లు తమలోన. 3

క. ఓకమలనేత్రి వింటే
యీకవిసన్నిధిని సరసిజేక్షణ యెంతో
చేకొని విద్య గ్రహింపుచుఁ
గాక మఱియు నిపుడు కానికార్య మొనర్చెన్. 4

తే. ఇందు కేమందు మమ్మ యోయిందువదన
విభున కెఱిఁగింపవలెఁ గవివిభునినడత
మనకు డాఁచంగ నేటి కేమనఁగ వలసి
మీఁద నెటు వోయి యెటు వచ్చునో తలంప. 5

వ. అని తర్జనీకలితనాసాగ్రలై నుచుక్కు మనుచు రాజసాన్ని
ధ్యంబున కేతెంచి మ్రొక్కి యున్నంతఁ బ్రసన్నవదనుండయిన
యన్నరపాలుం గనుంగొని గద్గదకంఠ లై విన్నపం బాకర్ణిం
పుఁ డని వారిలో నొక్కబోటి యిట్లనియె. 6

తే. రాజరాజేంద్ర మదనాభిరామనృపతి
దేవరకుమారి యాకవిధీరువలన
విద్య యభ్యాస మొనరించువేళ బద్ధ
కాండపట మంకుశము గాఁగఁ గపట మొదవె. 7

చ. ఎఱుఁగఁగ రాదు దైవకృత మెట్టిద యోమునమంజువాఁశితా
గఱిగొనియద్ధరామరునిఁగూడినయట్టులుమాకుఁదోఁపఁగా
గుఱుతెఱిఁగీవిధంబు మది గోప్యముఁ జేసినహానివచ్చు నం
చఱిముఱిఁ జెప్పవచ్చితి జనాధిప యేమిఁకబుద్ధి మీఁదటన్. 8

వ. అనిన విని యత్యంతకంపితస్వాంతుం డై భూకాంతుండు
నిట్టూర్పు లెసంగఁ దనలో ని ట్లనియె. 9

క. ఏ నొనరించుట యెట్టిది
యైనవిధం బేమి యాఱ డాయెను భువిలోఁ
దా నొకటి తలఁప దైవము
మానుగఁ దలఁచు నొకటి యనుమాట నిజం బై. 10

వ. అని వితర్కించి వారలం బనిచి పుత్త్రికామణిసమీపంబునకు
వచ్చి నిలిచి యిట్లనియె. 11

రాజు తనకూఁతుసమీపంబునకు వచ్చి నీతులు పలుకుట.

శా. పట్టీ రాజకుమారశేఖరులఁ బిల్వం బంచి భూపాలకుల్
చుట్టా లందఱు మెచ్చఁగా నగరముఁ జోభిల్లఁగాఁ జేసి మే
ల్వట్టం దిట్టముగా స్వయంవరమునఁ భూషించి నిఁ బ్రేమనే
నెట్టో సేయఁ దలంచితిం బొదవఁగా నిచ్ఛానుకూలంబుగన్. 12

ఉ. కోరిన రాకుమారకునకుం బ్రియ మందఁగ నిన్ను నిచ్చి యెం
తో రహిఁ మీఱుసౌఖ్యమున నుండెద నంచుఁ దలంచియున్న నా
కోరుకు లెల్లఁ బోఁదలఁచి కొంకుఁ గలంకము లేని మత్కులం
బారఁగ దుర్యశంబు మహి నందఁగఁ జేసితివమ్మ బాలికా. 13

వ. అని పలుకుచున్న జనకునిఁ జూచి పుత్త్రికామణి యిట్లనియె.

రాజపుత్త్రి రాజుతోఁ దాను దోషరహితురా లని చెప్పుట.

శా. అయ్యా యెన్నఁడు లేనివార్తలని యే మన్యాంశముం బల్కెదీ
వయ్యో నీవొనరించు కృత్రిమమొ నీయాత్మవ్యథం జేయునా
త్రీయాస్యాబ్జముఁ జూచితే మదికి సందేహంబుగాఁ దోఁచెనో
నీయాజ్ఞం దెఱ యంకుశంబుగదె నిర్ణిద్రానుకంపానిధీ. 15

క. ఏమయ్యా యేమి వింటివి ?
యోమహిపా యెటులు దోఁచుచున్నది నీకుఁ
మామకచిత్తము దెలియదె
నామది సంశయము లేదు నవ్యవిచారా. 16

క. నీయాజ్ఞలేనికార్యము
మాయయ్యా సేయ నోప మాయిరువురకున్
నీయెడ హృత్సంయోగం
జేయుక్తి ఘటించుఁ దెఱ హరింపఁ దరంబే. 17

క. అది గాక నాకు వ్రతము
న్నది యెఱుఁగవె యంధకుని మనంబున నైనం
బదపడి దర్శింపను నీ
మది నన్యవిచార మేల మానవపాలా. 18

వ. అనినఁ గరుణాయత్తచిత్తుం డై రాజోత్తముం డిట్లనియె. 19

చ. తొడరఁగఁ బూర్వమేనుయినదో యది గోవఁగనిమ్ము పుత్త్రినిన్
గడవఁగ లేను వంశము వికారము సేయక నింకనైన నీ
నడతలు మాని యుండు సుమనఃస్థితి సత్కులసూతి కెంతయు
న్యోడనొక రాకుమారునకు నిచ్చెద నిన్నుఁ గృపామతిం దగన్. 20

వ. అనిన విని మనంబొప్పక శంకారహితచిత్త యై మత్తగజయాన యిట్లనియె. అయ్యా, ఆకవికే నన్నిచ్చి యథావిధి వివాహంబు నెఱవేర్చి నీకృపం జూపుము. నే నాయగ్రకులునికి క్షత్త్రకన్యోచితవిధానంబున భార్య నైతి. 21

⟶ కాంత తనమనంబు కవియం దాసక్తమై యున్నదనుట. ⟵

మ. ధరణీపాలవచించెదర్ వినుముచిత్తంబట్టులున్ ఘూర్ణమున్
వరజిహ్వాశ్రుతు లంచితం బయినసంస్పర్శంబు నాధీనునం
దు రతిన్ నిల్చెను బుద్ధిపూర్వకముగాఁ దోడ్తోడ నింకేరికిం
గర మెయిచ్చెదుచేతనారహితమీకాయంబు నాయంబుగాన్.

వ. అనిన విని రోషారుణితాయతాక్షుం డై నరాధ్యక్షుండు శీఘ్రంబుగా సభాస్థలంబునకు వచ్చి కుపితమానససింహంబు కరణి సింహాసనాసీనుం డై సభాసదులం గలయం గనుంగొని యిట్లనియె.

⟶ రాజు కుపితుం డై సభాసదులతో నాలోచించుట. ⟵

తే. అమర నంతఃపురద్రోహ మాచరించు
వాని నే శాస్తి సేయంగ వలయు మీరు

ధర్మపద్ధతిఁ బలుకుఁడు తగినశాస్తి
సేయుదము వాని సద్గుణశ్రేష్ఠులార. 24

వ. అనిన విని సభాసదులు గలంగి మనంబున ఘనంబుగాఁ దోఁచి
యాలోచించి యిట్లనిరి. 25

క. కార్యాకార్యము లెఱుఁగక
మర్యాదలు నడపువాని మహిపతి యెంతే
నార్యానుమతిని హీనువ
ధైర్యా దండింపవలయు దండధరుండై. 26

వ. అందు నొకకొంద ఱిట్లనిరి. 27

క. ధరణీశ విచారించిన
ధరణీతలమందు నన్ని తప్పులె చూడం
గరుణించి కావవలయును
బరికింపఁగ నెట్టులైన భవ్యవిచారా. 28

వ. అనిన మఱికొంద ఱిట్లనిరి. 29

ఆ. లేఁత ముదు రెఱింగి నీతిఁ దండింపఁగా
వలయుఁ గొన్ని మాన వచ్చుఁ గొన్ని
మానఁ దగవుఁ గొన్ని మహిమీఁద ధరణీశ
యెంతకార్యమైన నిదియ హితము. 30

వ. అనినఁ గొందఱు రాజభావం బెఱింగి యిట్లనిరి. 31

క. ఏకార్యమైన మానవ
లోకోత్తర యమునిరీతి లోకంబున నా
లోకించి దుర్జనావళిఁ
గైకొని దండింప కున్నఁ గలుషము వచ్చున్. 32

వ. కావున శిక్షాకరణంబు కర్తవ్యం బనిన విని రాజు కోటపాల
కులం బిలిపించిన. 33

సీ. గండ్రగొడ్డండ్లు గొంగళ్లును జికిలిచ
 ల్లాడముల్ మైలచల్లాడములును
గుఱుతుచుంగులతలగుడ్డలుఁ గావు బొ
 ట్లినుపకడేలుఁ దాళ్లినుపదుడ్లు
నీలికాసెలు మెడనీలికుచ్చుల త్రాళ్లు
 బిరుదైనవడిసెలల్ బిల్లమెట్లు
కాఱుమేనులు బలుకోఱమీసములును
 బిగివంపుచూపులు బెట్లుగుడ్లు
తే. నొడలఁ గోరోచనపుఁబూఁతలుట్టిపడఁగ
వచ్చి తలవరు లెల్లను మెచ్చు దొరయ
నిలిచి చేతులు మొగిడించి నేర్పుతోడ
దండ మిడి ఘోరమైయున్న ధరణివిభుఁడు. 34

వ. అందు వీరసేనుం డనునొకతలారినిం జూచి యిట్లనియె. 35

—— రాజు బిల్హణునికి శిరచ్ఛేదం బాజ్ఞాపించుట. ——

శా. ఓరీ బిల్హణనామధేయకవి నుద్యోగించి రాఁ దీసి దు
ర్వారస్ఫూర్జితదీర్ఘ పాశములచే బంధించి కొంపోయి బల్
దూరం బయినస్మశానవాటిముఖ మాలోకింపకన్ నిర్దయా
ధారస్వాంతుఁడవై తదీయశిరముద్దామాప్తి ఖండింపుమా. 36

వ. అని ముష్కరుఁ బలికి పొమ్ము పొ మ్మని సెల వొసంగిన
వీరసేనుం డి ట్లనియె. 37

క. కోపముచే శిక్షింపను
భూప యనుగ్రహముచేతఁ బ్రోవఁగ దక్షుం

డేపట్ల నృపతి వసుమతి
నీపద్ధతి నరసిమాడ నిశరము గలదే. 38

క. దేవర యేమి వచించిన
నావిధమునఁ జేతు నేను నది యెట్టిదొ మీ
భావము యోగ్యా యోగ్యవి
భావముఁగా గానవలయుఁ బరహితబుద్ధిన్. 39

వ. అని పల్కిన భూపాలుండు కోపించి యామవలి మొగం బయిన
వీరసేనుండు. 40

క. భూపాలుఁడు సెప్పిన విసఁ
డాపాపము పుణ్య మంత యవ్విభునిదె తా
రూపించినట్లు సేయుదు
నీపట్టున దైవయోగ మెట్లున్నదియో. 41

వ. అని తద్గృహంబుఁ జొచ్చి. 42

తే. పుస్తకము చేతఁ బూని తత్పూర్వకార్య
మెఱిఁగి తనలోన సతి భజియించువాని
నొదిఁగి శయ్యాస్థలంబున నున్నవాని
బిల్హణునిఁ జేరి తలవరి బెగడ ననియె. 43

క. ఓకవిరాజశిఖామణి
నీకొక విన్నపము సేతు నృపవరుఁడు నినుం
జేకట్లు కట్టుకొని చని
యాకడ దండింపు మనుచు నాజ్ఞ నొసంగెన్. 44

తే. దేవ నీపట్ల యిది యేమొ తెలియరాదు
చెప్ప నెంతయు వినఁడాయె శీఘ్రగతిని
లె మ్మనుచు డాసి వాఁడు చేఁదమ్మి పట్టి
తిగిచి యురుపాశములను బంధించె నంత. 45

తే. కవివరుఁడు లేచి దిక్కులు కలయఁ జూచి
మంత్రదేవతఁగా నారమణి నిజాత్మ
నిలిపి తలవరివెంబడి నిశ్చలమతిఁ
జనియె నచ్చటిజనములు సందడింప. 46

వ. అప్పు డాకసఖి త్వరితగతిం జని రాజపుత్త్రితో ని ట్లనియె. 47

రాజపుత్త్రి కవియవస్థను సఖివలన నెఱింగి తండ్రిం జేరి యడిగికొనుట.

శా. అక్కాబిల్హణుఁ గోటపాలకులు ప్రాజ్యస్ఫూర్తిదుర్వారులై
చిక్కంబట్టి మహోగ్రపాశముల నాక్షేపించుచుం బాహువుల్
ప్రక్కల్ ప్రక్కలు మొక్కలంబుగ వెసం బంధించు కన్పట్టి యీ
చక్కిం బోవుచునున్న వా రిదె సఖీ శక్యంబె వీక్షింపఁగన్. 48

వ. అనుపలుకులు చెవులకు ములుకులు సొనిపినట్టివి యైన హాహా కారంబు నొంది యిందుకు నేకార్యంబని విచారించి దిగ్గున లేచి.

చ. నడుము సియాడ నెమ్మొగమునం జెమటల్ జనియింపఁ బాదము
ల్తడఁబడఁ బైఁట జాఱఁ గనుఁదమ్ముల నీరు దొలంక వేణియు
న్విడివడి దూలి యాడ నవనిం బడి లేచుచు నెల్గుతోడ న
ప్పడఁతుక సేర వచ్చెను సభాస్థలి రాజసమీపభూమికిన్. 50

చ. కుటిలత రాహు వేర్చి తనకోఱలఁ బాదుగ నొక్క మిక్కిలిం
జొటచొటగా సుధారసము జొబ్బిలుచున్న శశాంకురీతి న
చ్చటులవినీలకుంతలవిశాలవిలోచన పాళి నీర ము
త్కటముగ దూకఁగా వదనకంజము విన్నఁదనంబుదోఁపఁగన్.

క. నాతండ్రీ యీవిధమునఁ
జేతురె గతజలమునకును సేతు వదేలా
చేతమునఁ దలఁపుమా కవి
చేతోవిభుఁ డన్యు నొకనిఁ జేపట్టెదనో. 52

క. అది గాక బ్రాహ్మణోత్తముఁ
డొదవును దోషంబు నీకు నుర్వీశుఁడ వే
మిది రాజధర్మ మగునే
పదపడి ప్రోచుటయు మేలు ప్రజలు నుతింపన్. 53

ఆ. భవ్యుఁ డతనివలనఁ బాప మింతయు లేదు
కామపీడితాత్ముఁ గాన నేను
గదిసి దోష మతనిఁ గట్టికొంటిని నన్ను
నాజ్ఞ సేయ వలయు నతని వలదు. 54

క. ఈజగతిఁ గాంధర్వము
రాజకులజకుఁ వరము; ధరాసురుబుధు నా
యోజఁ నేను వరించుట
రాజా నీకులము నుద్ధరణసేఁత కదా. 55

క. అటు గాక పోయినప్పటి
కిట నుంపక మమ్ము నొక్కయెడ నుంపవె యు
క్కట దృష్టి మాని తండ్రీ
యిటువలెఁ జేయంగఁదగ దహీనవిచారా. 56

క. ఇదియును గూడకపోయిన
నొదవఁగ మఱి యొక్కయూర నుంపుము దగ మ
మ్మది గా దంటే మఱియొక
పదమున కీదేశ మెడలఁ బంపుము తండ్రీ. 57

తే. నిగ్రహానుగ్రహములకు నృపుఁడు దక్షుఁ
డరయ నిందు నకార్యకార్యములు లేవె
మెన్ని యండిన బ్రాహ్మణు నేఁచరాదు
'బ్రాహ్మణాః భర' యనియెడుపలుకు వినవె. 58

వ. అని దీనాలాపంబుల నబ్బాలామణి విలపించుచు మఱియు మఱియుఁ బలికినవై శ్వానరునియందు ఘృతంబుఁ జిలికినచందంబున గుండెపడి ప్రత్యుత్తరం బియ్యక విముఖుం డయినఁ గాంచుకంచి రాజువలనఁ దిరస్కృతయై యాస్థానంబు వెడలి పోవుచు ని ట్లనియె. 59

సీ. తండ్రి నాపయి యింతదయ నింపఁ డాయెఁగా
డాయగాఁ బోయి నే దండ మిడినఁ
దల్లి యడ్డపడి తా దప్పింప దాయెఁగా
దాయఁగాఁ దలఁచెనో తనయ యనక
నాళీజనశ్రేణి కాత్త నింపా యెఁగా
పాయఁగా రాని యీపాటు విన్నఁ
గలవారి కెల్లఁ గన్నులు చల్ల నాయెఁగా
నాయగాధంపుఁ జందంబుఁ గన్నఁ

తే. గటకటా యెవ్వరైన నాకష్ట ముడిపి
ప్రోవలేరైరి లేరైరి భూతదయులు
నేమి సేయుదు నే మందు నెందుఁ జొత్తు?
ననుచు వగచుచుఁ గవిమార్గ మనుసరించి. 60

కాంతామణి కవినిఁగూర్చి విలపించుట.

ఉ. హా కవిరాజరాజమణి హా నవమోహన హా మనోహరా
హా కరుణాగుణాభ్యుదయ హా రమణీనవపంచసాయకా
హా కమనీయగాత్ర యొకరైన నిను న్గృపఁ బ్రోవరైరయో!
యీకడఁ దైనీవు దైవమున కేమివిరోధము సేసితో కదా. 61

సీ. వికటదుస్సహమహావిషము కంఠంబున
దాక్షాయణీశుండు దాల్ప లేదె?

సతతదుర్వారవిస్ఫులింగశిఖాబడబాగ్ని
జలధియంతరమున నిలుపలేదె?
సకలచరాచరజంతుజాలము నెల్ల
నేర్పడఁ బుడమి వహింపలేదె ?
పృథివీతలం బెల్లఁ బృష్ఠభాగమునందు
మొగిఁ గూర్మనాథుండు మోవలేదె ?

తే. యంతకన్నను గవివరునందుఁ గలదె
దోషభర? మెవ్వరైనను దొడరి ప్రోవ
రయ్య భూపతి వినఁ జెప్పుగయ్య కరుణ
నింపరయ్య నావెత నివారింపరయ్య. 62

సీ. మోహించి గౌతమమునిసతిఁ బొందిన
పురుహూతు నమరులు ప్రోవలేదె
గురువధూగమనంబుఁ గోరి చేసినచంద్రు
నీశుండు మౌళి వహింపలేదె
కడిమిమైఁ గూఁతును గనిపొందఁ గోరిన
పరమేష్ఠి శౌరి చేపట్టలేదె
స్మరవశుం డై సీతచనుదోయి గీఱిన
కాకిని రఘుపతి గావలేదె

తే. యంతయును ద్రోహ మీతనియందుఁ గలదె
నేను గోరిన విప్రుండు గాని యితర
వంశజుఁడు గాఁడు ధర్మంబువరుసఁ జూడఁ
బుణ్యు లెవరైన నీకవిఁ బ్రోవరయ్య. 63

వ. అని మఱియు నిట్లనియె. 64

ఉ. ఆకవిరాజుఁ గోరివ తన కయ్యెడుఁ గాక యటంచు నాసతీ
లోకశిరోవిభూషణము లోలత దిక్కులు చూచి తెంపుమై
రాకలుఁ బోకలుం గలుగు రాజులనార్యులఁ గాంచియొంతయుఁ
శోకముఁ గోపిలజ్జయయి సోలుచువ్రాలుచుఁ బల్కెనిట్టులన్. 65

సీ. ఎక్కుడుగా మది నెంచి పండితహంస
నాదరింపరె చతురాస్యులార
కారుణ్యమున గతి గల్పించి ద్విజరాజు
భరియింపరే చక్రభరణులార
నిరుపమసత్కళానిధిని మన్నింపరే
తల యొడ్డి రాజవతంసులార
విదితనిరాధారు విబుధేంద్రు నిలుపరే
యిర వొంద భూరిధరేంద్రులార

తే. సుకవితాపంబు దీర్పరే శూరులార
బ్రహ్మకులజునిఁ దేరె గోపాలురార
ధర్మగతిఁ బూని రాజకందర్పులార
నామనోహరుఁ గూర్పరే నాయ మెఱిఁగి. 66

సీ. చాతకంబుల దయచాతఁ గంబు లొసంగి
ప్రోచునాఘనురీతిఁ బ్రోవరయ్య
కోరికల్ దీరఁ జకోరికల్ మీఱఁగాఁ
బ్రోచునాశశియట్ల ప్రోవరయ్య
రసజాతమెసఁగ సారసజాతములఁ దగఁ
బ్రోచునారవిభాతిఁ బ్రోవరయ్య
సుమనోవిభులనెల్ల సుమనోవిశాలుఁ డై
ప్రోచునాహరిమాడ్కిఁ బ్రోవరయ్య

తే. తల్లి ప్రజలను గలయుంగఁ దల్లి ప్రజలు
ప్రోచువిధమున మమ్మును బ్రోవరయ్య
పాపరహితాత్ములై వెతఁ బాపరయ్య
ధన్యులార కృపాళుమూర్ధన్యులార. 67

సీ. ఘనులార దురితలంఘనులార గావరే
యామహేశునిఁ బోలునీమహేశుఁ
బతులార మతిబృహస్పతులార గావరే
యాబుధేంద్రునిఁ బోలునీబుధేంద్రు
ధనులార సుగుణవర్ధనులార గావరే
యాకళాఢ్యునిఁ బోలునీకళాఢ్యుఁ
గృతులార కలితోపకృతులార గావరే
యాద్విజాంకుని బోలునీద్విజాంకు

తే. జ్ఞానభోగదయాసారగరిమఁ గాంచుఁ
గాంచి యీకవి మన్నించి కావరయ్య
పెంపు గనరయ్య నామొ రాలింపరయ్య
యెంచఁగదరయ్య ధర్మమార్జించరయ్య. 68

క. తమ్ములకుఁ గీడు సేయు న
ఘమ్ములు గలరాజు లెల్లఁ గాతురె పరులన్
నమ్మఁ దగరు దోషాకరు
లిమ్మహిఁ దలపోయ నింక నేమన నేర్తున్. 69

సీ. సుమనోవిభూతివిస్ఫూర్తి గన్నారికిఁ
జెలఁగి యీబుధుని రక్షించు టెంత
కృతధర్ములై సత్వగతిఁ గాంచువారికి
నీధర్మమతి భరియించు టెంత

భువనాధినాథులై పోలు పొందువారికి
నీధ్వజాధీశు వహించు టెంత
యబ్జారిధరునిసఖ్యము సేయువారికి
నితనిఁ గృతార్థుఁగా నెన్ను టెంత

తే. కాన నీకవి శుద్ధాత్ములైనవారు
పుణ్యజనులైనవారును భూరిసత్త్వ
లైనవారును సర్వజ్ఞులైనవారుఁ
బొలుపడి ప్రోవఁ దగు లోకపాలురార. 70

సీ. మాకంద గానవే మాకందముగ రతి
చ్ఛాయ లిచ్చితివి నుచ్ఛాయ లొసఁగి
పురుష గానవె మహాపురుషసంగతియుఁ గా
వించితి వపుడు భావించి చూడఁ
బనస గానవె తల్లపనసరోజము చూడ
నొనరించితివి మాకు నొనరఁ జూపి
క్రముక కానవె శుభక్రముకగార్భితకుచ
పాళిఁ జేసితివి నీపాళి నన్ను

తే. నాఁటిప్రేమ మనంబున నాటి యంతఁ
జూపవలె నేఁడు నాకవి జూప ఆరయ
ఘనతరులు మీరు గాన నే ఘనత సేతు
ఘనతరుఁ డతండు మీకు లంఘనత దగునె. 71

సీ. మానసోల్లాసి వై మన్నించు నాకవి
హంస గానరె రాజహంసలార
సహకారశాలి వై సంగతుల్ గాంచుమ
త్ప్రియునిఁ గానరె వనప్రియములార

యతులసదారసస్థితిఁ జెలంగెడుశుభ
వ్రతునిఁ గానరె మధువ్రతములార
యధికఫలోదయావాప్తి గాంబుధతిల
కంబుఁ గానరె శ్రీశుకంబులార
తే. ద్విజవరుఁ డతండు నుత్తమద్విజులు మీరు
గాన మిమ్ముల నడిగెదఁ గాన నేను
బక్షపాతులు మఱియు సత్పథవిహారు
లెచట నున్నాఁడొ నా కెఱింగింపవలయు. 72

వ. అని బిల్హణు నుద్దేశించి ముద్దియ యి ట్లనియె. 73

మ. అరవిందంబులరీతిఁ జెన్నలరునీహస్తంబు లెట్లోర్చె ము
ష్పూరిగాఁ బెన్చినకాలపాశములకుఁ ముగ్ధాంగనాగానభ
వ్యరసోత్కర్షములయిననీశ్రుతియుగం బత్యుద్ధతోర్వీపకిం
కరవాదార్భటికెట్లు దాళె మదనాకారా మనోనాయకా. 74

వ. అని యిట్లు పొగిలి పొగిలి. 75

తే. తరుణి నగరంబు గడచి పోఁ దలఁచి యున్న
నున్నతాకారు లచ్చట నున్నవారు
వారణము సేయ నంతఁ దద్ద్వారసీమ
సీమవా రెల్లఁ జూడ వీక్షింపు చుండె. 76

పౌరజనపరస్పరవాక్యములు.

వ. ఆసమయంబున నగరజనంబులు తమలోనఁ దా మి ట్లనిరి. 77

సీ. అవనీశ్వరుఁడు నమ్మి యంతఃపురంబులోఁ
జేర్చిన నెంతయుఁ జేసె నితఁడు!
కన్య నీవిధమునఁ గలుషాత్ముఁడై రతిఁ
గలసె దానికి నింక గతియు నేమొ?

యెంతపనికిఁ జొచ్చె నీభూసురాధముఁ
డేర్పడ నిది బైట నెల్లు పడియె
దాఁగునా యిట్టిది ధరణీశుఁ డెంతయు
జేసె నిర్వ్వరకు వీక్షింపకుండ

తే. విప్రుఁ డెక్కడ మేదినీవిభునిపుత్త్రి
గలయు టెక్కడ యిది చూడఁ గడిఁదివింత
చలఁగి చేసినవారికిఁ జేసినంత
యనుభవింపక తీఱునా యవనిలోన. 78

క. ఏకాంతంబున నుండిన
లోకములోఁ దలఁప నెట్టిలోకులనైనన్
డీకొలుపు బుద్ధి సతిపైఁ
బ్రాకటముగ వారి ననఁగఁ బనియేమి యిఁకన్. 79

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁడు కవీంద్రమౌళి యా
చక్కరబొమ్మ యట్టిదె విచారము లేటికిఁ జూచునంతలోఁ
జక్కెరవింటిజోదు రభసమ్మునఁ దూపులు వింటఁగూర్చి బల్
చిక్కులఁబెట్టకుండునె వచింపఁగ నొంటిగ నుండువేళలన్. 80

చ. కటకట యెట్లు భూసురునిగాసియొనర్పుఁ డటంచుఁ బంచె న
క్కుటిలుఁడు భూమిపాలుఁ డిదికూడదు చెప్పఁగ నేరికైననిం
తటికిని దైవయోగము కదా తలపోయఁగ వానిభాగ్య మి
ప్పటి కిటు లుండె నిట్టిపని ప్రాజ్ఞుని కెచ్చటనైనఁ బాడియే. 81

చ. ఇల నిఁక వీనిఁ బట్టి వధియించిన నీసతి మేనఁ బ్రాణముల్
నిలుపదు దానికిన్ జనని నిల్వదు భూవరుఁ డంతట న్మదిం
దలఁపఁగ నేమియౌనో యట ధారుణి యేవిధమౌనో యింతకుం
జలముటి భూవిభుండు కవి సన్మతిఁ బ్రోచిన నన్నిచక్కనౌ. 82

వ. అని యిట్లు వేఱువేఱుగుంపులు గట్టి పలుకుచున్న నొకకొంద
ఱిట్లనిరి. 83

క. చోరుఁ డనునామ మీకవి
కారయఁగను నేఁటికిని యథార్థం బయ్యెన్
జారుఁడు మఱి రెండుం దగ
శూరులు మెచ్చుదురె జారచోరత్వంబుల్. 84

వ. మఱికొంద ఱిట్లు పల్కిరి. 85

క. ఏమిం దోసంగె క్షత్రియ
కామిని గాంధర్వమున మగనిం గైకొనినన్
ఈమహారాజర్షి సుతల్
భూమిసురలఁ బెండ్లిఁ గొనుట పోఁడిమియకదా. 86

వ. అనుటయు నక్కాంతాలలామంబు బక్క వివరుని జూచి యి
ట్లనియె. 87

ఉ. హా కవిరాజచంద్ర మదనాంచితవిగ్రహ నన్ను నిప్పు డ
స్తోకవియోగవారినిధిఁ ద్రోచి చనం దగ వౌనె నీకు న
య్యో కరుణాంబురాశి వని యుల్లమునం దగనమ్మియుంటి నీ
వేకత మెట్టు లేఁగెదు రహిం గవ గూడిన మేలు సెల్లదే. 88

వ. అని విలపించుచున్న మార్గంబునం బోవుచుండి విని బిల్హణుండు
దోధూయమానమానసుండై తిరిగి చూచి యిట్లనియె. 89

—— బిల్హణుండు కామినింగూర్చి పలుకుట. ——

ఉ. హా కమలాయతాక్షి చెలి హా సరసీరుహకుట్మలస్తనీ
హా కమనీయగాత్రి సతి హా నవమోహిని హా వధూమణీ
హా కనకాంగి నేను విడనాడితి నంచుఁ దలంచె దీవు నీ
లోకమునందు జీవునకు లోలత గాక స్వతంత్రమున్న దే. 90

ఉ. ఓరమణీమణీ వికసితోత్పలపత్త్రవిశాలనేత్ర న
న్నారక యేల చూచెదవు ద్వారనివాసిని గోల దేవతా
వారవధూటికానయనవాగురికావలయంబునందు దు
ర్వారతఁజిక్కి తామగిడివచ్చునె బిల్హణుఁ డెన్నిభంగులన్. 91

వ. అని పలుకుభూసురవరునిఁ దలవరు లురుగతిఁ బదమని శ్మశా
నవాటికిఁ దోడుకొని పోయి యొకవటవృక్షంబుక్రింద నిల్పిన
బిల్హణుండు నలుదెసలం జూచి తల్లడిల్లినయుల్లంబుతో మంద
స్మితవదనారవిందుం డై వీరసేనున కిట్లనియె. 92

క. ఓతలవరి నేఁడ నేఁటికె
నాతతనిశితాసిఁ గొని ధరాధీశునియా
జ్ఞాతంతె మునను బిల్హణు
వే తెగ వ్రేయుము శిరంబు విశ్వము మెచ్చన్. 93

వ. అనిన విని వీరసేనుం డిట్లనియె. 94

క. కవిరాజవర్య నీ విప్పు
డవిరళగతి నించుకైన నాత్మ భయంబుం
దవులక దరస్మితాస్యుఁడ
వవుటకుఁ గత మెద్ది సెప్పు మమలవిచారా. 95

వ. అనిన బిల్హణుం డిట్లనియె. 96

చ. హితమతిఁ జెప్పెద న్వినుము హీనగుణాకర వీరసేన యా
క్షితిరమణాత్మజాత సరసీరుహలోచన మంత్రదేవతా
కృతియయివేడ్క నాహృదయగేహమునందువసించి జోడుగా
సతతముఁ బాయకున్నది విచారము లేటికి దైన్యమేటికిన్. 97

వ. అని మఱియు నిట్లనియె. 98

చ. కలికివధూమణీ స్మరవికస్వరచారురుచీ గుణాకరా
జలరుహలోచనా జలదచంచలవేణి సుధాకరాననా

సలలితతుంగపీనకుచ స్తనమధ్యగహారభాసురం
దిలసుమనాసికః మదిని దేవతఁగాస్మరియింతునెంతయున్. 99

తెలవరి కవిని ఖండింపక యుంచుట.

వ. అని తదేకాయత్తచిత్తుం డైనకవివరునిం జూచి ఖండింపఁ జేతులు రాక హృదయబహుజనప్రాణం బగుకృపాణంబు నేలంబడవైచి వీరసేనుండు ప్రసన్నుం డై నిలువంబడి యున్నతదనంతరంబ యవ్విప్రుండు రాజపుత్త్రిని హృదయంబున నుపలక్షించి యిట్లనియె. 100

కవి కామిని హృదయంబునఁ బలుతెఱంగుల స్మరించుట.

చ. పరమసువర్ణచంపకనిభాసురగౌరి సురోమరాజి ని
ద్దురఁగొని మేలుగా నొప్పి నతివిఁ దోయరుహాంబక విహ్వలాంగిఁ దా
మరసదళాయతేక్షణ ప్రసాదవశంబునఁ బోవు విద్యవై
ఖరి మదిలోన నెంచి తిరిగాంచి దలిర్పఁగఁ జింతఁ జేసెదన్. 101

మ. విలసత్పంకజనుస్స్వకాకుచి యై పెంపొందిగోరోచనా
తిలకోదంచితచారుముఖ్యతిక నద్దివ్యల్లలాటంబు నై
లలినొక్కించినమంచు చే కేళిసలీలాఘూర్ణదృక్పాత యై
చెలువౌ నాసికాగ్రాముసన్ నిలుచునా చిత్తంబుయుక్తంబుగాన్.

చ. శ్రమజలసాంద్రబిందునికర సారఘృమౌక్తికరాజి యై ఖరిం
గొమరు సెలంగ హేమమణికుండలదీప్తుల గండభాగముల్
రమణ రహింపఁగా నావరిరత్యనుభూతినియోగ మంది చె
ల్వమరుతదాంగ్రమిప్పటికి నాత్మ భజించెద నిశ్చలుండ నై. 103

ఉ. పున్నమనాఁటిచందమునఁ బోలుమొగంబును మొల్కచన్ను
లున్, సన్నపూవుటేనె మదుపు చాయలు దేఱినమేనుసొంపు నా
కన్నియరూపు నేను గనుఁగొంచితినేని మనోజసాయకా
గ్నిన్నెఱకాఁకదోఁకిన నెమ్మోయినెమ్మదిఁ జల్లఁ జేయుదున్. 104

ఉ. ఏవిధిఁ గాంతు నారమణి నే నొకరాతిరి తుమ్మినన్ 'జిరం
జీవ' యటంచుఁ దచ్ఛుభవిశేషవచోవిభవంబు మాని రో
షావహచిత్తయై పలుక కందపుఁగమ్మ ఘటించెఁ గర్ణమం
దావినెనా మదిన్నదలి యాడుచునున్నది గాఢనంబుగాన్.105

ఉ. ఉన్నతచారుపీవరపయోధరభారముచేత ఖిన్నయై
చెన్నగుసూక్ష్మరోమావళిచేఁ దనరారు సుధాకరాననన్
గ్రన్ననఁ గౌఁగిలించి వదనంబు ముదంబున ముద్దువెట్టుదున్
వన్నియమీఱ మత్తమధుపంబు సరోరుహమానుకైవడిన్.

ఉ. మానిని విస్ఫురత్కమలమంజులపత్త్రవిశాలలోచనం
బీనకఠోరతుంగకుచభృంగగరుద్రుచినీలవక్రస
న్నానితకోమలాలకసమాననరాకృతిఁ గామదేవతన్
దాని గుణూపదేశముపిధంబున ధ్యానము సేతు నాత్మలోన్.

మ. నెరివాల్చూపులు మొల్లక్రొవ్విరులకాంతిం జెందు పల్గాడసుం
దరమై తేనెలు జిల్కు మోవి గల యాతన్వంగి వక్త్రాబ్జ మీ
ధరణిన్ సాధుపరోపకారము మదిన్ దల్చుం గృతఘ్నంబలె
న్నరయ న్నామదిమర్వనిప్పటికి నత్యంతానుభావ్యుండనై.108

ఉ. దీటు సెలంగఁ బంచశరదివ్యధనుర్గతమత్తభృంగరా
ట్కోటిగరుత్ప్రభారుచిరకోమలకర్బురితాలకంబులన్
నీటగు దంతపత్త్రముల నీలసరోరుహభూషణంబులన్
లూటిగ దాని మోము మదిలోఁ దలపోయుదు మాటిమాటికిన్.

శా. తెల్లంబై చిఱునవ్వు వెన్నెలలచేఁ దేల్పొప్పులేఁ జెక్కులున్
మొల్లంబై తగు చంచరీకములగోముం జెందు కన్దమ్ములం
బ్రోల్లీలాంకశరత్సుధాంశురుచి నొప్పన్ భామనెమ్మోము నా
యుల్లంబుం జివురింప నిప్పటికి నే నుప్పొంగి వీక్షించెదన్.110

చ. దరముహసించుకంధర ముదారత నంచికరాంబుజాతమున్
వరకటిసంఘటించి జడ వామభుజంబున గబ్బిగుబ్బచ
న్నొరయ వహించి నిల్వఁబడి యూరక నన్ను ననేకరీతులన్
వరమతిఁ జూచు నత్తరుణి వర్ణన సేసెద నే ముదంబునన్.111

ఉ. నే నపరాధినై యెదుట నేర్పునఁ దత్పదపంకజంబులం
బూనికతోడఁ దలం బడినఁ బోవఁగఁ ద్రోచి చరించుచున్న న
ద్దానిచెలంగు నట్టిన సుదా త్తత నిగ్రహ కోప మొయ్యెడన్
మానక యున్నదాని వరమానినినాత్మఁ దలంతునెంతయున్.

చ. సరిగొని నేల నేలుసువిశాలనితంబము లొప్పుదాని మే
ల్సరసులలోఁ దుఁగాంచి బలుసన్నపుఁ గనునాభిదాని మ
న్థరగతి గల్గుదానిని మృణాళసమానవిలాసబాహువుల్
బరఁగినదాని నెన్నెదను భావమునం దనుమధ్య నెప్పుడున్.

ఉ. అప్రతిమానబోధసురతాంతమునందు నిమీలితాక్షియై
కప్రపుఁదావి మాటికిని గ్రమ్మఁగ నూర్పులవేఁడి వాడిగం
డప్రరుచిర్ శ్రమాంబువులు దొర్కఁ నిరాలఁగనొప్పుదాని నే
నా ప్రియురాలి సోము సుమనస్థితి నిప్పటికిం దలంచెదన్.114

ఉ. నాయెడనొక్కమాటయు మనంబున భావనచేసి మాటికిన్
డాయకనంతరంగమున దానరికట్టుకకోపభావయై [గాఁ
యాయత బాష్పకంఠయయియప్పటియూర్పుల మోవి గ్రాఁగఁ
జేయఁదొడంగరోదనముచింతనసేయుదు దానినెంతయున్. 115

శా. ఏకాంతంబుననొక్కనాఁడు గృహమం దెవ్వారు లేకుండఁగా
నాకంజేక్షణ దర్పణంబుఁ గొని వీక్షాసక్తి నుండంగ నే
జోక న్వెన్క వసింప మత్ప్రతిమయుం జూపట్టవే సిగ్గుతో
నాకంపించి భ్రమించి మించె మదనోద్యన్మానసాంభోజయై.

చ. మఱియు సుగంధయుక్తమయి మంజులమై తగుమోముఁద
మ్మిపైఁ, గిరిగెడుగంధలుబ్ధ మగుతేఁటిగమిం గనుదోయి
మాటికిం, దెఱచుచు మూయుచు న్మొగము ద్రిప్పుచుఁ గేలిన
రోరుహంబుచేఁ, దఱుముచు నొప్పునప్పొలఁతి ధ్యానము
సేసెదనిట్టివేళలన్. 117

మ. ఒకనాఁడొక్కెడ శ్రోణిపై వలువ జాఱుండంగ నే నంతలో
నకలంకస్థితిఁ బోవ సిగ్గుపడి యాహా యంచు దా విహ్వలాం
గకయై భీతిని నొక్కచేత మదనాగారంబు వే మూసి వే
రొకచేఁ బొక్కిలిగప్పు నప్పడఁతి నేనూహించి ప్రార్థించెదన్. 118

చ. అటు నిటు ముందు వెన్క బహిరంతరసీమల నన్నిదిక్కులన్
స్ఫుటతరకాంచనాంబురుహశోభితమంజులసుందరాస్యయై
తటుకున వాలుఁజూపులనుదా ననుఁజూచుచు సంచరించున
చ్చటులవిలోచనన్మదిని సన్నుతి సేసెద నేఁ బ్రియంబునన్. 119

శా. ఆకర్ణాంతములై మదాలసములై యబ్జోపమానంబులై
శ్రీకల్యాణములై రమావరసుతోద్రేకంబులై యైందవా
స్తోకాంశుప్రతులై మధువ్రత విభాశోభాయమానంబులై
యాకంజాక్షి విలాసనేత్రములు నాస్వాంతంబునందొప్పెడున్.

చ. సమయము మెఱింగి నేఁ దలుపు చాటుననుండఁగఁ గేలుఁ దమ్మి
మో, హామున మొగంబునఁ దిడి సుదాగమనంబుఁదలంచి
చూచుచుం, గ్రమమున మత్కులాంకపదకాండములన్ మృ
దుగీతిఁ బాడుచున్, రమణి మనోవికాస యయి రాజిలు దాని
మదిన్ భజించెదన్. 121

చ. కలువలఁ గేరుకన్నులను గాటుకరేకలు దీర్చి చెక్కులం
దలరఁగ జందనంబలఁది యాపయిఁ గస్తురికొంతపూసిమేల్

తిలకము దిద్ది ముత్యములదీటగు పాపటబొట్టు నర్చి ము
న్నలికులవేణిముద్దుమొగ మబ్జుసిగాఁ దలపోయు దెంతయున్.

మ. కొనగోళ్లఁ బిగిగుబ్బలొత్తి కురులుం గూడంగఁ జేపట్టియుఁ
మొనపంటం జిగురాకుమోవిగొన మోము న్నాటి రోషాత్మయై
కనుఁదమ్ముల్ మొగిడించి యుస్సురని సీత్కారంబుఁ గావిం
చుచుఁ, ననుఁ గోపించువధూటిమోము మది సన్మానంబు
గావించెదన్. 123

చ. స్వరజనకంబులై యమృతసారములై శ్రుతిరంజనంబులై
యరయ మృదూత్తరంబులయి యందములై మదికిం బ్రియం
బులై, కెరలుచు నోష్ఠపృష్ఠపరికీర్ణశుచిస్మితసంయుతంబులై
పరఁగు నెలంతవాక్యములు పట్టుగ శోభిలు నామనంబునన్.

చ. తనరఁగ నామదిం దరళతారనిమీలితలోచనంబులై
యనుపమలిప్తచందనరసాహితపాండురగండభాగమై
ఘనమృగనాభికాకుటిలకల్పితపత్త్రలతాభిరామమై
యనువగుసుందరీమణిముఖాబ్జము నిల్పెద వేడ్కమీఱఁగన్.

చ. మఱియును గర్ణపాళిసముంచితకాంచనకుండలంబులుఁ
మెఱయఁగ గబ్బిగుబ్బ చనుమిట్టల ముత్యపుఁ బేర్లు రంజిలం
బిఱుఁదులఁగాంచి యొప్పమురిపెంబున నందెలు మ్రోయవ
చ్చునా, మెఱుఁగుమిటారి నెన్నడఁ జుమీ మది నిప్పటికిన్
హితంబుగాన్. 126

ఉ. సందిటిదోయి నామెడను జక్కఁగనిల్పుచు నిక్కి మిన్నలై
యందములై చెలంగుతనయుబ్బురపుబ్బు మెఱుంగుగుబ్బలం
బొందుగ నాయురంబునను బూన్చి మొగంబున మోముఁ జే

ర్చి నన్నుం దగఁ జూచు నెచ్చెలి మనోజ్ఞాంగమూర్తిఁ దలంచి
చూచెదన్. 127

చ. కుచములు భుజాగ్రభాగమునఁ గూడి నటింపఁ గళంబు లీలమై
నొరగఁగఁ బెట్టి రెక్కబిగి నొయ్యనఁ గాంఖులు జీరువాఱఁగా
మెఱుఁగుమిటారిగుబ్బ లెలమిం గనుపట్టఁగ నన్నుఁ జూచున
గ్గరితయ రాళదృష్టు లెదఁ గాంచు దలిర్పఁగఁ దేజరిల్లెడున్. 128

చ. అలరఁగఁ గోమలారుణకరాంగుళముల్ గలపై ఘటింపుచో
వలయముగా భుజాలతలు వంచి దృఢాంగవివర్తనంబులన్
వెలయుచు నుండఁగా సపరి నేమ సుధాధర కాంతి నొప్పున
ప్పొలఁతుక మోమునా మదిని బూని భజించిన వేడ్కమీఱఁగన్.

ఉ. తానొకనాఁటి వేకువను దల్పమునన్ శయనించియుండఁగా నే
నటలేచి లేపఁగను నిద్రతమిన్ వెస నాకు లక్ష్యముం
బూనినరీతి నాదెసకుఁ బొల్చుగ మోముఁ గూఁకి కౌఁగిలించున
మ్మానిని నాత్మ నిప్పటికి మర్వక నే భజియింతు నెంతయున్. 130

మ. చనుదోయిన్ మొగనుంచి తేఁజెమటలన్ జాఱం గురుల్చె
క్కులం, దనరం దూఁగఁగ హారముల్ పైకరి హాసం బై రతు
ల్సేయుచోఁ, జనువొప్ప న్ననుఁ గాంచి లేనగవుతో శ్వాసో
క్తుల న్నాటికిన్, గొనబై పల్కునదూటి నామదినిఁ గోర్కుల్ మీ
ఱ భావించెదన్. 131

మ. అలరుం బానుపు డాసివచ్చుటకు నేనాలస్యముం జేయఁగా
వలపెచ్చం దలపోసి కామవికృతిన్ ద్వారంబున న్నిల్చి సం
చలనం బందుచు నెచ్చెలిం గదిసి కాంక్షల్ మీఱ నెగ్గెత్తి కో
కిలవాగ్వైఖరి రోదనంబు గనునా కేళీసతిం గాంచెదన్. 132

ఉ. ద్వారమున న్వసించి కడుదైన్యమున న్ననుఁ జూచిచూచి త
ద్ద్వారతలంబునం బడి శుగాప్తిని డస్సియు నించుకంత ని
ద్రారతిఁ జెంది లేచి మది తల్లడిలంగ లసత్కపోల యై
యూరయుచున్న నెచ్చెలిని నాత్మ భజించెద మాటిమాటికిన్.133

మ. బలుయూర్పుల్ నిగుడంగ నేత్రయుగళీ న్బాష్పాంబువు ల్రాలసం
చలతం జూచుచు నావిధం బడుగుచున్ స్వాంతంబు నానావిధం
బులఁ బోఁగా మదనుండు పైకొనఁగ మోమున్ వాంచి చింతించు న
బ్బలభిన్నీలశిలాకచన్ మదిని నే భావింతు నెల్లప్పుడున్. 134

ఉ. వేకువ నొక్కనాఁడు నిజవేశ్మమున న్నెఱిగొప్పు వీడఁగాఁ
గోకిలవాణి యున్మిషితఘూర్ణితదీర్ఘవిలోచనాబ్జ యై
తేఁకువ నిద్రలేచి రుచి దేఱఁగ నొక్కినమోవి కేలిచే
నాకరగప్పఁగా నది మదాత్మను నిప్పటికిం దలంచెదన్. 135

చ. మఱియొకనాఁటిప్రొద్దునను మానకఁ బంచటసుంగుపైని దా
నిరవుగ నెచ్చెలింగదిసి యెంతప్రియోక్తులు వల్కుచుండ నేఁ
బరువున వచ్చి వెన్కనిలువం బడినంతనె చూచి సిగ్గుతోఁ
జిఱునగవొప్పఁ బోవుచెలిఁ జిత్తమునం దలపోసి చూచెదన్.136

మ. అపరాధం బొనరించితీ వనుచు న న్నత్యంతకోపంబుతో
నుపలాలింపక నెమ్మొగం బియక యోహో చాలుఁజాలుం చుబో
నపుడున్నేను బ్రియోక్తి నాముకొన నత్యాసక్తి లేనట్టిమా
టపచారించిన నవ్వధూటిఁ గవుఁగింటం జేర్చి లాలించెదన్.137

చ. పడుకొని యంతలోనఁ బరిభావితయై వడి లేచి నిద్రచేఁ
దొడిఁబడ నావులించి మెయి దొట్రువిదిర్చి విజృంభణక్రియం

బోడమిన మోహము వాసనకుఁ బూని భ్రమించుచు నున్న తేం
ట్లనఁ, దడికిఁ జలించునట్టి కనుఁదమ్ములుగల్గిన దానినెన్నెదన్.

చ. మనసిజపూజ సేయ నిజమానిను లందఱుఁ గూడి కేళికా
వనమున కేఁగుచోఁ దనదుపార్శ్వమునన్ వసియించునన్నుఁ జూ
చెనసినశంకతోడ జనులేమనుకొందురొ యంచు భీత యై
క్షణమటులుండుమంచుఁ గనుసన్నలు సేయువధూటినెన్నెదన్.

చ. సరసిజనేత్ర దాఁ బ్రథమసంగమవేళను సిగ్గు దోఁప నే
నరయుచుధైర్యవృత్తిఁ గదియంగఁ దలంచినఁ జూచి ప్రాణభృత్తు
ల్నెఱపఁగ నందు దీపశిఖలీనతఁ గంపము నొందుకర్ణభా
సురకుముదంబుఁ గప్పునతిఁ జూచెద నిప్పటికిన్ ముదంబునన్.

చ. చెలి తమితోడ నెచ్చెలుల నీ యని కోపము సేసి శీఘ్రితం
దలతల మంచుఁ బోఁగదిమి తత్పురతం బులకల్ జనింపఁగా
నలరుచు సంస్మితాస్యయయియంతట నాదెసవచ్చి కూటమిం
గలసినభామినీమణిని గాంచెదఁ గన్నులకర్వుదీఱఁగన్. 141

మ. కలకంఠోపమకంఠి నాస్యజితరాకాచంద్రబింబ న్మయూ
రలసద్బర్హసమానవేణి సుగుణవ్రాతాత్మనేత్రప్రభా
విలసన్మత్తచకోర యానవిజితశ్వేతచ్ఛదం గాంచనో
జ్జ్వలకుంభస్తనిఁ గామినీమణిని నే భావింతు నెల్లప్పుడున్.

మ. విరిశయ్యం బవళించి మన్మథమదావిర్భూతి కంగంబులన్
సరిఁగావింపుచుఁ గౌఁగిలించిముద మెచ్చన్నాదుకెమ్మోవిసుం
దరవక్త్రంబున నిల్పి పై సురతసంధానంబు గల్పించుశం
బరవిద్ధ్వజవైజయంతి మదిసంభావించి ప్రార్థించెదన్. 143

ఉ. సిబ్బెపుఁగబ్బిచన్నుఁగవచెన్నుగ నిక్కఁగ నక్కళించి యుం
దబ్బురపాటు గన్పడఁగ నంగవిభంగమిషంబునన్ రుచుల్
గుబ్బతిలంగ బాహులతలుం బయికెత్తి గభీరనాభి పె
ల్లుబ్బినవేడ్కఁ జూపుచెలి నుల్లమునం దలపోసి చూచెదన్.

చ. వరుస పివ త్రిశంబు లయి వ్రాఁగనపాంగవిలోకనంబులన్
మరుదశనోపమానమృదుమంథరమంజులభాషణంబులన్
దరమధురస్మితంబులను దాళిమియానములన్ విలాసతన్
సిరు లెసఁగంగ నొప్పుచెలిచేష్టలు నామది సంస్మరించెదన్.

చ. కనుఁగవ యుంచుకంత నెఱిగా నొనరించి సరత్నపాణికం
కణములఝంకృతిధ్వనులగౌరవ మొప్పఁగఁ జన్నుదోయి ని
క్కనుగనుబొమ్మలెత్తినిజకైశ్యముచక్కఁగ మెచ్చునర్పుమా
నినిఁ బలుమాఱునిప్పటికి నేమదిలో భజియింతు నెంతయున్.

చ. అరయ సహింపరానివిరహాగ్నిని జెందిన ధైర్యయంబునన్
సురతవిశేషసంగతులఁ జొక్కపుతాండవసూత్రధారి యై
తరమిడి యంగమంగమునఁ దాఁకఁగ గౌఁగిటఁబట్టికన్నుదో
యరయుచుఁ జెక్కునొక్కుసతి నాత్మ భజించెదఁ గోర్కిమీఱఁగన్.

చ. విలసితమన్మథన్ విరహవిహ్వలలాసగాత్రిసుందరిన్
లలితకురంగనేత్ర సువిలాసరసాంచితచారుకాంచనో
జ్జ్వలమహనీయచేలయుతశ్యామ విరాజితహంసయాన నే
నలవడ సంస్మరించెద ననారతమున్ మదిలోన వేడుకన్.

చ. మలయగిరిప్రభూతపవమానములం గని తీవ లాడఁగా
సలలితరత్న వేదిపయిఁ జక్కఁగఁ దా వసియించి గీతముల్
దలకొని వీణ సుస్వరయుతంబుగఁ బాడుచు నాళిపాళికిన్
లలి శ్రవణోత్సవం బొసఁగులక్షణగాత్రిని నే భజించెదన్.

వీరసేనుండు కవిరచించు పద్యంబుల రాజునకుఁ బంపుట.

వ. అని యిట్లు కవివరుండు మదనోన్మాదంబున యామినీపూర్ణ తిలకాయత్తచిత్తుండై తద్వర్ణనాతివిశేషంబులుగా రచించిన పద్యంబులు లిఖింపంజేసిన వీరసేనునియనుమతంబునఁ దద్భృత్యులు భూపాలుని కప్పటప్పటి కర్పించినం జూచిచూచి యంతకంతకుఁ గోపాటోపంబునఁ గసరివేయుచున్న వారును విసికివిసికి మరలివచ్చి తద్వృత్తాంతం బంతయుఁ గవివరుండు విన వీరసేనున కిట్లనిరి. 150

చ. హిమరుచి సత్కళావిభవుఁ డీకవిరాజు రచించు నట్టిప
ద్యములు గ్రహించి భూవిభున కర్పణసేసినఁ జూచి కోపభా
వమున దురుక్తులం బలికి వారక పొమ్మనుఁగాని మంచిమా
టమరఁగ బల్కఁ డాతఁడు సదాగ్రహవృత్తి వచింపశక్యమే.

చ. అనవుడు వీరసేనుఁడు దగాననముం గని యోకవీంద్ర యో
యనఘుఁడ యింగితాననుసుతాభుఁడ వౌనిను సత్కృపామతిన్
మనమున హింససేయు మది మానితిఁ బూనితి నే ధరింపఁగాఁ
బనివడి వ్రాయుపద్యములు పార్థివుఁ డొప్పఁడి దేమి సేయుమన్.

చ. అనవుడు భూసురుండు హృదయాబ్జమునం గడునవ్వి యోరిని
న్ననయము మెచ్చితిన్ విను ధరాధిపుమానసముం గరంగు
నే, పనివడి యేల పంపితివి సొల్పడి నాకయి బ్రహ్మదేవుఁ డి
ట్లనులిఖియించియుండ వెతలంబడఁ గారణ మేమి చూడఁగన్.

ఉ. ఓరి తలారి వీరి మఱి యూరక త్రిప్పకు మేమి త్రిప్పఁగా
సారముఖడ్గముం గొని విచారము సేయక త్రుంపుమన్నఁ ద
ద్ధీరత గాంచి వాఁడు క్షితిదేవకులోత్తము యేతదర్థమై
యూరయఁ జాల నెంతపనికైన భరింపుదు నిన్ను లెస్సఁగన్.

క. ఏమేమి వ్రాసితివో యా
భూమీపతిమానసంబు పొరలక పోదే
సామీ యీమాటైనను
సామోదత మంచిపద్య మానతి యిమ్మా. 155

వ. అనిన విని సృష్టికర్త యైనస్రష్ట నుద్దేశించి. 156

సీ. తనపృథ్వి యాఘనాఘనవేణి చరియించు
క్షితిభాగమున నుండఁ జేయుమయ్య
తనరసం బాసుధాధర క్రీడ లాడెడు
శృంగారసరసిలోఁ జేర్పుమయ్య
తన తేజ మాతప్తకనకాంగి దర్శించు
దర్పణాంతరమునఁ దార్పుమయ్య
తనవాయు వాసుగంధశ్వాస విసరించు
కొనువ్యజనంబునఁ గూర్పుమయ్య
తే. తననభం బారమణియింట నునుపుమయ్య
యీశరీరంబు పంచత్వ మొనసినపుడు
ప్రాంశములఁ గోడ భూతంబు లైదునైదు
కూర్పుమయ్య విధాత నాకోర్కి దీఱ. 157

వ. అని యిట్లు కమలభవుని వేఁడి త్రికరణపూర్వకంబుగ నమ
స్కరించి నిలువంబడియున్న వీరసేనుఁడు తత్పద్యంబు గ్రహిం
చుకొని రాజసమీపంబునకు వచ్చి తత్పత్రిక సమర్పించిన.

క. ఇదియేమి మాటిమాటికి
హృదయంబున లేదె భీతి యొంతయు నన వాఁ
డదురక సామీ భూవర
యిది చూడుఁడు యొక్కవింత యేమో తలఁపన్. 159

వ. అనిన లిఖితంబు గైకొని పద్యంబుఁ జదువుకొని యయ్యర్థం
బనేకార్థంబులుగాఁ దోఁచినఁ గొంతతడ వాలోచించి యి
ట్లనియె. 160

క. ఓరి దురాత్మక విని పలు
మాఱిటు రావలదు హెచ్చి మఱి వచ్చితివా
వేరముగొందు గ్రహించుక
యూరక యూపని ఘటించు మొప్పను మాకున్. 161

ఆ. అన నిరాశుఁ డగుచు నావీరసేనుండు
వచ్చి పలికె విప్రవరునితోడ
నేమి వ్రాసినావొ యెఱుఁగ నే నింకైన
మనసు గరఁగదయ్యె మనుజపతికి. 162

మ. అనిపల్కం దలయూఁచియూఁచి మది నాహా యంచు వేసాహ
సంబునఁ జాతుర్యమెలర్పఁగాఁ దనగతిన్ భూమీశుసుచ్ఛ్రియ
ముం గని రెండొక్కటి యైన మంచిది సుగుంగాకంచు నిశ్చింతుఁ
డై, చన నూహించె శరప్రయోగమయియేఁ చంబద్యముద్య
ద్గతిన్. 163

కవిరాజు కోపశాంతికరం బైనయొకపద్యము వ్రాసిపంపుట.

చ. రవిజుఁడు భా గుణింప విధురంబుగ భట్టి నశించె భారవి
ప్రవరుఁడడంగె దీర్ఘమునఁ బ్రాణముఁ బాసెగుడియ్యభిక్షుఁడీ
యవనికిఁ దప్పె భీముఁడు చదంతగతి న్మఱి కొమ్ము వెట్టని
క్కువముగ నేభుకుండుఁడను గొమ్మునదీర్ఘము వెట్టకుండఁడీ
భువి నతఁ డెన్న నిర్దయుఁడు భూపతి వీవుఁ దలంప భూవరా.

వ. అని యీపద్యంబు లిఖియించి వీరసేనున కిట్లనియె. 165

క. ఓపుణ్యాత్మక వినుమా
యీపద్యముఁ జేగ్రహించి యెంతయుఁ జని నీ
వేపున నొసఁగిన వేయా
భూపతి నను బిల్వనంపుఁ బొమ్ము రయమునన్. 166

వ. అనిచెప్పిన నప్పద్యంబు గ్రహించుకొని పోయి రాజుముందఱం బెట్టిన నప్పత్రికఁ దండధరాసిపుత్రికవిధంబునమదికిం దోఁపం జూచి తదర్థంబు గ్రహించి మహీవల్లభుండు పవనోత్కంపితతక దళికామహీరుహంబుచందంబునఁ గంపితసర్వావయవుం డై యెంతయుం బ్రొద్దు చింతించి తదుభయదృఢతర స్నేహసారం బులును దత్కవితామహాత్వంబును విచారించి వానితో ని ట్లనియె. 167

రాజు కవిరాజుం బిలువఁబంపి పుత్త్రి నూఱడించుట.

క. ఓవీరసేన యిచటికి
వేవేగమదోడితెమ్ము బిల్హణు ననినఁ
భావము రంజిల వాఁడు ధ
రావిభునకు మ్రొక్కి వచ్చి రాసుత కనియెన్. 168

క. ఓతల్లి నీమనోహరు
నాతతసదయాంతరంగుఁ డై వసుధేశుం
డీతఱిఁ దోడుక రమ్మనె
నీతాపము మాను మింక నీరజనయనా. 169

వ. అనిన విని గ్రీష్మసమయోష్ణదందహ్యమానమానస యైనమ యూరిక ఘనాఘన గర్జానినాదంబు వినినచందంబున సుందరీ మణి తద్వచనంబు విని కుతూహలాయత్తచిత్తయై కంఠ హారం బొసంగిన గ్రహించుకొని బిల్హణున కిట్లనియె. 170

ఉ. ఓకవిరాజశేఖర మహోన్నతి నీవు రచించుపద్యముం
దేఁకువతోడ నానరపతిం గని యిచ్చినఁజూచి యెంతయుం
గైకొని దానియర్థమును గాంక్షదలిర్ప గ్రహించి యప్పుడ
స్తోకజవంబుమీఱ నినుఁ దోడ్కొనిరమ్మనెనయ్యలియ్యెడన్.

వ. అని యత్యాదరంబున శుభలక్షణప్రశస్తం బగునతనిహస్తం
బుఁ బట్టుకొని వచ్చునెడ. 172

తే. రాజగా జగుమదనాభిరామనృపతి
తనకుమారిని దలఁచి యాస్థాన మొదలి
వచ్చి తద్ద్వారమం దున్నవనజపత్ర
నేత్రిదగ్గఱఁ జేరి కన్నీరు దుడిచి. 173

తే. శిరము మూర్కొని చికురముల్ సిక్కు వాపి
చక్కఁగా నిడి గద్గదస్వరముతోడ
ననియె దయ మీఱ భూపాలుఁ డాత్మజాత
కష్ట సంతాపమును మాను మమ్మ మనమున. 174

క. ఓకూఁగ్రితనయ కవివరు
నీకోరిక మీఱఁ గూర్తు నిశ్చలమతినై
నాకడకును రావమ్మా
యీకడ నాచేయుపని గ్రహింపుము మదిలోన్. 175

రాజు కవివరు నెదురుగాఁ జని తోడ్కొనివచ్చుట.

వ. అని యుపలాలించి యంతఃపురంబున నిలిచి బిల్హణునకు
నెదురుగాఁ జని నమస్కరణపూర్వకంబుగఁ గౌఁగిలించి చతు
రంతయానంబు నధివసింపంజేసి సభామంటపంబునకుం
దోడ్కొనివచ్చి యుచితాసనంబునం గూర్చుండ నియమించి
సభాసదులు విన నృపవరుం డతని కిట్లనియె. 176

ఉ. ఓచతురాననాన్వయమహోదధిపూర్ణశశాంక బిల్హణా
ఖ్యా చతురాస్య నీమహిమఁ గన్గొన నెరికి శక్యమా ధరన్
నీచతురోక్తికిన్ ఖరికి నీదృఢవృత్తికి నీకవిత్వధా
రాచలితైకనిష్ఠకు నహర్నిశముం మది నేను మెచ్చితిన్.177

రాజు కవివరు నూఱడించి తనకూఁతుఁ బెండ్లిగ మ్మనుట.

చ. తడఁబడి యెవ్వఁడేనియుఁ గృతఘ్నునియందొనరించుమేలు
క్రై,వడిని నుద్యమింపకుము భవ్యగుణాకర నీమనంబునం
దడవక సుందరీమణివతంసము నాతనయుం వరించి యే
ర్పడ నయ మొప్పనుత్సురికి భర్తవుగమ్మనిపల్కి వెండియున్.

క. రేపు సమస్తం బగుఁ గా
కీప్రొద్దుం బడలినావు హితమతితో నీ
వీపట్ల నేడఁ దేఱుము
భూపాలనుతైకచర్య భూసురవర్యా. 179

వ. అని యొడంబఱిచి కవివరుని యథాస్థానంబున కనిచి వసం
తాఖ్యున కిట్లనియె. 180

క. ఓమంత్రివర్య చూచితె
భూమీసురుచిత్తవృత్తిఁ బోలింపంగా
నేమందు నెంతదృఢ మా
భామామణిహృదయ మట్ల పరిశీలింపన్. 181

క. ఈవిధమున నిర్వురకును
దైవాజ్ఞన్ ఘటన మయ్యెఁ దప్పింపంగా
నావశమె యగ్రజన్ముఁడు
భావింపఁగఁ గూఁతు నిత్తు భవ్యవిచారా. 182

వ. అనిన విని మంత్రివరుండును సభాసదులును నేతత్కార్యంబు
విశేషకార్యంబనిన విని వారలం బనిచి యంతఃపురంబుఁ బ్రవే
శించి పరిచారికాజనంబులం బిలిపించి యిట్లనియె. 183

క. ఓకాంతలార మత్సుత
కాకవివర్యునకు భోజనాదులు పూర్వం
బేకొలఁది విచారించితి
రాకొలఁదిం జేయుఁ డనుచు ననిచి రయమునన్. 184

వ. అనవార యగుమందారమాలిక కాచందం బంతయుం జెప్పి
యాయమ కానందం బాపాదించి భోజనాదికృత్యంబులు దీర్చి
సుఖం బుండు నంత. 185

ప్రాతఃకాలాభివర్ణనము.

చ. తెలతెలవాఱెఁ దూర్పునలు దిక్కు లవిచ్చెఁ దమంబు పక్షులుం
గలకలఁబల్కెఁ గోకములు గాంచె ముదంబు లుడువ్రజంబుఖ
స్థలమున నాఁకాడకును జాఱెఁ జెలంగి పదాయుధంబు లు
ద్గళగతి మ్రోసె వీచె వలిగాడ్పులు భూజను లుల్లసిల్లఁగన్.

సీ. కోకాంగనాగణశోకమారుతమిత్త్రి
ఘనతరజ్వాలలఁ గందినాఁడొ?
విరహదుస్సహవధూవిపులనిశ్వాసనోష్ణ
గంధవాహములచేఁ గమలినాఁడొ?
బాధితపద్మినీపటలశుక్సంప్రాప్త
ఘోరపాపంబునఁ గుందినాఁడొ?
జనదూరితాప్రాప్తజారచోరవ్రాత
శాపంబులను గొంత సమసినాఁడొ?

తే. యనఁగ దోషాకరుండు కళానుభూతి
దొరయ వెన్నెలపులుగులఁ దొడరి యితఁడు
రేపు నేవేళ కొదవునో మాప నేమి
యనుచు వడి సారసుంత క్రొల్లాడ నరిగె. 187

ఉ. వెన్నెలతీవలం దడఁగి వెల్వడి విస్ఫురసారసావళిం, గ్రన్నన
సౌరభంబు గొని రాజిలుగంధసమీరణంబు ల, భ్యున్నత
సౌధరాజములఁ బుష్పశరాసనకేళిఁ దేలియుం, దున్న
వధూశ్రమాంబుశీకరములొప్పఁగమీఱి హరించునెంతయున్.

మ. ముదమొప్పారఁగఁబద్మినీమణులుమోముల్వొప్పఁజక్రంబుల
భ్యుదయం బొంద సదాళులుం సరసవిస్ఫూర్తిం బ్రవర్తిల్లనా
స్పదమై భాసిలుపుష్పదంతగజరాజం బెక్కి యుద్యద్ద్విజుల్
మదిరంజిల్లఁగసన్నుతింపఁ బొలసెన్ మందానిలుం డత్తఱిన్.

మ. మలయాహార్యతటంబు డిగ్గి విలసన్మల్లీమతల్లీలతా
వళులం జిక్కి పయాసత న్వడలి దీవ్యచ్చారుకాసారని
ర్మలతోయంబుల నీఁది పంకరుహసౌరభ్యంబుఁ గొల్లాడి ప
త్రులనాదంబులతోఁ జరించు మరుదంకూరంబు లవ్వేళలన్.

క. తనతమ్ముల వైభవమును
గొనె నఁట యొకరాజు వానిఁ గొట్టెద ననుచున్
ఘనకోపుఁ డయ్యె ననఁగా
నినుఁ డతితేజం బెసంగ నేతెంచె నొగిన్. 191

మ. హరివక్రంబుభరించి యుద్భటనిశాటాటోపముల్మాన్చియు
ద్ధురలీలాస్థితి బుధాంకవర్తియయి యెంతోపూర్వదేశంబు భా
సురమైయొప్పఁగనిందునందునిలిపెన్ స్తోత్రార్హుఁడేయంచు శం
కరపద్మోద్భవులున్ భజింపఁ జెలఁగెం గల్యోదితాచారుఁడై.

ఉ. అంగుగఁ గాలమన్కరికి నావల నీవల వ్రేలుబంధురా
భంగురపాశము ల్వ్రేలయు బంగరుపోఁతలఘంటలో యనన్
సంగతి మీఱఁ బ్భాస్కరమశ్శైలములం గనుపట్టె రర్కసా
రంగధరుల్ నిజోర్ధ్వరుచు లందము నొందఁగ నట్టివేఁగువన్.

క. హితవిబుధస్తితి గోత్రా
హితకరుఁ డుదయించె గురుబుధేశహితుం డై
ధృతిఁ బూర్వదేశముం గొని
క్రతువులు గోశలమునందుఁ గడు నొప్పారన్. 194

సీ. అతులద్విజాలోకనావహుం డై త్రయీ
సుముఖుఁ డై నట్టి తేజోమయుండు
కమలామనోహరాకారుఁ డై శర్వరీ
చరుల నొంచినచక్రభరణశాలి
యఖిలలోకతమోపహారణనైపుణాన్వృత్తి
రాజిల్లు నట్టిసర్వజ్ఞవిభుఁడు
మిత్త్రుఁ డై భువనపవిత్రకుం డై దగ
ధర వెలింగించుసన్మార్గవర్తి
తే. ఱయాదిమూర్తి యనంగఁ బద్మాప్తుఁ డనఁగ
నార్జితార్యుఁ డనంగ దన్వైనకవాక్స్త
వముల ద్విజరాజసంగతి వసుమతీంద్ర
శేఖరారూఢతను రవి చెలఁగె నెదుట. 195

తే. అలరుతమ్ముల నొకటి గా నాశ్శఁ దలఁచి
దిశలు చెలువొందఁ దమము భేదించి తనదు
లోకబాంధవవిఖ్యాతి లోకు లెన్నఁ
గరము వెలుఁగంగఁ బద్మినీకాంతుఁ డలరె. 196

క. ఉరుకువలయంబు బెగడఁగ
ఖరకరుఁడు జనించి రాఁగఁ గలుగుసదాళిన్
వరుసఁ గని రూపు మాపఁగ
నరిగెను ద్విజరాజు పశ్చిమాంబుధికడకున్. 197

చ. సమయకిరాటకుం డుదధిజాడల వచ్చుచుఁ జేరె పూర్వది
గ్రమణికి విక్రయించుదయరాగపువన్నెపటంబు విచ్చిచూ
పె ముదికి వార్షమైన నది బేరములాడి గబద్ధమైననని, ష్కము
నొక టిచ్చెనో యనఁగఁ జాయలుదోఁప గనుంపుఁ జెల్వగున్.

తే. ఒక్కయినుఁ డంతకంతకు నుక్కు మిగులఁ
నొక్కరా జది సూడంగ నోర్వలేక
డిందె వెల్వెల నై యొక్కదిక్కు సేరె
ననఁగ సూర్యుండు హెచ్చె హిమాంశుఁ డడఁగె. 199

చ. సమయవినోది మిన్ననెడి చక్కనిరంగమునందు సర్వది, గ్రమ
ణులుచూడ గారడమురక్తినిఁ జూపవిధుం డనెండున, ద్దమునొ
కకర్ణమం దునిచి దాపలికర్ణమునందు హేమచక్రము వెడ
లంగఁ దీసె ననఁగా రవి దోఁచెఁ బ్రభాప్రభావుఁడై. 200

రాజు దనకూఁతును గవి కిచ్చి పెండ్లిసేయ సమకట్టుట.

వ. ఆసమయంబున నంతకుమున్న మంగళతూర్యనాదంబులు వినుచు మేల్కని మదనాభిరామభూమీధవుండు స్నానసంధ్యాద్యనుష్ఠానంబులు నిర్వర్తించి సముచితాలంకారుండై సభాస్థలంబునకు వచ్చి మంత్రిపురోహితామాత్యబంధువిద్వజ్జనంబుల రావించి వారల నుచితాసనంబులం గూర్చుండ నియమించి సుప్రసన్నుండై యిట్లనియె. 201

క. ఘనులార బిల్హణాఖ్యున
కేనయుఁగ మానుకకుమారి నిచ్చెద నని నే
మనమునఁ దలఁచితి నిప్పుడు
ననుకూలము బ్రహ్మ పూర్వమందె ఘటించెన్. 202

వ. అని యిట్లు పలికి వారలయనుమతంబున ముహూర్తనిర్ణయం
బు సేయం దలంచి జ్యోతిశ్శాస్త్రకోవిదులఁ బిలిపించి యడిగిన
వార లిట్లనిరి. 203

క. గురుకవియుక్తి నినుందుర
వరుస సమందాత్మఁ డగుచు వసుధఁ బరఁగినం
బరికింపఁగ ద్విజరాజుకుఁ
జిరతరముగ మంగళాప్తి చెన్నగు వేడ్కన్. 204

తే. సీకుమారిక యుళి యయొ్య నాకవీంద్రుఁ
డలర ధను వయో్య నిర్వైర కనుగుణంబు
గ్రహవిరోధంబు నెంచుటఁ గానఁబడదు
రాజబల మొప్పు నొప్పుఁ దారాబలంబు. 205

క. ఈకన్య కిపుడు ద్విజరా
జాకట నాఱింటఁ జెల్వ మలరినవాఁడై
చేకొని పదిటను మిత్రయుత
శ్రీకరముగ నొప్పు నతనుసిద్ధి నృపాలా. 206

వ. అని యిట్లు పలికిన సంతుష్టాంతరంగుండై నృపపుంగవుండు ని
జనగరం బలంకరింపం జేయుం డని పరిచారకులం బంచిన.207

సీ. పచ్చలతోరణపంక్తులు ఘటియించి
కస్తూరిపూఁతలుగా నొనర్చి
మలయజపంకంబుఁ గలికి జవ్వాది గే
కలు దీర్చి రత్నవేదులు నమర్చి
ముత్యాలనవరంగముల రంగు గావించి
నవవజ్రమయవితానములు నెఱపి
వాసితాగరుధూపవాసనల్ నిగిడించి
పగడాలమెఱయుచప్పరము లునిచి
తే. ప్రతిగృహంబుల భద్రకుంభములు నిలిపి
దర్పణంబుల ద్వారబంధములఁ గూర్చి
ధవళసౌధాళిఁ జిత్రకేతనము లెత్తి
పురము శోభిల్లఁ జేసి రబ్బురము గాఁగ. 208

సీ. ఏవీథిఁ జూచిన నింపుమై మంగళ
తూర్యనాదములు సంతోష మొసఁగ
నేచాయఁ గాంచిన హితముగాఁ జెవులకు
వీణారవంబులు వేడ్క సేయ
నేపట్టుఁ గనిన భేరీపటహాదికా
హాళమృదంగైకవాద్యములు వెలయ
నేచోటు వీక్షింప వాచాచమత్కృతిఁ
బాటలు మాటలుఁ బరిఢవిల్ల
తే. నొప్పె నక్షత్రవల్లభాభ్యుదయమునకుఁ
జెలఁగి మిన్నంది యుబ్బినజలధికరణిఁ

దనరుఁ గవిరాజశుభమహోత్సవమునకును
నగరరాజంబు సంతతానంద మొందె. 209

క. ఆ తెఱి నయిదువ లారతు
లెత్తుచు ధవళములు వాడ నింపు దలిర్పం
గ్రొత్త గనిపింపఁ బెండిలి
చిత్తరుచవిక కరుదెంచె క్షితిసురుఁ డెలమిన్. 210

సీ. ఈధామునిధికరం బెనయంగ నలుఁ గిడ
నేర్తువు పద్మిని నీవు రావె
యింకళానిధిఁ జేరి యెలమి సేవలు సేయ
నేర్తువు మృదుహస్త నీవు రావె
యీచతురాస్యతో నింపుమైఁ బలుకంగ
నేర్తువు శుభవాణి నీవు రావె
యీమహాసర్వజ్ఞుకర వొంద శిర సంట
నేర్తువు శశిరేఖ నీవు రావె
తే. యనుచుఁ దమలోన భూమిపాలానుమతిని
సరససల్లాపవచనరచనలు దెలుపు
నంగనారత్నములు గొంద ఱానువర్ణ
గాత్రుఁ గదియుచు మంగళారాత్రిక లిడి. 211

క. మంగళము రాజనుతునకు
మంగళ మంబుజముఖీరమాతనయునకున్
మంగళము శాస్త్రవేదికి
మంగళము కవీంద్రమౌళిమణికి సుగుణికిన్. 212

వ. అనుచు నారతిపాటలు పాడి శిరంబున వక్షత లునిచి. 213

చ. నడుమసియాడఁ జన్నుఁగవ నాట్యముసల్పఁగ రత్నహారముల్
దడఁబడి డోలికాకలనఁ దార్కొన వేణి చలింప నెమ్మొగం

బొడలును జెక్కుటద్దములు నొయ్యఁ జెమర్పఁగఁ గంకణంబు లే
ర్పడి రవ ముప్పతిల్ల నొకభామ తలంటెఁ గవీంద్రమౌళికిన్.

తే. గందపటకలిఁ దలఁ బుల్కి మంద మైన
బంగరుకటాహములలోనఁ బొంగుజలముఁ
బొట్లు గావించి బిందియ ల్బట్టి యొక్క
యతివ సుకవికి మజ్జనం బార్చె నపుడు. 215

సీ. తడి యార్చి వలువ వేర్పడ నిచ్చె నొకలేమ
యుదుటుపావా లుంచె నొక్కభామ
పువ్వులు సిగఁ జుట్టెఁ బొలు పొంద నొకకొమ్మ
మురువులు నిడె నొక్క ముద్దుగుమ్మ
కస్తూరితిలకంబు ఘటియించె నొకజాణ
యొడల గంధ మలందె నొక్క చాన
చొకట్లపోగులు సవరించె నొకబాల
యురుహారములఁ బూన్చె నొక్క గోల

తే. పడఁతి రత్నపుటుంగరాల్ దొడిగె నొకతె
వెలఁది కపురంపుసురఁటిచే విసరె నొకతె
నిలువుటద్దంబు ముందర నిలిపె నొక్క
మగువ బిల్హణకవిశిఖామణికి నపుడు. 216

క. ఈరీతిఁ గవిని చెలు లిం
పారఁగఁ గయిసేసి నృపవరాత్మజ కెంతో
నీరాట మొనర్చియు శృం
గారించిరి వేడ్కఁ బొడను గ్రక్కున నంతన్. 217

క. సరిగంచుచీర కటిపై
నెఱయంగాఁ గట్టి రైక నీటై మెఱయన్

సరిగుబ్బలు గుబ్బతిలం
గరముగ సవరించి పైఁట గావించి కొంగిన్. 215

క. ఇఁకఁ జిక్కువాసెనే యని
చికురంబులు చిక్కుదీర్చి చెలువుగఁ గీల్గం
టొకయింతి వెట్టి నవ్వుచు
సకి ముడి బాగుపడె ననుచు సన్నుతి సేసెన్. 216

తే. సూర్యచంద్రులు మైత్రిచే సుదతివదన
వనజ మంతయు సంతతంబై భవంబు
నందఁజేయ వసించిరో యనఁగ నపుడు
సూర్యచంద్రుల నిడె నొక్కశోభనాంగి. 217

ఉ. కోరిక నాఁకలిం గొని చకోరికలుఁ జవ ముప్పతిల్లఁగా
సారసవైరియం దమృతసారము నూటుచుఁ దోనె తద్గతం
బై రహిమించు నల్పుగొన నత్తఱిఁ జాఱె ననంగ నొక్కసిం
గారపుబొమ్మ వాలుఁదెలిగన్నులఁ గాటుక దీర్చె బోటికిన్.

తే. తారకావళి సేవ్య మై తనరునట్టి
చంద్రబింబంబు కోసుత పాటి సేయఁ
జెలువమోమునఁ గస్తూరితిలక మునిచి
ముత్తెములచేరు లమరించె ముదిత యొకతె. 219

క. అద్దములవంటిచెక్కుల
నిద్దపురుచు లుప్పతిల్ల నీటుగ శ్రుతులన్
ముద్దులగుమ్మకు నొక్కతె
ముద్దిడు కుండలము లునిచె ముద్దులు గాఁజన్. 220

క. సంగతిగ మోవిచవిఁ జూ
డం గవి యరుదెంచె ననఁగ దార్కొనునాసన్

రం గలర నాణెము చెప్ప
ముంగటఁ గీలించె నొకతె ముదితామణికిన్. 221

క. దరము వివరం బెఱింగియు
వరుసం దనజన్మసీమవారిని వేడ్కన్
భరియించె ననఁగ నొక్కతె
యురుకుచమండలము పైసరుల నునిచెం బ్రేమన్. 222

క. స్ఫుటముగ నీయుత్సవమునఁ
గటకంబులు మ్రోసె ననుచు ఘనమణిభాస్వ
త్కటకమ్ము లునిచె నొక్కతె
కుటిలాలకకుఁ జేతులందుఁ గోమరు సెలంగన్. 223

క. పిఱుఁదులు ధరగొని దీవులు
నిర వొందఁగ నాక్రమించి యేర్పడె ననుచున్
బిరు దుంచినగతి నొక్కతె
నొరయఁగ రత్నములకాంచి నునిచెం జెలికిన్. 224

క. కరిగమననడలు మదనుని
కరిగతులన్ ధిక్కరింపఁ గలవని యందెల్
సరిమ్రోయఁగఁ జరణంబుల
నరు దారఁగ నిలిపె నొక్కయతివ ముదమునన్. 225

క. ఈవిధమున రమణీమణు
లావసుధాధరునిపుత్రి కంచితలీలన్
వేవేగ నలంకారము
గావించి వివాహవేదికడ నిల్పుటయున్. 226

సీ. సరివీక్షణములు రసప్రవర్తకము లై
నెమ్మోముఁ దమ్మిపైఁ గ్రమ్మికొనఁగ

బిసరుహేక్షణాదృష్టులు సుమనోహారములై
గళసుగంధవిశేషకలనఁ బొదలఁ
దరుణాంగిచూపులత్తఱి శిలీముఖములై
హృదయపంకజ మావహించి నాట
భామినీలోచనప్రభలు వరాళులై
సనతానుపాదపద్మములఁ బ్రాఁకఁ

తే. బరఁగి కవిరాజు పూర్వసైఖరి మోహ
కలితవిభ్రమువిస్మయాక్రాంతుఁ డగుచు
వనితరాయము స్వచిత్తుఁ డై యాత్మలోనఁ
జెలువభావంబు గాంచి ప్రేక్షింపుచుండె. 227

సీ. ఈసర్వమంగళ యీక్షణకాంతులు
భరితసుధాకరప్రభలు గాఁగ
నీశ్యామకస్తోయి నింపారుదీప్తులు
ప్రాసిసాగతికాంతుభూతి గాఁగ
నీసతికన్నుల భాసిలుదీధితుల్
పోలు పొందఁ దమ్ములపూజ గాఁగ
నీయార్యాలోచనచ్ఛాయలు మాళిపైఁ
బ్రవహించుగంగాఝరంబుఁ గాఁగఁ

తే. బరఁగు కవిరాజమౌళి సర్వజ్ఞమూర్తి
విలసదసమాంబకస్ఫూర్తి విశదకీర్తి
యంచితాచలభోగభాగ్యైకవర్తి
యనుచు నచ్చటివిబుధాళి యభినుతింప. 228

సీ. భావిఫలోదయప్రాప్తభాసురములై
పరఁగుమార్తికముల కాఁగు లనఁగ

రతిపంచశరులు సంగతకేళిఁ దేలుచుఁ
బనివడి సూనపూబంతు లనఁగఁ
దియ్యవిల్తుఁడు రెండు తెఱఁగు లై యిరువుర
కడ లంది వేయుమార్గణము లనఁగఁ
దనవలనను వీగు దనరారి చనుచుఁ జం
ద్రుఁడు సల్లు నమృతబిందువు లనంగ

తే. జెలఁగున య్యామినీపూర్ణతిలక బిల్హ
ణాఖ్యకవివర్యచూపు లన్యోన్యమైత్రి
నొలయుచు గతాగతంబులై కలయ నడరి
వెలయఁ జూచిన జనులకు వేడు కయ్యె. 229

తే. లలితముగ విప్రులు 'తదేవలగ్న' మనుచు
మంత్రములు వాడ శుభసేస మహితలీల
వరుస నుంచిరి యవ్వధూవరుల నృపతి
యనుమతంబున నైదువు లపుడు వేడ్క. 230

తే. పుడమివేల్పులు పుణ్యాహపూర్వకముగ
దేవతాహ్వాన మొనరించి తివిరి వారి
కరములను గంకణములు వేడ్కను ఘటించి
చదివి రంతయు మంగళాష్టకము లపుడు. 231

మ. పొలుపొందన్ ద్విజరాజశేఖరునకున్ భూభృద్వతంసంబు ని
శ్చలభావోన్నతిఁ గన్యనిచ్చు పగిదిన్ క్ష్మానాథముఖ్యంబుగాఁ
బొలుపొందన్ ద్విజరాజశేఖరునకున్ భూభృద్వతంసంబు ని
శ్చలభావోన్నతిఁ గన్యనిచ్చె సుమనస్సంతానముల్ మెచ్చఁ
[గన్. 232

క. దలఁబ్రాలసళ్లెరంబులు
వెలఁదులు పార్శ్వములఁ బూన విభునిశిరమునన్
జలజాక్షి ముంచి దోయిటఁ
దలఁబ్రాలను బోసె విభుఁడుఁ దనపై నుంచెన్. 233

వ. ఇట్లనన్యాతిశయంబునఁ దదుత్సవంబు గావించి విధ్యుక్త
ప్రకారంబుగఁ బ్రధానహోమంబు లానగాఁ గలవి యాచ
రించి బంధుసహితంబుగా నిజనాగరికపురంబున నేగి తద
నంతరంబున శేషహోమాదికృత్యంబులును నిర్వర్తించి భూ
సురులకు మ్రొక్కి తదాశీర్వచనంబులు గైకొని బిల్హణుం
డును యామినీపూర్ణతిలకయును యథేష్టభోగంబు లనుభవిం
చునెడ. 234

సీ. నీలమేఘంబులు శైలాగ్రములఁ బ్రాలెఁ
బరికింప వెల్వెలఁ బాఱె విధుఁడు
సన్నగిలెను బికస్వరము లంతంతకుఁ
గలహంసగతులు సంగతులు దప్పె
గగనమార్గము సావకాశమ్మై బెఱఁ బొందె
నహిరాజుహస్త మందంద నిలిచెఁ
గేతకీదళములు కెలఁకుల భాసిల్లె
మెఱుపుఁదీఁగెలు మింటఁ దఱచు మెఱసె
తే. నంద మొప్పఁగఁ గొలఁకుల నంబువాదము
నాడకాడకుఁ గోరిక లతిశయిల్లె
ననుచు జను లెల్లఁ బొగడ ఘనాగమమున
గర్భగౌరవ మాకాంత గాంచె నంత. 235

వ. ఇట్లు నవమాసంబులు నిండి దశమం బగు మాసంబునం దొ
కశుభముహూర్తంబున. 236

మ. మగుదంకూరము సంచరింప గ్రహముల్ మార్తాండసంయు
క్తిచే, నెఱియన్ దిక్కులు దెల్విఁ జెంద గరిమ న్దివ్యప్రదం
గాదివా, ద్యరసంబుల్ సెలఁగన్ సురప్రతతి యుద్యత్పుష్పవ
ర్షంబుల, న్శక్తి వర్షింప నఘూటి గాంచెను సుతున్ ధైర్యైక
భాగ్యోన్నతున్. 237

క. ఘనతం బ్రభాకరోదయ
మున జనియించుటయు విప్రముఖ్యులు వేడ్కం
గని లగ్నగతిఁ బ్రభాకరుఁ
డను నామం బిడిరి బిల్హణాఖ్యుఁడు మెచ్చన్. 238

వ. అప్పుడు మదనాభిరామభూమీధవుఁడు విద్వజ్జన బంధు
మిత్త్ర పురోహితామాత్యసమేతుండును నగుచుం దనవంశకర్త
గాఁ బరిగ్రహించి జాతకర్మాదులు సలిపి గోభూతిలహిరణ్యా
దిషోడశదానంబులు సేసి భూసురాశీర్వచనంబులందె.

క. ఘనుఁడు ప్రభాకరుఁ డంతన్
దినదినమును వృద్ధిఁ బొంది దీవ్యద్బలుఁడై
కనుపట్ట వానిఁ బట్టము
చన నొప్పఁగ గట్టి సుఖము జయముం గాంచెన్. 240

మాలిని. ప్రథితగుణకలాపా భంజితేశానచాపా
ప్రధనవిజయకోపా భానుకోటిప్రతాపా

మథితదనుజదీపా మన్మథాచ్ఛస్వరూపా.
మధురతరకలాపా మాన్యరామావనీపా. 241

గద్యము. ఇది శ్రీసీతారామచరణసేవాప్రభావసంపాదితకవితా విచిత్ర కాశ్యపసగోత్ర పవిత్ర శ్రీ నుప్పుండి పెద్దికృష్ణస్వామి ప్రణీతం బయినబిల్హణీయోపాఖ్యానం బనుమహాప్రబంధంబు నందు సర్వంబును దృతీయాశ్వాసము.

బిల్హణీయము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1920.

ఆంధ్రగ్రంథములు.

ప్రతి 1-కి రూ. అ.

శ్రీమదాంధ్రభారతము—పద్యకావ్యము:—

అనేక వ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమముతో పరిష్కరింపబడినది మేలుకాగితములపై స్ఫుటముగ అచ్చొత్తించి మంచికాలికోబైండు చేయబడియున్నది.

7 సంపుటముల ప్రతి	...	14	0
8 సంపుటముల ప్రతి	...	12	8

ఆంధ్రభారతము, పద్యకావ్యములు.—

ఆది, సభాపర్వములుగల సంపుటము	...	2	4
అరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,,	...	2	0
శాంతిపర్వము ,,	...	2	0
అనుశాసనిక అశ్వమేధ ఆశ్రమవాస మౌసల మహాప్రస్థానికస్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5	8
యుద్ధపంచకము ,,	...	8	8
శాంతిసప్తకము ,,	...	8	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది		0	8
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	0	12

తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు ...	0	2
భాస్కర రామాయణము, చక్కనికూర్పు ...	3	8
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	[illegible]	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు. లక్ష్మణకవికృతము ...	1	4
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి ...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము ...	2	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కని క్రొత్తకూర్పు ...	4	0
గోపీనాథరామాయణము, 2 సంపుటములు. శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనమమిక్కిలి సొంపు, పీఠిక అతివిపులము	5	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కఁగ ముద్రితము ...	0	12
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
అచ్చతెనుగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది (అచ్చగుచున్నది.)		
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితముల మీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నాము ...	2	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీ చినసీతారామస్వామిశాస్త్రికృతము. అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుఁగలవు	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ...	3	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాకితములమీఁద చక్కఁగ మరల ముద్రించియున్నారము.	3	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	12
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠిక విపులము ...	2	8

		ప్రతి 1.కి రూ.	అ.
కళాపూర్ణోదయము, దళసరికాకితములు	...	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు	...	2	4
శృంగారనైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు	...	0	14
హరవిలాసము	...	0	12
కాశీఖండము, చక్కని క్రొత్తకూర్పు	...	1	8
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము	...	0	12
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర	...	1	8
నరసభూపాలీయము, అట్టబెండు	...	0	12
విజయవిలాసము, చేమకూర వేంకటకవిది	...	0	8
రంగారాయచరిత్ర, దిట్టకవి, నారాయణకవి ప్రణీతము	...	0	12
రామాభ్యుదయము, అయ్యలరాజు. రామభద్ర కవికృతము.		1	4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	...	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి. తిమ్మకవికృతము	...	0	4
శివలీలావిలాసము ,,		0	8
పారిజాతాపహరణము, చక్కనికూర్పు	...	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవి ప్రణీతము	...	0	12
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్య ప్రణీతము	...	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవి ప్రణీతము	...	1	4
తారాశశాంకవిజయము, చక్కనికూర్పు	...	0	12
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథ ప్రణీతము	..	2	4
హంసవింశతి, నారాయణామాత్య ప్రణీతము	...	0	14
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మది, చక్కనికూర్పు.		1	0
రాజయోగసారము, ద్విపద	...	0	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము	...	1	2
పంచతంత్రము, నారాయణకవికృతము	...	0	12

జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు	...	1	0
ఉత్తరహరివంశము, నాచన సోమనాథకృతము	...	1	8
సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేక నూతనాంశములు చేర్చి చిన్నసైజున ముద్రించినారము, టీక, వివరణము మిక్కిలి విపులము. ఇదివఱకు ప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నది.		3	12
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగ్గడ, క్రొత్తకూర్పు	...	0	12
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమహాత్మ్యము	...	0	12
విష్ణుపురాణము, ప్రాచీనప్రతి	...	1	8
అనుశాసనికపర్వము, సటీక	...	5	0
బిల్హణీయము, చక్కనికూర్పు	...	0	10
వైజయంతీవిలాసము	...	0	8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి	...	0	6
రసికజనమనోభిరామము	...	0	12
రాజశేఖరవిలాసము	...	0	8
సహస్రకంఠరామాయణము	...	0	14
శ్రీనాథునివీథినాటకము	...	0	2
సులక్షణసారము, సటీక	...	0	10
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	12
ఆంధ్రభాషార్ణవము	...	0	12
దసరాపద్యములు	...	0	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	...	0	12
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	6
భాగవతసప్తమస్కంధము	...	0	4
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు	...	1	4

శతకములు.

		రు.	అ.
మాతృశతకము	...	0	2
సుమతిశతకము, సటీక	...	0	3
కుమారీశతకము ,,	...	0	3
దాశరథీశతకము ,,	...	0	4
మానసబోధశతకము,,	...	0	3
భాస్కరశతకము ,,	...	0	4
కలువాయిశతకము ,,	...	0	4
కాంతాలలామశతకము	...	0	4
కవిచౌడప్పశతకము	...	0	2
నృసింహశతకము	...	0	2
చంద్రశేఖరశతకము	...	0	2
దేవకీనందనశతకము	...	0	2
కృష్ణశతకము	...	0	2
నారాయణశతకము	...	0	2
సింహాద్రినారసింహశతకము	...	0	3
జగన్నాయకశతకము	...	0	2
ప్రసన్నరాఘవశతకము	...	0	3
రామరాఘవశతకము	...	0	2
సంపగిమన్నశతకము	..	0	2
భద్రాద్రిరామశతకము, పావులూరి మల్లనకృతము	...	0	2
రామలింగేశశతకము, అడిదము సూరకవిది	...	0	3
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0	2
కుక్కుటేశ్వరశతకము, కూచిమంచి తిమ్మకవిది	..	0	3
కాళహస్తిశతకము, 'సాంబశివామహాప్రభో'	...	0	2

		ప్రతి 1-కి రూ.	అ.
జానకీవరశతకము, శ్రీకామేశముపంతులు	...	0	2
చిత్తబోధశతకము, తాత్పర్యసహితము	...	0	3
అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	8
భోగినీదండకము, బమ్మెర. పోతరాజప్రణీతము	...	0	1
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	8
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0	8
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	...	0	5
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు	...	1	4
నలచరిత్ర, ద్విపద	...	0	14
యజుర్వేదకథాసంగ్రహము	.	0	8
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము, వేంకటరంగశాస్త్రికృతము	...	6	4
కామధేనువుకథ	...	0	2
శ్రీవివేకానందవిజయము	...	1	12
ప్రాచీనదేశచరిత్రలు	...	1	12
భారతరమణీమణులు	...	0	12
సంగ్రహరామాయణము, శ్రీశేషాద్రిశర్మకృతము	...	0	10
సంస్కృతనాటకకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము	...	1	4
దశకుమారచరిత్రము, ఎనమచింతలసంజీవరాయశాస్త్రికృతము		1	4
మదనకామరాజుకథలు, చక్కనికూర్పు	...	0	14
భోజకాళిదాసకథలు 1-వ భాగము	...	0	12
శ్రీమహాభక్తవిజయము	...	4	0

		ప్రతి 1-కి రూ.	అ.
దక్కను పూర్వకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము	..	1	8
శ్రీ గోఖ్లేగారి ఉపన్యాసములు	...	0	2
సూరతుకాంగ్రెస్సు ఉపన్యాసములు	...	0	2
శ్రీ లాలాలజపతిరాయిజీవితము	...	0	2
రామకృష్ణపరమహంసచరిత్రము, ప్రతిమతో	...	0	2
బాలగంగాధరతిలకు గారిచరిత్రము, ప్రతిమతో	...	0	4
శ్రీ గోపాలకృష్ణగోఖ్లేజీవితము ,,	...	0	2
శ్రీ మహాదేవగోవింద రానడేజీవితము ,,	...	0	2
శివాజీచరిత్ర	...	0	8
శ్రీ రామానుజాచార్య చరిత్ర	...	0	2
స్వామిరామతీర్థ జీవితము	...	0	2
శాలివాహనచరిత్ర	...	0	3
శ్రీ బుద్ధ చరిత్రము	...	0	4
అనిబిసెంటుచరిత్ర, ప్రతిమతో	...	0	4
శ్రీ శంకరాచార్యచరిత్ర ,,	...	0	3
శ్రీ వేమనయోగిజీవితము	...	0	2
దాదాబాయినౌరోజీ చరిత్ర	..	0	2
శ్రీ కరంచంద్ గాంధిజీవితము	...	0	2
శ్రీ గోఖ్లేగారిజీవితము		0	2
వివేకానందస్వామిజీవితము	...	0	2
శ్రీ కృష్ణదేవరాయచరిత్ర	...	0	8
మైరావణచరిత్ర, చక్కనికూర్పు	...	0	2
ఈసబునీతికథలు, క్రొత్తకూర్పు, 1 వ భాగము	..	0	6
డిటో 2 వ భాగము	...	0	8
సీతారామము, తల్లాప్రగడ, సూర్యనారాయణరావు	...	1	4

రాజర్షి, శ్రీరవీంద్రనాథ ఠాకూర్ గారి బంగాలీ నవలకు తెనుఁగు. ఇట్టినవల ఈఁగాలకచ్చుకాలేదనియే చెప్పవచ్చును అద్భుతమైన పీఠిక, శ్రీ ఠాకూరు గారి జీవితము యిందున్నవి.	...	0	14
సత్యసేనవిజయము, శ్రీ కో. అనంతాచార్యకృతము	...	0	4
అరేబియన్ నైట్సుకథలు, చక్రవర్తికూర్పు	...	1	4
లార్డుక్లైవు జీవితము	...	0	8
శ్రీ గురుజాడ, శ్రీ రామమూర్తి గారి ఆంధ్రకవిజీవితములు	...	2	0
సోదరినివేదిత జీవితము	...	0	2
రేచుక్క పగటిచుక్క కథలు	...	0	8
మర్యాదరామన్న కథలు	...	0	2
షేక్స్పియర్ నాటకకథలు	...	1	8
తారాబాయి, చక్రవర్తినవల, కో. త్రి. కూర్పు	...	0	12
ఆనందమఠ, నవల, నూతనకృతము	...	0	12
దుర్గేశనందిని, నవల	...	0	8
ఐవన్హో, నవల, కో. త్రి. కూర్పు	...	0	8
మదాలస ,,	...	0	10
సుజనరంజని ,,	...	0	8
మనోహరి, నవల, టి. యస్. రామశాస్త్రి గారిది	...	0	12
పుష్పావతి ,,	(అచ్చగుచున్నది.)		
వీరబాల, నవల	...	0	8
ఉన్మాదిని ,,	...	0	4
రాధారాణి ,,	...	0	4
లీల ,,	...	0	4
రోషినారా, చరిత్రవిషయకమగు నవల	...	0	12
టిప్పుసుల్తాన్	...	1	4
భోజునికథలు	...	0	8

		ప్రతి 1-కి రూ.	అ.
విక్రమార్కునికథలు	...	0	6
బేతాళునికథలు	...	0	6
పరమానందశిష్యులకథలు	...	0	8
వైద్యులకథలు	...	0	4
తాతాచార్యులకథలు	..	0	6
పలుగురుమంత్రులకథలు	...	0	4
అయిదుగురుదొంగలకథ	...	0	6
వాసుదేవమననము, సవచనము, మంచిఅచ్చు	...	0	10
బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది	...	0	12
నేరములుచేయుజాతులచరిత్రలు, ప్రతిమలతో	...	1	0
శబ్దార్థచంద్రిక. శ్రీమహాకాళిసుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు		3	12
ఆంధ్రకన్నడబాలశిక్ష	...	0	3
హిందీ ఇంగ్లీషు బాలశిక్ష	...	0	4
సంస్కృత ఇంగ్లీషు బాలశిక్ష	...	0	4
ఆంధ్రశబ్దచింతామణి, సటీక	...	0	4
ప్రౌఢవ్యాకరణము	...	0	12
అద్వైతసంగ్రహము	...	0	2
క్షేత్రయ్యపదములు, చక్కనికూర్పు	...	0	14
నీలగిరిపాటలు, శ్రీగురుజాడ అప్పారాయకృతము	...	0	6
అధ్యాత్మరామాయణకీర్తనలు, చక్కనిప్రతి చిన్నసైజు	...	0	8
రామదాసుచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీరామదాసుగారి ప్రతిమకూడకలదు	...	0	12

ఇవి మొదలగు సంస్కృతాంధ్ర గ్రంథములు అనేకములు మాయొద్ద దొరకును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.